


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

ఉక్రేన్ ఖనిజ సంపద కోసం
**రష్యాతో అమెరికా డీల్**

50 ఏళ్ళకు మళ్ళీ పాక్ – బంగ్లా మధ్య
**ప్రత్యక్ష వాణిజ్యం**

అమెరికాకు ఖనిజ నిక్షేపాల స్వాధీనంపై
**తుదిదశలో సంప్రదింపులు**

లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 89 | బుధవారం | 26-02-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' మహాశివరాత్రి శుభాకాంక్షలు

### సెలవు

మహాశివరాత్రి సందర్భంగా 'ప్రజాపక్షం' కార్యాలయానికి బుధవారం సెలవు. గురువారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.

- ఎడిటర్



# దేశంలోనే మొట్టమొదటి
# లైఫ్ సైన్సెస్ పాలసీ

- తెలంగాణలో తీసుకురానున్నట్లు బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన
- సదస్సు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మార్చింది
- ఫార్మా, ఐటి, డిజిటల్, హెల్త్ రంగాల్లో 25 ఏళ్లుగా భాగ్యనగరాన్ని పవర్ హౌస్‌గా నిలబెట్టింది
- దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో మొదటి స్థానంలో తెలంగాణ
- ప్రపంచ ఆర్థిక వేదికలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించామని వెల్లడి

**ఢిల్లీకి వెళ్లిన సిఎం**

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో దేశంలోనే మొట్ట మొదటి లైఫ్ సైన్సెస్ పాలసీని తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో దేశ విదేశాల పెట్టుబడులకు సులభతరమైన పారిశ్రామిక విధానం, అవసరమైన మౌలిక సదుపాయలు కల్పన, తగిన సహకారాన్ని అందించడంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుందని చెప్పారు. హైదరాబాద్ హెచ్‌ఐసిసిలో ప్రతిష్టాత్మకమైన 'బయో ఆసియా 2025' రెండు రోజుల సదస్సును ముఖ్యమంత్రి మంగళవారం ప్రారంభించారు. ప్రతిష్టాత్మకమైన సదస్సులో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశీయ సంస్థలతో పాటు ఆ రంగంలో నిపుణులు, నిష్ణాతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బయో ఆసియా సదస్సు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మార్చిందని, తరువాయి 2లో





## ఎంఎల్‌సి ఎన్నికల
# పోలింగ్ రేపే

- ముగిసిన ఎన్నికల ప్రచారం
- మార్చి 3న ఓట్ల లెక్కింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎంఎల్‌సి స్థానాలకు జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 4 గంటలకు తెరపడింది. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మార్చి 3న జరుగనుంది. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్ని పోలింగ్ స్టేషన్‌లకు సిబ్బందిని, ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేశారు. దాదాపు తరువాయి 2లో



03

రైతు సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ కేటాయించాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కేసులు పెట్టాలి 03

## ఢిల్లీ మద్యం విధానంలో అవినీతి
# రూ.2,002 కోట్లు నష్టం

- కాగ్ నివేదిక వెల్లడి
- అసెంబ్లీలో సిఎం రేఖాగుప్తా, ప్రతిపక్ష నేత ఆతిశీ పరస్పర విమర్శలు



**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అవినీతికి సంబంధించి కాగ్ రూపొందించిన నివేదికను ఢిల్లీ బిజెపి ప్రభుత్వం మంగళవారంనాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఢిల్లీ మద్యం విధానంలో అవినీతి కారణంగా రూ.2,002 కోట్ల ఆదాయనష్టానికి దారితీసిందని కాగ్ నివేదక పేర్కొంది. లైసెన్సులను స్వాధీనం చేసుకున్న తర్వాత కొత్తగా తిరిగి టెండర్లను పిలవకపోవడంవల్ల రూ.890 కోట్ల మేరకు నష్టం జరిగిందని నివేదికలో తెలిపింది. జోనల్ లైసెన్సులు తీసుకున్నవారికి మినహాయింపు ఇవ్వడంతో వేలంపాటల్లో జరిగిన జాప్యం తరువాయి 2లో

## 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసు
# సజ్జన్‌కుమార్‌కు యావజ్జీవం

- ఢిల్లీ హైకోర్టు ప్రత్యేక జడ్జి కావేరీ బజ్వా తీర్పు
- కాంగ్రెస్ మాజీఎంపి వృద్ధాప్యం, అనారోగ్యం దృష్ట్యా మరణశిక్షకు బదులుగా జీవితఖైదును ఖరారు చేసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ :** సిక్కు వ్యతిరేక అల్లర్లు 1984కు సంబంధించి ఒక హత్యకేసులో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు మంగళవారం ఢిల్లీ హైకోర్ట్ యావజ్జీవ కారాగారశిక్ష విధించింది, ఆయన వృద్ధాప్యం, అనారోగ్యం దృష్ట్యా మరణశిక్షకు బదులుగా దానికంటే తక్కువ శిక్షను ఖరారు చేయడం జరిగిందని ఢిల్లీ హైకోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తరువాయి 2లో






# కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం

- కార్పొరేట్ వర్గాల చేతుల్లో దేశ రాజకీయాలు
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- వరంగల్‌లో సిపిఐ శత వసంతాల భారీ ప్రదర్శన, సభ

ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి

దేశంలో కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ శతవసంతాల సందర్భంగా స్థానిక ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ నుండి పోచం మైదాన్ మీదుగా అబ్బూష్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని సిపిఐ జిందాబాద్..మార్క్సిజం, లెనినిజం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం తరువాయి 2లో



## టన్నెల్‌లో చిక్కుకున్నవారిని తీసుకువచ్చేందుకు
# సర్వశక్తులూ ఒడ్డుతున్నాం

అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించి బయటకు తీసుకువచ్చే ప్రయత్నం

మంత్రుల బృందం వెల్లడి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి

శ్రీశైలం ఎడమకాల్వ సొరంగ నిర్మాణపనుల్లో పైకప్పు కూలి ఎనిమిది మంది చిక్కుకుపోగా, వారిని సురక్షితంగా బయటికి తీసుకువచ్చేందుకు నాలుగు రోజుల నుంచి సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల 11వ కిలోమీటర్ తరువాత నీటి ఊట ఉబికివచ్చినప్పటికీ ఏజెన్సీల రక్షణ బృందాలు 11.5 కిలోమీటర్ల మేరకు వెళ్లగలిగాయి. బాధితులను బయటకు తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదు. మంగళవారం ఘటనా స్థలాన్ని తరువాయి 2లో




## ఐక్యరాజ్యసమితిలో
# ట్రంప్‌కు ఎదురుదెబ్బ

తీర్మానాలకు దూరంగా ఉండిపోయిన భారత్



**న్యూయార్క్ :** 'ఉక్రేన్‌లో యుద్ధం ముగించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ)లో అమెరికా ప్రవేశపెట్టిన తీర్మానం అమోదం పొందలేదు. 'రష్యా దురాక్రమణ' అనే పదం లేకుండా ఆమెరికా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉక్రేన్ వ్యతిరేకించింది. ఉక్రేన్ నుండి రష్యా వైదొలగాలని డిమాండ్ చేస్తూ యూరోపియన్ యూనియన్ దేశాలు బలపరిచిన, ఉక్రేన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని యుఎన్‌జిఎ ఆమోదించింది. గడచిన మూడు సంవత్సరాలలో ఎన్నడూలేనివిధంగా ఉక్రేన్ తీర్మానానికి అతి తక్కువగా 93 దేశాల మద్దతుతో ఆమోదం లభించింది. 18 దేశాలు వ్యతిరేకించాయి. భారత్ సహా 65 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. దీంతో 193 తరువాయి 2లో



## 50 ఏళ్ళకు మళ్ళీ పాక్–బంగ్లా మధ్య

# ప్రత్యక్ష వాణిజ్యం

### త్వరలో దౌత్య సంబంధాల పునరుద్ధరణ



**ఢాకా :** యాభై సంవత్సరాల తర్వాత పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించింది. మొదటి సారి పాకిస్థా నుండి బియ్యాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఈ వాణిజ్య సంబంధాలు మంగళవారంనాడు తిరిగి మొదలయ్యాయి. ఐతే ఇప్పటివరకూ వియత్నాంకు ఇస్తున్నదానికంటే చాలా ఎక్కువ ధర చెల్లించి ఈ బియ్యాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇటీవలికాలంలో బంగ్లాదేశ్ మార్కెట్‌లో బియ్యం ధరలు 15 నుండి 20 శాతం మేరకు పెరిగిపోవడంతో ఈ ధరలను స్థిరీకరించేందుకు తాత్కాలిక ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లనుండి భారీగా బియ్యాన్ని కొనుగోలు చేయాలని మహ్మద్ యూనుస్ ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ నెలారంభంలోనే ఈ కొత్త ఒప్పందం ఖరారైంది. 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత పాకిస్థాన్‌తో అన్నిరకాల సంబంధాలను రద్దుచేసుకుంది. ప్రధానమంత్రి షేక్ హసీనా పదవీచ్యుతురాలైన తర్వాత యూనుస్ తాత్కాలిక ప్రభుత్వం ఇటీవలికాలంలో ప్రైవేటు విమానాల రాకపోకలతో ఈ పునరుద్ధరణ ప్రారంభించింది. రెండు దేశాల ప్రభుత్వాలమధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం పోర్ట్ క్వాసిమ్ నుండి ఈ బియ్యం ఎగుమతులతో నౌక బంగ్లాదేశ్‌కు బయలుదేరింది. పాకిస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్ నుండి ఒక టన్ను తెల్ల బియ్యాన్ని 499 డాలర్లు వంతున బంగ్లాదేశ్ కోనుగోలు చేసింది. కానీ ఇప్పటివరకూ వియత్నాం నుండి టన్నుకు 474.25 డాలర్లు మాత్రమే చెల్లించి బంగ్లాదేశ్ బియ్యాన్ని దిగుమతి చేసుకుంటున్నది. ఇకమీదట రెండు దేశాలమధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణ కూడా జరుగుతుందని అధికార వర్గాలు తెలియజేశాయి. 1971కి ముందు బంగ్లాదేశ్‌ను తూర్పు పాకిస్థాన్‌గా పిలిచేవారు. తొమ్మిదినెలలపాటు పోరాటం చేసిన తర్వాత పాకిస్థాన్ నుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం సాధించింది.



## కెనడా, మెక్సికోలపై సుంకాలు తగ్గవు

**వాషింగ్టన్ :** కెనడా, మెక్సికోలపై విధించిన పెంచిన సుంకాలు తగ్గబోవని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో చర్చల తర్వాత వాషింగ్టన్‌లో మంగళవారంనాడు సంయుక్త పత్రికాగోష్టితో ట్రంప్ మాట్లాడారు. కెనడా, మెక్సికోల విజ్ఞప్తి మేరకు సుంకాల అమలును నెలరోజుల పాటు ఆయన వాయిదా వేశారు. వచ్చేనెల నుండి పెంచిన సుంకాలు అమలులోకి వస్తాయి. ''ఇది సుంకాల సమయం'' అని అన్నారు. పెరిగిన సుంకాల ద్వారా తమకు మరింత ధనం వస్తుందని, మరింత సంపన్నదేశంగా అమెరికా మారుతుందని అన్నారు.




## అమెరికాకు ఖనిజ నిక్షేపాల స్వాధీనంపై

# తుదిదశలో సంప్రదింపులు

### త్వరలో వాషింగ్టన్‌లో సంతకాలు!



**కీవ్ :** ఉక్రేన్‌లో ఉన్న ఖనిజవనరుల నిక్షేపాలను అమెరికాకు స్వాధీనం చేయడంపై రెండు దేశాల మధ్య జరుగుతున్న చర్చలు తుదిదశలో ఉన్నాయి. ఉక్రేన్ ఉప ప్రధానమంత్రి ఓల్గా స్టెఫానిషీనా సోమవారం ఎక్స్ వేదికగా ఈ విషయం చెప్పారు. ''ఉక్రేన్–అమెరికా బృందాలమధ్య ఖనిజవనరుల ఒప్పందంపై సంప్రదింపులు తుది దశలో ఉన్నాయి, ఈ సంప్రదింపులు చాలా నిర్మాణాత్మకంగా జరిగాయి, దాదాపు ఈ ఒప్పందానికి సంబంధించిన అన్ని కీలకమైన వివరాలన్నీ ఖరారైపోయాయి'' అని స్టెఫానిషీనా చెప్పారు. రాబోయే దశాబ్దాలలో తమ నిబద్ధతను ప్రదర్శించడానికి చిహ్నంగా ఈ ఒప్పందంపై వాషింగ్టన్‌లో తమ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంతకాలు చేస్తారన్న ఆశాభావాన్ని స్టెఫానిషీనా వ్యక్తం చేశారు. విలువైన ఖనిజ నిక్షేపాలు స్వాధీనం చేసినందుకు ప్రతిగా నిర్మాణాత్మకమైన భద్ర తా భరోసాలు అమెరికా నుండి తమకు కావాలని జెలెన్‌స్కీ కోరుతున్నారు. బైడెన్ హయాంలో ఇప్పటికే అమెరికా బోళ్ళంత సాయం చేసిందని ట్రంప్ పదే పదే చెబుతున్నారు.
ఉక్రేన్‌కు అమెరికా మద్దతుగా నిలబడినందుకు ప్రతిగా అత్యంత విలువైన, అరుదైన ఖనిజ నిక్షేపాలున్న ప్రాంతాలను తమకు స్వాధీనం చేయాలని అమెరికా కోరుతున్నది. ఈ దిశగా ఒప్పందం చేసుకునేందుకు సంబంధించిన చర్చలు తుది దశలో ఉన్నాయని ఉక్రేన్ ప్రకటించింది. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిలోకి రాకముందు వరకూ గడచిన మూడు సంవత్సరాలలో రష్యాకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో విడతలవారీగా బైడెన్ ప్రభుత్వం ఆర్థిక,ఆయుధ సహాయం చేసింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక అందుకు తిరస్కరించినప్పటికీ, ఉక్రేన్‌కు మద్దతుగా ఉండాలంటే ఖనిజ నిక్షేపాలను తమ దేశ కార్పొరేట్ కంపెనీలకు స్వాధీనం చేయాలని ట్రంప్ షరతు విధించారు. ఈ విషయంలో ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఊగిసలాట ధోరణి నుండి బయటపడి ఒక నిర్ణయానికి వచ్చారు. డోనాల్డ్ ట్రంప్ కూడా మంగళవారంనాడు ఒక ప్రకటన చేస్తూ, ఖనిజ నిక్షేపాలను అప్పగించే విషయంపై దాదాపు ఈ వారంలోనే ఒప్పందం ఖరారు అవుతుందని సంకేతాలు ఇచ్చారు.
ఈ ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా పత్రాలలో ఉక్రేన్‌కు కీలకమైన భద్రతా హామీలు ఇవ్వలేదనీ, ఈ కీలక హామీలను ముసాయిదా ఒప్పంద పత్రాలలో చేర్చాలనీ జెలెన్‌స్కీ పట్టుపట్టినప్పటికీ చర్చల్లో పాల్గొంటున్న అమెరికా అధికారులు మాత్రం ఉక్రేన్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తూ ఉండటంతో ఉద్రిక్తతలు నెలకున్నాయి. ఈ దశలో జెలెన్‌స్కీ ఒకసారి ఒప్పందం చేసుకుంటామనీ, మరోసారి చేసుకునేదిలేదనీ ఊగిసలాట ధోరణి ప్రదర్శించాక పట్టువీడటంతో ఇక చర్చలు తుదిదశకు చేరుకున్నాయి.

## మాది ఇండియా టీం..

# కాంగ్రెస్‌ది పాకిస్తాన్ టీం

### 27న జరిగే మ్యాచ్‌లో కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం
### 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ''మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌లో ఇండియా గెలిచింది.. బిజెపిది ఇండియా జట్టు.. పాకిస్తాన్ గెలిస్తే సంబరాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ది పాకిస్తాన్ జట్టు.. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్‌లోనూ గెలుపు బిజెపిదే.. పాకిస్తాన్‌ను చిత్తు చేసి తీరుతాం '' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మంగళవారం కరీంనగర్‌లోని ఎంపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్‌రావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పు పడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కులగణనకు తాము వ్యతిరేకం కానేకాదన్నారు. బిసి జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సిబిఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా అన్నారు. ఫార్ములా ఈ రేసు కేసులో కెటిఆర్ వల్లే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైందని సిఎం హోదాలో రేవంత్‌రెడ్డే చెప్పారు.. ఎందుకు అరెస్టు చేయలేదు? కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏడాదిగా విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నారే తప్ప కెసిఆర్‌ను ఎందుకు విచారించలేదు? దమ్ముంటే సిబిఐ విచారణ కోరండి.. కేసును సిబిఐకి అప్పగించండి.. దోషులందరినీ అరెస్టు చేస్తామన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే ప్రభుత్వమెడలు వంచి సమస్యలను పరిష్కరించేలా చేస్తామన్నారు.

# బండివి దిగజారుడు మాటలు

### ఎన్నికలను క్రికెట్‌మ్యాచ్‌తో ముడిపెట్టడం సిగ్గుచేటు
### బిఆర్ఎస్‌తో బిజెపి లోపాయికారీ ఒప్పందం బహిర్గతం
### టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిగజారుడు మాటలు సరికాదని, ఆయన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పాకిస్తాన్, ఇండియా క్రికెట్ మ్యాచ్‌తో పోల్చడం సిగ్గుచేటన్నారు. కరీంనగర్ డిసిసి భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇతర ముఖ్యనేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ జిల్లాకు చెందిన బండి సంజయ్ దిగజారుడు మాటలు మాట్లాడుతుంటే ఆయనకు ఓటేసిన ప్రజలు బాధపడుతున్నారన్నారు. ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. అదేదో బిజెపి గెలిపించినట్లు క్రికెట్ అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సిగ్గుచేటన్నారు. బిజెపి, బిఆర్ఎస్ చీకటి లోపాయికారీ ఒప్పందం మరోసారి బయటపడిందన్నారు. ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టకుండా బిఆర్ఎస్ పార్టీ బిజెపికి మద్దతిస్తోందన్నారు. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సిఎం రేవంత్‌రెడ్డి హాజరైన సమావేశాలు విజయవంతం కావడంతో దిమ్మతిరిగి మాట్లాడుతున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపును ఆపలేరన్నారు. కెటిఆర్ ఫార్ములా ఈ రేసు అవినీతి అంశంపై బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదంటున్నారని, ఫోన్ ట్యాపింగ్ ఎంత తీవ్రమైన నేరమో కేంద్ర మంత్రిగా ఉండి ఎందుకు సిబిఐ విచారణ చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిమితి తెలియదా? అని ప్రశ్నించారు. విదేశాల్లో ఉన్న పోలీసులను ఎందుకు వెనక్కి తెప్పించడం లేదని పేర్కొన్నారు. బండి సంజయ్ , కిషన్‌రెడ్డిలు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, మెట్రో రైలు నిధులు, ఫోర్త్ సిటీ అంశం తదితర వాటిపై ఎప్పుడైనా నిధులు అడిగారా? బడ్జెట్‌లో అన్యాయం జరుగుతుంటే ఒక్కసారైనా మాట్లాడారా? ఈ రోజు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.
**మేధావులు కాంగ్రెస్‌కు అండగా నిలవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్**
చదువుకున్న మేధావులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం తర్వాత అందరి ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు పొన్నం విజ్ఞప్తి చేశారు.

## ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యదేశాలున్న జనరల్ అసెంబ్లీలో అమెరికా తన తీర్మానానికి ఆమోదం పొందడంలో విఫలమైంది. తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలనీ, తన తీర్మానానికి మద్దతు ఇవ్వాలనీ అమెరికా చేసిన ఒత్తిడిని ఉక్రేన్ తిరస్కరించింది. ఐతే రష్యా–ఉక్రేన్ యుద్ధం అనే పదాలతో అమెరికా ప్రవేశపెట్టిన తీర్మానానికి బదులు, ''రష్యా పూర్తిస్థాయి దండయాత్ర'' చేసిందన్న పదాలు చేరుస్తూ ఫ్రాన్స్ చేసిన సవరణలతో ఒక తీర్మానం 93–8 తేడాతో ఆమోదం పొందింది. ఈ తీర్మానంపై ఓటు వేయకుండా 73 దేశాలు దూరంగా ఉండిపోయాయి. ఉక్రేన్‌లో యుద్ధం ప్రారంభించి రష్యా తప్పుచేసిందనీ, దురాక్రమణకు పాల్పడిందనీ ఆరోపణలు చేయడానికి అమెరికా ఇష్టపడలేదు. దీంతో అటు జనరల్ అసెంబ్లీలో, ఇటు భద్రతామండలిలో ఉక్రేన్ యుద్ధంపై ఒకేరోజు ఉదయం–సాయంత్రం చేసిన రెండు తీర్మానాలపై రష్యాకు అమెరికా అనుకూలంగా వ్యవహరించి ప్రపంచ పరిణామాలలో పెనుమార్పులకు దారితీసేలా చరిత్ర సృష్టించింది.
జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని ఉక్రేన్ ప్రవేశపెట్టకుండా అడ్డుకునేందుకు అమెరికా ప్రయత్నాలు ఫలించలేదు. తమ దేశ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని, ఆ దేశ ఐక్యతను కాపాడాలని ఆమోదిత తీర్మానంలో ఉక్రేన్ విజ్ఞప్తి చేసింది. ఉక్రేన్‌లో రష్యా మూడేళ్ళుగా చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలనీ, దేశానికి జీవగర్రలాంటి కీలక మౌలిక సదుపాయాలపై రష్యా దాడులను అడ్డుకోవాలనీ, యుద్ధఖైదీలను స్వాధీనం చేయాలని, శాంతిని స్థాపించాలని సోమవారం ఉదయం జనరల్ అసెంబ్లీలో ఉక్రేన్ కోరింది.
గడచిన మూడు సంవత్సరాలుగా ఏ జనరల్ అసెంబ్లీలో ఉక్రేన్‌ను అమెరికా సమర్థించిందో అదే చోట రష్యాకు మద్దతు ఇచ్చిన ట్రంప్‌కు భంగపాటు ఎదురైంది. ఐతే చివరకు సోమవారం మధ్యాహ్నం భద్రతామండలిలో అమెరికా తీర్మానానికి ఆమోదం లభించింది. ఉక్రేన్–రష్యా మధ్య సత్వరం యుద్ధాన్ని నివారించాలని, శాంతిని స్థాపించాలనీ కోరుతూ భద్రతామండలిలో అమెరికా కోరింది. అమెరికాకు అనుకూలంగా 10 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవరూ ఓటు వేయలేదు. ఫ్రాన్స్, బ్రిటన్, డెన్మార్క్, గ్రీస్, స్లోవేనియా దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయాయి. ఐక్యరాజ్యసమితి మౌలిక లక్ష్యాలను ఈ సందర్భంగా అమెరికా తీర్మానం గుర్తుచేసింది. ఐక్యరాజ్యసమితి హక్కులపత్రం ప్రకారం, అంతర్జాతీయంగా శాంతి భద్రతలను కాపాడటం, శాంతియుతంగా వివాదాలను పరిష్కరించడం ఐక్యరాజ్యసమితి కర్తవ్యమని పేర్కొంది. అదేవిధంగా ఉక్రేన్ యుద్ధంలో వేలాదిమంది మరణాలకు రష్యాను తప్పుపట్టకుండా మృతులకు తీర్మానం ఆమోదం సందర్భంగా భద్రతామండలి కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా భద్రతామండలిలో అమెరికా తాత్కాలిక దౌత్యవేత్త డోరతీ షియా మాట్లాడుతూ, ఇది ఉక్రేన్–రష్యామధ్య శాంతి ఒప్పందం కాదనీ, కేవలం శాంతికి దారితీసే ఒక మార్గం మాత్రమేనని వివరణ ఇచ్చారు. ఉక్రేన్‌లో శాంతికి ఇదే సరైన తరుణమని ఐక్యరాజ్యసమితి తరపున రాజకీయ,శాంతిస్థాపన వ్యవహారాల అండర్ సెక్రటరీ జనరల్ రోస్‌మరీ డికార్లో భద్రతామండలి సమావేశంలో అన్నారు. ఉక్రేన్‌లో తీసుకువచ్చే శాంతి స్థిరంగా దీర్ఘకాలికంగా, సమగ్రంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## పోలింగ్ రేపే

(మొదటి పేజీ తరువాయి)

25 రోజుల పాటు కొనసాగిన ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో బిజెపి, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగించారు. ప్రచార సమయం ముగియడంతో ఎక్కడికక్కడ మైకులు మూగబోయాయి. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పరిధిలో టీచర్స్ ఎంఎల్‌సికి సంబంధించిన ఎన్నికల కోసం మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా ప్రకారం కరీంనగర్ పట్టభద్రుల ఓటర్లు 3,41,313 మంది, టీచర్లు 25,921 మంది ఓటర్లుగా ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటర్లు 3,41,313 మంది, ముగ్గురు థర్డ్ జెండర్లు, ఉపాధ్యాయ ఓటర్లు 25,921 మంది ఉన్నారు. పోలింగ్ సందర్భంగా సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల బందోబస్తులో సుమారు 15 వేల మంది పోలీసులు పాల్గొంటున్నారని డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ విధించామని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## ఒడ్డుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర మంత్రుల బృందం పరిశీలించి సహాయ కార్యక్రమాలను స్వయంగా అంచనా వేసింది. అనంతరం ప్రాజెక్టుస్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లికృష్ణారావులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగమని చెప్పారు. అందులో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం పరంగా చేయాల్సిన పనులు అన్నీ చేస్తున్నామని, వారి ప్రాణాలు కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని, ఎన్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ, జీఎస్ఐ ఇలా 10 సంస్థలకు చెందిన నిపుణులు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. బుధవారం ఎన్‌జీఆర్ఐ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు రానున్నారని వెల్లడించారు. గంటకోసారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సహాయ చర్యలపై విమర్శలను తప్పుబట్టిన మంత్రి ఉత్తమ్ చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని తెలిపారు. సీనియర్ మంత్రులం ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలోని ప్రమాదాలపై తాము రాజకీయం చేయలేదని అన్నారు. సమీక్ష సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్ని రాష్ట్రప్రభుత్వ విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అర్వింద్‌కుమార్‌తో సహా సంబంధితశాఖల అధికారులు, నిర్మాణసంస్థ, ఈ సహాయకార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజేన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్ఎల్‌బిసి సంఘటనస్థలంలో 40నుండి 50మీటర్లమేర బురద నిండుకుందని తెలిపారు. ఈదుర్ఘటనలో 42మంది సురక్షితంగా బయటికిరాగా , 8మందిలోపల చిక్కుకున్నారని వివరించారు. బురదనీటిని వెలికితీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాల్ల టన్నెల్‌లో 11కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగి ఉందని, అయినప్పటికి 11.5కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజేన్సీల రక్షణబృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13.50కిలోమీటర్లవద్ద టన్నెల్‌బోరింగ్‌మిషన్(టిబిఎం) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లైపైప్‌లైన్ వ్యవస్థపూర్తిగా ధ్వంసమైనది అన్నారు. సొరంగంలో ఎంతదూరంవరకు బురద, నీరు ఉందనేది జీఎస్ఐ, ఎంజిఆర్ఐలు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40మీటర్లలో నీరు, బురదమట్టితో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘనపదార్థాలు ఉన్నట్లు కనిపించడం లేదని స్పష్టంచేశారు.
15అడుగుల ఎత్తులో 200మీటర్లవరకు ఈబురద ఉందన్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో 10వేల ఘనపుటడుగుల(క్యూబిక్‌మీటర్లు) బురద ఉందని ప్రాథమికంగా అంచనావేశామని, ఈబురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందన్నారు. కన్వేయర్‌బెల్ట్‌కు మరమ్మత్తులు జరుగుతున్నాయని ,ఈకన్వేయర్‌బెల్టుకు రేపు సాయంత్రం , ఎల్లుండిలోగా మరమ్మత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈకన్వేయర్‌బెల్టుద్వారా గంటకు 800టన్నుల ఘనపుతడుల బురదను బయటికితీయవచ్చాన్నారు. వీటిని మరింతత్వరితగతిన వెలికితీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసిపిలను తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్‌లో గంటకు 3600నుండి 5వేలలీటర్ల ఊటనీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదనుకూడా బయటికి తీయడానికి ఒకేపైప్‌లైన్ వినియోగించనున్నామని స్పష్టంచేశారు.

## యావజ్జీవం

(మొదటి పేజీ తరువాయి)

కావేరీ బజెవా తీర్పును వెలువరించే సందర్భంగా చెప్పారు. 1984 నవంబరు 1న జస్వంత్‌సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ హత్యలకు సంబంధించి ఈ తీర్పు వెలువడింది. జడ్జి కావేరీ బజ్వా మాట్లాడుతూ సజ్జన్‌కుమార్ చేసిన నేరం 'నిస్సందేహంగా క్రూరమైనది', 'ఖండించదగింది' అని వ్యాఖ్యానించారు. అయితే సజ్జన్‌కుమార్ 80ఏళ్ల వయస్సు సహా ఆయన అనారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరణశిక్షకు బదులుగా తక్కువ శిక్షను విధించాలని నిర్ణయించామని, తగ్గించే కారకాలను తప్పనిసరిగా పరిగణనలోనికి తీసుకున్నామని వెల్లడించారు. ఈ హత్యానేరం గరిష్టంగా మరణశిక్ష వైపునకు మొగ్గు చూపుతుంది. కానీ కనీస శిక్షపరంగాఆలోచిస్తే జీవిత ఖైదుగా ఉంది.'జైలు అధికారులు నేరస్థుడు సజ్జన్‌కుమార్‌కు సంబంధించి ఇచ్చిన నివేదిక 'సంతృప్తికరంగా' ఉందని వెల్లడిస్తున్నది. సజ్జన్‌కుమార్ కొన్ని వ్యాధులతో బాధపడుతున్నాడని నివేదించబడింది. సమాజంలో ఆయనకు మంచి పేరున్నది. ఆయన సంస్కరణలు, పునరావసం, భౌతిక ఆలోచనలను పరిగిణనలోనికి తీసుకుని ఆయనకు మరణశిక్ష బదులుగా యావజ్జీవ శిక్షకు అనుకూల నిర్ణయం తీసుకోబడింది' తీర్పులో పేర్కొన్నారు.'సజ్జన్‌కుమార్ ప్రవర్తన గురించి ఎలాంటి ప్రతికూల నివేదిక అందలేదని, ఆయన ప్రవర్తన సంతృప్తికరంగా ఉందని జైలు రిపోర్ట్ చెప్పింది అని కోర్టు తెలియజేసింది.ఇదే కేసుకు సంబంధించి 2018 డిసెంబరు 17న ఢిల్లీ హైకోర్టు సజ్జన్ కుమార్‌కు యావజ్జీవ శిక్షను విధించడానికి ఇది కొనసాగింపు అని జడ్జి తెలిపారు. ఈ ప్రస్తుత కేసులో ఇద్దరు అమాయక వ్యక్తుల హత్యలు మామూలు నేరమేమీకాదని, అయితే పైన తెలిపిన అనేక కారణాలను పరిగణలోనికి తీసుకోవాల్సి వస్తుందని బజ్వా చెప్పారు. నివాసానికి నిప్పంటించిన అల్లరిమూకలో సజ్జన్‌కుమార్‌కూడా పాల్గొని దారుణంగా చంపారని, వారికి సంబంధించిన ఆస్తులను లూటీ చేశారని జడ్జి కావేరీ బజ్వా వివరించారు. జైలు అధికారులు ఇచ్చిన నివేదికలో సజ్జన్‌కుమార్ తన దైనందిన నిత్యకృత్య పనులను కూడా చేసుకోలేని దయనీయ ఆరోగ్యస్థితిలో ఉన్నారని ప్రస్తావించారన్నారు. నేరస్తుడు సజ్జన్ కుమార్‌కు సంబంధించిన సైకియాట్రిక్, సైకలాజికల్ పరిణామక్రమ నివేదికను జడ్జి బజ్వా ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ సజ్జన్‌కుమార్ సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడిసిన్, యూరాలజీ, న్యూరాలజీ విభాగాల డాక్టర్ల చికిత్స కింద ఉన్నారని చెప్పారు.ఆయనకు యాంటీ డిప్రెసివ్, స్లీప్ మెడిసిన్స్ ప్రిస్క్రైబ్ చేశారని తెలిపారు.జడ్జి కుమార్‌కు దాదాపు రూ.2.4లక్షల జరిమానా విధించారు. సిక్కు వ్యతిరేక అల్లర్ల సందర్భంగా ప్రజ్వరిల్లిన హింసపై విచారణకు నియమించిన నానావతి కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఢిల్లీలో2,733మంది హత్యలకు సంబంధించి 587ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ మొత్తం ఎఫ్ఐఆర్‌లలో దాదాపు 240ఎఫ్ఐఆర్‌లను గుర్తించబడనివిగా నిర్ధారించిన పోలీసులు ఆ ఎఫ్ఐఆర్‌లను క్లోజ్ చేశారు. 250కేసులలో నిర్దోషులుగా తేల్చారు. కేవలం 28కేసులకు సంబంధించి 587 ఎఫ్ఐఆర్‌లలో దోషులుగా తేలారు. 400మందికి జైలుశిక్ష పడింది. సజ్జన్‌కుమార్ సహా హత్యకేసు దోషులుగా జైలుశిక్ష విధించబడింది.

## లైఫ్ సైన్సెస్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

ఫార్మా, ఐటి, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లుగా హైదరాబాద్‌ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టిందన్నారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని, బయో సైన్సెస్‌లో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న దార్శకనితతో ప్రభుత్వం ముందునుంచి పనిచేస్తోందన్నారు. జినోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని, హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించడంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఆసియా దేశవిదేశాలను ఆకర్షిస్తోందన్నారు. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇటీవలే ఆమ్జెన్ కంపెనీ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని, ప్రభుత్వ సహకారానికి ఇది నిదర్శనమన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని, ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని, విభిన్న రంగాలలో దాదాపు 50 వేల ఉద్యోగాలు రానున్నాయని, అలాగే, గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించామని, దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే కాకుండా చైనా ప్లస్ వన్ ఆలోచనలకు సరైన ప్రత్యామ్నాయ కేంద్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని, నెట్ జీరో సిటీ కింద అనేక లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ఈ వేదికగా 'జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్–2025'ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసైస్) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్యాట్రిక్ టాన్‌కు బహూకరించారు. ప్రారంభ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు, క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్ తదితర ప్రముఖులు ప్రసంగించారు.
**ఢిల్లీకి సిఎం...** తెలంగాణాకు సంబంధించిన ప్రాజెక్టులకు నిధుల విడుదల, తదితర పలు అంశాలను కేంద్ర ప్రభుత్వంతో చర్చిందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్ళారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఉదయం 10:30 గంటలకు భేటీ కానున్నారు. సిఎంతో పాటు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, సిఎంఓ సెక్రటరీ శేషాద్రి, డిజిపి డాక్టర్ జితేందర్ తదితర ఉన్నతాధికారులు ప్రధానితో సమావేశం కానున్నారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్‌కు నిధులు, మెట్రో పొడిగింపు కోసం ఆర్థిక సహాయం, ఐపిఎస్ కేడర్ పెంపు ఇతర అంశాలపై ప్రధానమంత్రికి సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞాపన పత్రాన్ని అందజేయనున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను సైతం సిఎం రేవంత్ రెడ్డి కలవనున్నారని సమాచారం. ప్రధానితో భేటీ అనంతరం కాంగ్రెస్ అధిష్టానం పెద్దలను కూడా సిఎం రేవంత్‌రెడ్డి కలిసే అవకాశముంది. మంత్రివర్గ విస్తరణతో పాటు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికలు తదితర అంశాలపై పార్టీ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చిస్తారని కాంగ్రెస్ వర్గాల సమాచారం.

## కోట్లు నష్టం(మొదటి పేజీ తరువాయి)

కారణంగారూ941 కోట్ల మేరకు ఆదాయనష్టం వాటిల్లిందని వెల్లడించింది. కరోనా మహమ్మారి పేరుతో 2021 డిసెంబరు 28 నుండి 2022 జనవరి 27వ తేదీ మధ్యకాలంలో లైసెన్సులు పొందినవారు రూ.144 కోట్లు చెల్లించే అవసరం లేకుండా ఆ సొమ్మును మాఫీ చేయడం మరింత వివాదాస్పదమైన అంశమని పేర్కొంది. 2010 నాటి ఢిల్లీ మద్యం నిబంధనల ప్రకారం 35వ నిబంధనను కేజ్రీవాల్ ప్రభుత్వం అమలు చేయలేదని, ఒక్కరికే పలు లైసెన్సులు మంజూరు చేయడాన్ని ఈ నిబంధన నిషేధించిందని పేర్కొంది. అందరూ తమ లైసెన్సులను ప్రభుత్వానికి స్వాధీనం చేస్తే కొందరు మాత్రం మద్యం విధానం రద్దయ్యేవరకూ ఆ లైసెన్సులపైనే వ్యాపారంలో కొనసాగారని పేర్కొంది. లైసెన్సులు స్వాధీనం చేయాలని వారికి ముందుగా ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని పేర్కొంది. మద్యాన్ని పరీక్షించడంలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని కాగ్ నివేదిక పేర్కొంది. ఢిల్లీ అసెంబ్లీలో కాగ్ నివేదిక ప్రవేశపెట్టిన సందర్భంగా ఢిల్లీ మాజీముఖ్యమంత్రి, అసెంబ్లీలో ఆప్ నాయకురాలు అతిశీ,ముఖ్యమంత్రి రేఖాగుప్తాలు పరస్పరం విమర్శించుకున్నారు. ఆప్ ప్రభుత్వ హయాంలో మద్యం కాంట్రాక్టర్లు 28 శాతానికిపైగా ప్రభుత్వ ఆదాయనష్టానికి, అవినీతికి పాల్పడ్డారని, ఆప్ మద్యం విధానం వల్ల బ్రోకర్లు బాగుపడ్డారని, ప్రజలు నష్టపోయారనీ రేఖాగుప్తా విమర్శించారు. మద్యం బ్లాక్‌మార్కెట్ జరిగిందనీ, ఈ కాంట్రాక్టర్లు ఆప్‌కు చెందినవారన్న విషయం అందరికీ తెలుసుననీ విమర్శించారు.

## తక్షణావసరం(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర కలిగిన చరిత్ర సిపిఐదేనని అన్నారు. అలాంటి సిపిఐ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలబడాల్సిన అవసరం ఉందని, అందుకు కమ్యూనిస్టులు పునరేకీకరణ కావాలన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనన్నారు. ఏడు జన్మలెత్తిన మోడీ అమిత్ షా పేదల ఉద్యమాలను అణిచివేయలేరని నారాయణ అన్నారు. మావోయిస్టు పార్టీ పంథా మార్చుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు చేయాలని దేశంలో కమ్యూనిస్టులతో కలిసి పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బివిజయ సారధి, కర్రే బిక్షపతి రాష్ట్ర సమితి, సభ్యులు టి వెంకట్ రాములు, పంజాల రమేష్, జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాసుమియా, పనస ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ పార్టీలపై కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం

మోదీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థల నిర్వీర్యం
కెసిఆర్, జగన్ అసెంబ్లీకి రాకుంటే
ప్రజా తీర్పును అవమానించడమే
సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** రాజకీయ పార్టీలపై కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం రోజు రోజుకూ పెరిగిపోతున్నదని, ఇది సమాజానికి ప్రమాదకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్పొరేట్ శక్తులు బలపడుతూ రాజకీయాలను శాసిస్తున్నారని, అమెరికాలో ఎలాన్‌మస్క్, ఇండియాలో ఆదానీ ఒక్కటవుతున్నారని అన్నారు. నేడు రాజకీయ శక్తులను డామినేట్ చేసేలా కార్పొరేట్ శక్తులు ఎదిగారని అన్నారు. కార్పొరేట్ శక్తులు ప్రజలకు సేవ చేయరని, వారికి లాభం ఒక్కటే లక్ష్యం అని అన్నారు. ప్రపంచంలో అమెరికా ఇతర దేశాలపై ఆధిపత్యం చెలాయించాలనుకోవడం, కమ్యూనిస్టు దేశాలను బలహీన పరచడం చేసినట్లుగానే దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మాట వినని వారిపై రాజ్యంగ సంస్థల చేత దాడి చేయించి దారికి తెచ్చుకుంటున్నారని అన్నారు. మోదీ పాలనలో గజదొంగలను, దోపిడీదారులను వెనకేసుకు రావడం వలన మొత్తం వ్యవస్థ దెబ్బ తిన్నదని అన్నారు. జ్యుడీషియల్‌లో సైతం తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు పదవులు కట్టబెట్టారని, జ్యుడీషియల్‌తో సహా ఎన్నికల కమిషన్, ఈడి, సిబిఐ లాంటి సంస్థలను మోడీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఒకటే ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజన్ సర్కారులా అభివృద్ధి జరుగుతుందని చెప్పారని, మరి మణిపూర్‌లో, కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నా ఎందుకు విఫలమయ్యాయని ప్రశ్నించారు. ప్రస్తుతం జమిలి ఎన్నికల పేరుతో ఒకే దేశం, ఒకే ఎన్నిక అంటూ కొత్త నాటకానికి తెర తీశారని, ఇది రాష్ట్రాల స్వతంత్రతను నియంత్రించడమేనని అన్నారు. గతంలో మోదీ పాలన బాగా ఉంటే 303 సీట్ల నుండి 242కు ఎందుకు పడిపోయారని అన్నారు. దేశంలోనే ఏ ప్రధానికి రానంత తక్కువ మెజారిటీతో మోదీ గెలిచారని, చంద్రబాబు, నితీష్‌లను లొంగదీసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన లిక్కర్ కుంభకోణం డబ్బును తీసుకొని ఆప్ ఓడిపోయిందని, ఆ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, ఆప్ కలవకుండా మోదీ ఆప్‌ను బ్లాక్ మెయిల్ చేశారని అన్నారు.

నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోనూ ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాల ద్వారా పార్టీలను బిజెపి గుప్పిట్లో పెట్టుకుంటున్నదని అన్నారు. దేశంలో రాజకీయ పార్టీలు ఏం చేసినా మార్పు కోసం కమ్యూనిస్టులుగా తాము ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం వల్లనే నిధులు లేక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నదని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణాను 7లక్షల కోట్ల అప్పులలోకి బిఆర్ఎస్ నెట్టివేసిందని అన్నారు. రాష్ట్రంలో కూడా అన్నిరకాల వ్యవస్థలను బిఆర్ఎస్ చెడగొట్టిందని, వాటిని అధిగమించడానికి రేవంత్ సర్కారు తంటాలు పడుతున్నదని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటేనని, అందువల్ల తాము అప్పుడే వాటికి వ్యతిరేకంగా నిలబడిన కాంగ్రెస్‌ను విమర్శించబోమని అన్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి వెళ్లకపోవడం ప్రజా తీర్పును అవమానించడమేనని అన్నారు. ఒకవేళ అసెంబ్లీకి వెళ్లకుంటే వారు రాజకీయ సన్యాసం తీసుకోవాలని సూచించారు.

తమకు రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నా ప్రజల కోసం పోరాడుతామని, కమ్యూనిస్టుల పునరేకీకరణకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో జరిగిన కులగణనను స్వాగతిస్తున్నామని, దాని వలన రాజకీయాల్లో గుత్తాధిపత్యం పోతుందని, కులగణన వలన రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఐకి రెండు ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని ఎన్నికల పొత్తులో భాగంగా మాట ఇచ్చిందని, దానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాల, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, మాలోతు శంకర్, కామెర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న..

## కార్పొరేట్ విద్యాసంస్థలపై కేసులు

### ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా అక్రమ అడ్మిషన్లు చేపడుతున్న నారాయణ, శ్రీ చైతన్య, శ్రీ వశిష్ట ఇతర కార్పొరేట్ విద్యాసంస్థలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఎఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, సామిడి వంశవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు హరీష్, లెనిన్, అరుణ్, అశ్విన్, అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని, ముఖ్యంగా నారాయణ, శ్రీచైతన్య, శ్రీ వశిష్ట ఇతర కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపట్టడాన్ని అఖిలభారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఉండగా, దాదాపు ప్రతి సంవత్సరం 4 నుండి 5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కళాశాలలో చేరుతున్నారని తెలిపారు. అయితే కేవలం 500 పై చిలుకు ఉన్న కార్పొరేట్ కళాశాలలు మొత్తం విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకోవడానికి అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్లను, పిఆర్‌ఒలుగా నిరుద్యోగ యువతను పెట్టుకొని వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో, రాయితీల పేరుతో, ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నా ఇంటర్ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప కనీసం వారిని నివారించే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, విద్యావ్యాపారాన్ని అడ్డుకొని విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, వాటిని అడ్డుకొని ఉన్నత విద్యామండలి 'బి' కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కోరారు. సామిడి వంశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యావ్యాపారాన్ని చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో యూరియా కొరత లేదు

బిఆర్ఎస్ అసత్య ప్రచారం
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నట్లు, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనట్లుగా బిఆర్ఎస్ సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత అనేది బిఆర్ఎస్ సృష్టించిన పచ్చి అబద్ధమని అన్నారు. జగిత్యాలతో కొంత మంది అత్యుత్సాహంతో రైతుల పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డులను వరసలో పెట్టి వీడియో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే దానిని బిఆర్ఎస్ నాయకులు కుటిల రాజకీయాలకు వాడుకుని రైతులను ఆందోళనకు గురిచేయడం బాధాకరమన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేశారనడం కూడా అవాస్తవమని మంత్రి పేర్కొన్నారు. కేవలం రైతులు ఎక్కువ సంఖ్యలో వచ్చినందుకు, పోలీసు సిబ్బంది ఒకరిద్దరు వస్తే వారే టోకెన్లు జారీ చేశారని, రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయడం సరికాదన్నారు. గత యాసంగి కంటే ఈ యాసంగిలో ఇప్పటికే 1.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్రంలో 1.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఇంకా 40 వేల టన్నుల యూరియా ఈ నెలలోనే పంపిణీ చేస్తున్నామని, మార్చినెలలో కూడా లక్షా 80 వేల మెట్రిక్ టన్నులు యూరియా సరఫరాకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఎవరో ఒకరు కేవలం వార్తల కోసం, పాస్ బుక్కులు లేదా చెప్పులు లైన్లో పెట్టించి, యూరియా కొరత అనే వార్తలు సృష్టించడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలనుకోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగాన్ని ఆందోళన గురి చేసే ఈలాంటి పయత్నాలను ఇప్పటికైనా మానుకోవాలని ప్రతిపక్ష నాయకులకు మంత్రి గారు హితవు పలికారు. యూరియా పంపించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

## 'బండిసంజయ్'వి మతరాజకీయాలు

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నిరుద్యోగులకు, యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్పడుతున్నారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ధనసరి అనసూర్య సీతక్క మండిపడ్డారు. చెప్పుకోవడానికి బిజెపికి అభివృద్ధి లేదని, సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సచివాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి, జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు.

**ఓటు అడిగే నైతిక హక్కు బిజెపికి లేదు..** సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా, పట్టభద్రులకు మీరేం చేశారని ప్రశ్నించా రు.. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బిజెపికి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారని, ఎంతమందికి ఉపాధి కల్పించారని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి దొందూ దొందే అని మంత్రి సీతక్క అన్నారు.

రాజకీయ ప్రయోజనాల కోణంలో కాకుండా..

## రైతు సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ కేటాయించాలి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యవసాయ రంగానికే బడ్జెట్ కేటాయింపులు రాజకీయ ప్రయోజనాల కోణంలో కాకుండా పాలకులు రైతు సంక్షేమం లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు చేసినప్పుడే వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడి రైతుల జీవితాలు మారుతాయని పలువురు వక్తలు అన్నారు. ఆ దిశగా రానున్న బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మార్చి 25,26,27 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహాసభల సందర్భంగా "2025–26 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతలు" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యాలయం వై.వి.కృష్ణారావు భవన్‌లో జరిగింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమాశంలో వ్యవసాయ నిపుణులు దొంతి నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ తదితరులు ప్రసంగించారు. దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పాలకులు గొప్పలు చెబుతున్న విషయాలలో వాస్తవం లేదన్నారు. ఇటీవలే భారతదేశ రైతులు పంట పండించేందుకు రూ.100లు ఖర్చు చేస్తే, ఆ రైతుకు చివరికి వస్తున్న ఆదాయం కేవలం రూ.30లు మాత్రమేనని, రైతే ప్రభుత్వాలకు రూ.70లు సబ్సిడీ రూపంలో అందిస్తున్నారనే వాస్తవాన్ని కేంద్ర బడ్జెట్‌కు ముందు దేశంలోని వ్యవసాయరంగంపై అధ్యయనం చేసిన ఐరోపా స్వచ్ఛంద సంస్థ (ఒఇసిడి) వెల్లడించిందని వివరించారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వహయంలో రూ.18వేల కోట్లు, ఇటీవల అధికారం చేపట్టిన కాంగ్రెస్ మరో రూ.23వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసినట్లు చెబుతున్నాయని, అయితే కనీసం ఒక్క రైతైనా రుణ విముక్తి పొందగలిగాడా అని ప్రశ్నించారు. రైతుల నిజమైన అవసరాల కోసం కాకుండా కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే నిధులు కేటాయిస్తుండడంతో రైతు నిత్యం అప్పుల ఊబిలో చిక్కుకుని విలవిలలాడతున్నారన్నారు. మరోవైపు ప్రభుత్వం పూర్తిగా విత్తనాభివృద్ధి ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంతో విత్తనాల ధరలు పెరగడమే కాకుండా, నాసిరకం విత్తనాల కారణంగా పంట దిగుబడులు తగ్గడం, మరోవైపు అధిక మొత్తంలో ఎరువులను వినియోగిస్తే తప్ప నామమాత్రపు దిగుబడి కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయని, అంతకు రెట్టింపు పంట పెట్టుబడి పెరగడం, గిట్టుబాటు ధర లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. పశ్య పద్మ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 2014–15లో 7 శాతం నిధులను కేటాయిస్తే ఆ తర్వాత వరసగా మూడేళ్లు 3 శాతం మాత్రమే కేటాయించడం ద్వారా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, అనంతరం 2018 ఎన్నికల సమయంలో 2018–19 బడ్జెట్‌లో కొంత మేరకు పెంచినా ఆ తర్వాత కేటాయింపులు నామమాత్రమేనని విమర్శించారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, నాయకులు నర్మద, శాంత, వివిధ జిల్లాల నాయకులు సుధాకర్ గౌడ్, సుబాన్‌గౌడ్ (రంగారెడ్డి), సంజీవరెడ్డి (సంగారెడ్డి ), రాజిరెడ్డి, ఎర్రదాసు (మెదక్), ఉపేందర్, నర్సింహులు (యాదాద్రి భువనగిరి), కార్యదర్శి గంటి సురేష్ (వికారాబాద్) పాల్గొన్నారు.


**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్-17,**
కెజెడ్, జిహెచ్‌ఎంసి, ఖైరతాబాద్, హైదరాబాద్.

NIT No. 30/EE/CIRCLE-17/KZ/GHMC/2024-2025 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ తేది: 25.02.2025

**పని పేరు:** సివిల్ పనులు (04 నెం.లు), **అంచనా విలువ:** రూ.92.80 లక్షలు, **ప్రారంభ తేదీ / డౌన్‌లోడ్‌కు ఆఖరి తేది & సమయం:** **క్ర.సం. 01 నుండి 04 పనులకు** 25.02.2025న మ.03.00గం.ల నుండి 28.02.2025న మ.03.00గం.ల వరకు మాత్రమే. **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, జిహెచ్‌ఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in, ఇ-మెయిల్ అడ్రస్ : eec17.ghmc@gmail.comలో చూడవచ్చు. మొబైల్ నెం.7337557246.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్‌ఎంసి.

DIPR R.O. No. : 10690-PP/CL/ADVT/1/2024-25, Date: 25-02-2025



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా.

Gaz. No. 03/2025
సంఖ్య: G2/357/24 Dt: 30.02.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII, (Declaration) రూడీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **వెల్దండ** మండలంలోని **బొల్లంపల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 2.13 గుంటలు** భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 2.13 గు॥** భూమి **డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: బొల్లంపల్లి మండలం: వెల్దండ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 298 | పట్టా | మెట్ట | 0.33 | చల్లా తిరుపతిరెడ్డి తండ్రి జంగారెడ్డి(0.10) చల్లా లక్ష్మారెడ్డి తండ్రి అంతిరెడ్డి (0.04) బి భాగ్యలక్ష్మి భర్త ఓంసాగర్ (0.12) అర్ధం భాస్కర్ తండ్రి యాదయ్య (0.07) ఎస్. అలీఖాన్ తండ్రి ఫజల్ అహ్మద్ ఖాన్ యం.డి. వహీద్దీన్ తండ్రి బషీరోద్దీన్ ఏకుల అల్లాజి తండ్రి చిన్న బాలయ్య ఏకుల జంగయ్య తండ్రి పెద్ద బాలయ్య జి. సునీత భర్త జి. వెంకటయ్య ఎ. ప్రశాంత్ రెడ్డి తండ్రి మహిపాల్ రెడ్డి లతీఫ్ ఖాన్ తండ్రి ఫజల్ అహ్మద్ ఖాన్ ఎ.బి.అస్లామ్ యాఫై తండ్రి ఎ.బి.సల్మా యాఫై ఎ. బక్కమ్మ భర్త పెద్ద బాలయ్య ఎ. పవన్ కల్యాణ్ తండ్రి ఎ. అంజయ్య కె. శిరీష భర్త కె. దశరథ ఎ. అంజయ్య తండ్రి చంద్రయ్య టి. సనత్ కుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి బి. ఓం సాగర్ తండ్రి ముకుందం | 299 | 297 | 301 | 49 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 299 | పట్టా | మెట్ట | 1.20 | మధుమోహన్ తండ్రి గురువయ్య(0.05) సామల రాములు తండ్రి గుండయ్య (0.34) కుంట (0.21) యం.డి. శహన బేగం భర్త యం.డి. మహబూబ్ అలీ సి. వల్లమ్మ భర్త పెద్దయ్య సి. పెద్దయ్య తండ్రి జంగయ్య యం.సుజాత భర్త సత్తయ్య యం. పెంటమ్మ భర్త రాములయ్య యం. ఈదమ్మ భర్త రాంచంద్రయ్య సి.బజారు తండ్రి మల్లయ్య సి.గాలయ్య తండ్రి మల్లయ్య ఆర్. శ్యామల భర్త ఆర్. సుభాష్ రెడ్డి లతీఫ్ ఖాన్ తండ్రి ఫజల్ అహ్మద్ ఖాన్ ఆర్. రాజిరెడ్డి తండ్రి ఆర్. పెద్దమల్లారెడ్డి పి. శ్రీరాం రెడ్డి తండ్రి మల్లారెడ్డి కె. జంగయ్య తండ్రి అంజయ్య ఎస్. అలీ ఖాన్ తండ్రి ఫజల్ అహ్మద్ ఖాన్ యం.డి. వహీద్దీన్ తండ్రి బషీరోద్దీన్ | 599 | 298 | 300 | 49 | లేవు | లేవు | లేవు | లేవు |
| మొత్తం: ఎ.2.13 గుం. | | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 723/LA/PP/Advt/Pub/2024-25



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా.

Gaz. No. 10/2025
ఫైల్ నం: G2/1233/2024 Dt: 30.02.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII, (Declaration) రూడీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **ఉప్పునుంతల** మండలంలోని **పెనిమిల్ల** గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డి14 మైనర్ 3ఎల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 6.32 గుంటలు/సెట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డి14 మైనర్ 3ఎల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 6.32 గు॥** భూమి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డి14 మైనర్ 3ఎల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: పెనిమిల్ల మండలం: ఉప్పునుంతల జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/అసైన్డ్/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 175 | పట్టా | మెట్ట | 0.12 | బచ్చయ్య తండ్రి (0.12) కె. కృష్ణయ్య తండ్రి పెద్ద బచ్చయ్య కె. శివ తండ్రి బచ్చయ్య కె. నారమ్మ భర్త బచ్చయ్య కె. రాధిక భర్త బుచ్చయ్య | 176 | రోడ్ | 179 | రోడ్ | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 176 | పట్టా | మెట్ట | 0.21 | కె. కృష్ణయ్య తండ్రి పెద్ద బచ్చయ్య(0.21) కె. చిట్టెమ్మ భర్త కృష్ణయ్య | 177 | 175 | 179 | రోడ్ | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 177 | పట్టా | మెట్ట | 1.09 | చాకలి లక్ష్మయ్య తండ్రి రాగయ్య(0.20) చాకలి నిరంజన్ తండ్రి (0.04) వడ్ల నరసింహులు తండ్రి (0.25) కె. బచ్చయ్య తండ్రి మల్లయ్య ఎ. యశోధమ్మ భర్త నర్సింహ్మాచారి కె. వెంకటయ్య తండ్రి మల్లయ్య కె. నారయ్య తండ్రి రాగయ్య కె. బుచ్చమ్మ భర్త మల్లయ్య ఆర్. రాధ భర్త బాల్ నారి కె. లక్ష్మయ్య తండ్రి రాగయ్య కె. నిరంజన్ తండ్రి రాగయ్య | 294 | 179 | 178 | రోడ్ | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 296 | పట్టా | మెట్ట | 0.21 | పార్వతయ్య తండ్రి సాయిలు (0.17) ఎల్లయ్య తండ్రి సాయిలు (0.04) యం. రాజేశ్వరి భర్త తిరుపతయ్య కె. సువర్ణ భర్త తిరుపతయ్య బి. రాములమ్మ భర్త బి. జంగమ్మ భర్త శాయిలు బి. అంజయ్య తండ్రి యలయ్య బి. జంగమ్మ భర్త శాయిలు కె. సాయికుమార్ తండ్రి చిన్న తిరుపతయ్య | 288 | 296 | 294 | రోడ్ | లేవు | లేవు | [illegible] | 2 |
| 5 | 295 | పట్టా | మెట్ట | 1.16 | కె. సువర్ణ భర్త తిరుపతయ్య (0.18) కె. లింగమయ్య తండ్రి పెద్ద బచ్చయ్య (0.25) జంగమ్మ భర్త తిరుపతయ్య (0.13) కె. పెద్ద తిరుపతయ్య తండ్రి బచ్చన్న కె. లింగమయ్య తండ్రి బచ్చన్న దొడ్ల అఖిల భర్త గణేష బి. తిరుపతయ్య తండ్రి కాశన్న యం. మధుసుధన్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి బి. సత్యనారాయణ తండ్రి కాశన్న యం. మాధవి భర్త దామోదర్ రెడ్డి | 295 | 177 | 294 | రోడ్ | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 288 | పట్టా | మెట్ట | 0.33 | మధుసుధన్ రెడ్డి తండ్రి (0.17) వెంకట రెడ్డి తండ్రి (0.16) ఎస్. అనిత భర్త నారాయణ రెడ్డి యం. సంజనరెడ్డి తండ్రి కె. నరెందర్ యం. నారాయణ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి యం. మధుసుధన్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి కె. లింగమయ్య తండ్రి బచ్చన్న యం. అచ్చుత రెడ్డి తండ్రి వెంకటనారాయణ రెడ్డి బి. తిరుపతయ్య తండ్రి కాశన్న బి. సత్యనారయణ రెడ్డి తండ్రి కాశన్న యన్. మాధవి భర్త దామోదర్ రెడ్డి | 289 | 295 | 293 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 289 | పట్టా | మెట్ట | 0.11 | యన్. మాధవి భర్త దామోదర్ రెడ్డి (0.11) విజయమ్మ భర్త రాం రెడ్డి యం. వెంకటనారాయణ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి యం. మధుసుధన్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి | 290 | 288 | 293 | 288 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 290 | పట్టా | మెట్ట | 0.15 | యన్. మాధవి భర్త దామోదర్ రెడ్డి (0.15) విజయమ్మ భర్త రాం రెడ్డి చాడ లక్ష్మి నర్సింహ్మారెడ్డి తండ్రి వర్ధారెడ్డి యం. మధుసుధన్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి | 292 | 289 | 293 | 288 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 292 | పట్టా | మెట్ట | 0.16 | యన్. మాధవి భర్త దామోదర్ రెడ్డి (0.16) విజయమ్మ భర్త రాం రెడ్డి చాడ లక్ష్మి నర్సింహ్మారెడ్డి తండ్రి వర్ధారెడ్డి యం. మధుసుధన్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి | 291 | 290 | 293 | 288 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 208 | [illegible] | మెట్ట | 0.03 | బి. లక్ష్మయ్య తండ్రి నర్సింహ్మ బి. శేఖర్ తండ్రి లక్ష్మయ్య జి. ఈశ్వరమ్మ భర్త నర్సింహ్మ జి. ప్రేమ్ కుమార్ తండ్రి పర్వతాలు ఎస్. శంకర్ తండ్రి లక్య బి. వెంకటయ్య తండ్రి రాములు ఎస్. లచ్చి భర్త గంస్య ఎస్. శంకర్ తండ్రి లక్య ఆర్. శాంతి భర్త మంగ్య ఎస్. నిరంజన్ తండ్రి బుచ్చన్న పి. రాములమ్మ భర్త పాపయ్య ఎల్. తిరుపతయ్య తండ్రి నారయ్య | 209 | 204 | VB | 206 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 285 | పట్టా | మెట్ట | 0.16 | పి. చంద్రయ్య తండ్రి రామయ్య -0.16 పి. చంద్రమ్మ భర్త రామయ్య పి. లక్ష్మయ్య తండ్రి బాల్ నారాయణ ఎ. అనిల్ తండ్రి సత్యనారాయణ | 287 | 291 | 292 | 288 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 282 | పట్టా | మెట్ట | 0.04 | యం. నిరంజన్ రెడ్డి తండ్రి చెన్నారెడ్డి (0.04) | 289 | 295 | 293 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 281 | పట్టా | మెట్ట | 0.12 | యం. నిరంజన్ రెడ్డి తండ్రి చెన్నారెడ్డి (0.12) | 290 | 288 | 293 | 288 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 280 | పట్టా | మెట్ట | 0.02 | యం. నిరంజన్ రెడ్డి తండ్రి చెన్నారెడ్డి (0.02) | 292 | 289 | 293 | 293 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 284 | పట్టా | మెట్ట | 0.01 | పి. చంద్రయ్య తండ్రి రామయ్య(0.16) పి. చంద్రమ్మ భర్త రామయ్య పి. లక్ష్మయ్య తండ్రి బాల్ నారాయణ ఎ. అనిల్ తండ్రి సత్యనారాయణ | 291 | 290 | 293 | 293 | లేవు | లేవు | లేవు | లేవు |
| మొత్తం: 6.32 | | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 728/LA/PP/Advt/Pub/2024-25

ప్రజాపక్షం

బుధవారం, ఫిబ్రవరి 26

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ విపత్తు

శ్రీశైలం ఎడమ బ్రాంచి కాల్వ సొరంగం నిర్మాణంలో 14వ కిలోమీటరు వద్ద శనివారం ఉదయం సంభవించిన ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు చేస్తున్న సకల ప్రయత్నాలూ ఇంత వరకు – మేము ఈ సంపాదకీయం రాసే మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు సత్ఫలితమివ్వలేదన్న సమాచారం ఆ కార్మికుల స్థితిపై ఆందోళన పెంచుతున్నది. కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన సొరంగం పనులు అంతకుముందు నాలుగు రోజుల క్రితమే మొదలుపెట్టింది ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టింగ్ కంపెనీ జైప్రకాశ్ అసోసియేట్స్. నల్లమల అటవీప్రాంతం గుండా శ్రీశైలం బ్యాక్ వాటర్స్ సమీపంలోని దోమలపెంట నుంచి నక్కలగండి రిజర్వాయర్ వరకు సొరంగ మార్గం నిర్మాణంలో 14వ మైలు వద్ద టన్నెల్ బోరింగ్ మెషీన్ (టిబిఎం) ద్వారా పనులు చేపట్టేందుకు శనివారం ఉదయం 8గంటల ప్రాంతంలో 60 మంది కార్మికులు లోపలికి వెళ్లారు. టిబిఎంతో ఎప్పటివలె పనులు ప్రారంభించిన కొద్దిసేపటికి పైనుండి రాళ్లు, మట్టి, నీరు ఒక్కసారిగా జారిపడటం మొదలైంది. టిబిఎం వెనుకవైపు ఉన్న కార్మికులు బయటకు పరుగులు తీసి క్షేమంగా ఉన్నారు. కానీ ఆ యంత్రం ముందువైపు ఉన్న 8మంది కార్మికులు అక్కడ చిక్కుకున్నారు. సమయం గడిచే కొలది సొరంగంలో కొన్ని మీటర్ల ఎత్తున బురద–రాళ్లు– నీరు పేరుకుపోయాయి. ప్రమాద సమాచారం తెలియగానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అప్రమత్తమైనాయి. ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి. అనంతరం ఆర్మీ, నౌకాదళం, ఎన్‌హెచ్ఎఐ, సింగరేణి, చైన్నై ఐఐటి నిపుణులు, ఎలుక కలుగు(రాట్ హోల్) మైనర్లు సహా 584 మందికి పైగా సహాయక సిబ్బంది, స్నైఫర్‌డాగ్స్, పుష్ కెమెరాలు, మైన్ డిటెక్షన్ రోబోట్లతో రంగంలోకి దిగారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా పెద్ద ఎత్తున బురద, రాళ్లు, నీరు కారణంగా ముందుకెళ్లలేకపోతున్నారు. కార్మికుల స్థితిగతి తెలుసుకునేందుకు అధునాతన యంత్రాలతో చేసిన ప్రయత్నాలు ఫలించటం లేదు. కొన్ని మీటర్ల దూరం విస్తరించిన బురద మట్టి కారణంగా సంకేతాలు లోపలికి వెళ్లలేదు. జలప్రవాహాన్ని అరికట్టేందుకు భారీ మోటర్లతో నీరు తోడుతున్నారు. కార్మికులు టన్నెల్ బోరింగ్ మెషీన్‌లోని సురక్షిత ఛాంబర్‌లోనికి వెళ్లి ఉంటే తప్ప అపాయంలో చిక్కుకుని ఉండవచ్చని భయ సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో సహాయక చర్యలకు ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి విషయం తెలుసుకున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించేందుకు, ఫ్లోరైడ్ నుంచి శాశ్వత విముక్తి కలిగించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక పరిశీలనల తదుపరి శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను తోడేందుకు సొరంగ మార్గం పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది. నక్కలగండి రిజర్వాయర్‌కు ఇరువైపుల నుంచీ 42 కిలోమీటర్ల సొరంగం తవ్వుతున్నారు. 34 కిలోమీటర్లు పూర్తయింది. ఈ ఎస్ఎల్‌బిసికి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు అని పేరు పెట్టారు. 2007లో పనులు ప్రారంభమైనాయి. అనేక కారణాలతో ఆగుతూ, గెంతుతూ అన్నట్లు సాగుతున్న నిర్మాణ పనులు ఇంకనూ పూర్తి కాలేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చొరవతో కొద్దిరోజుల క్రితం పనులు పునఃప్రారంభిస్తే పర్యావరణ విపత్తులాగా ఈ ప్రమాదం ఎదురైంది. ఇన్ని సంవత్సరాలుగా ఆ పొడి బారిన భూమి అమరికతో కూడిన ఆ కొండప్రాంతం పీల్చుకున్న నీరంతా ఒక్కసారిగా మట్టి, బండరాళ్లతో కలిసి కిందకు దుమికింది. పనులు తిరిగి మొదలు పెట్టేముందు కాంట్రాక్టర్ భూస్థితి పరీక్షలు నిర్వహించారో లేదో తెలియదు. సహాయక కార్యక్రమాలు పూర్తి అయిన తదుపరి ప్రమాద కారణాలపై ఉన్నతస్థాయి విచారణ నిర్వహించాలి. ఇది ఒక విషాద ఘటన. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు శాయశక్తులా ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి ప్రమాదస్థలానికి ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించటం ద్వారా దీన్ని రాజకీయం చేయటం విచారకరం. తాము సందర్శనకు వెళితే సహాయక చర్యలకు అంతరాయం కలుగుతుందన్న ఉద్దేశంతో వెళ్లలేదని చెప్పిన మాజీ ఇరిగేషన్ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యమంత్రి ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించటంలో అర్థముందా? ముఖ్యమంత్రి వెళితే మొత్తం అధికార యంత్రాంగమంతా ఆయన చుట్టూ తిరగదా? ఇప్పుడు సందర్శనలు ముఖ్యం కాదు. లోపల చిక్కుకున్న కార్మికులు సురక్షితంగా బయటపడాలని కోరుకోవటం ఒక్కటే మనం చేయగలిగిన పని.

## ఉక్రేన్ ఖనిజ సంపద కోసం

# రష్యాతో అమెరికా డీల్

**అసద్ మీర్జా**

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సఖ్యతగా ఉంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడేళ్ళుగా సాగుతున్న రష్యా – ఉక్రేన్ యుద్ధాన్ని దాదాపుగా ముగింపునకు తీసుకువచ్చారు. ఇది భద్రత, విదేశాంగ వ్యవహారాలు, అంతర్జాతీయ పరిశీలకులను విస్మయానికి గురి చేస్తున్నది. కానీ, వాస్తవ కారణాలను వర్ణించేందుకు ద్రోహం, చౌర్యం అనే రెండు పదాలు చాలు. తొలుత, అమెరికా అధ్యక్షుడికి రష్యా– ఉక్రేన్ యుద్ధాన్ని త్వరితగతిన ఆపాలనే నిజంగా ఆసక్తి ఉన్నట్లుగా కనపడింది. క్రమంగా పరిణామాలను పరిశీలించినట్లయితే ఉక్రేన్‌లోని అరుదైన భూ ఖనిజాల నిలువల రూపంలో తన వంతు వాటాను తీసుకోవటంతో పాటు నోబెల్ శాంతి బహుమతిని ఆశిస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

ఎట్టి పరిస్థితుల్లో రష్యా అధ్యక్షుడికి చర్చల టేబుల్‌పై గౌరవప్రదమైన స్థానాన్ని ఇచ్చేందుకు ఆయన నిక్కచ్చిగా ఉన్నారు. అలాగే యూరోపియన్, నాటో భాగస్వాములకు విరుద్ధంగా అమెరికా పయనిస్తుంది. యూరోపియన్ దేశాలను, మిగతా ప్రపంచాన్ని పట్టించుకోకుండా కొద్ది రోజుల్లోనే అమెరికా, రష్యాలు మరింత దగ్గరయ్యాయి. దీంతో రష్యా పాశ్చాత్య వ్యతిరేక వృత్తాంతం ఇప్పుడు మారిపోయింది. అధ్యక్షుడు ట్రంప్ తొలి అడుగులు ఉక్రేన్‌తో ఒప్పందం చేసుకునేందుకు మాస్కోలో భావోద్వేగాల తుఫానును ఎదుర్కొన్నారు. సెంటర్ ఫర్ యూరోపియన్ పాలసీ అనాలసిస్‌లో సీనియర్ ఫెలోలుగా వ్యవహరిస్తున్న ఆంద్రే యె సొల్దాతోవ్, ఇరినా బొరొగాన్‌లు ప్రస్తుత పరిస్థితిపై 'పొలిటికో' మ్యాగజైన్‌లో విశ్లేషిస్తూ, ఇప్పటి లాగా గతంలో ఎన్నడూ రష్యా మీడియా పశ్చిమ దేశాల అధిపతుల గురించి ప్రస్తావించలేదన్నారు.

గత మూడేళ్ళలో రష్యా సమాజం విద్రోహ, క్షీణ పశ్చిమ దేశాలను కాదని, లుక్ ఈస్ట్ అంటూ చైనా, ఉత్తర కొరియాల వైపు చూసింది. ఆ దేశంలో అత్యంత ప్రభావితం చేసే, వాస్తవ, సహేతుక కోణాలలో వార్తలు రాస్తుందనే పేరున్న 'కొమ్మర్‌సాంట్' దినపత్రికలో రష్యా అధ్యక్షుడుకి ట్రంప్ ఫోన్ చేయడంపై ''పుతిన్ విజయం'' అనే శీర్షికతో అంతర్జాతీయ విశ్లేషణను ప్రచురించింది. ఈ చర్య, ఐరోపా నాయకుడిగా అనిపించుకోవాలనే పుతిన్ కోరిక, అహానికి ఉపశమనం లభించింది. అంతే కాకుండా పుతిన్‌ను ట్రంప్ సమస్కంధుడిగా గౌరవిస్తున్నారని, ఐరోపా, ఉక్రేన్‌లకు పక్కకు నెడుతున్న కొత్త దృశ్యం సాక్షాత్కారిస్తుందనే కొత్త వృత్తాంతాన్ని ప్రచారం చేస్తున్నాయి.

అమెరికా – రష్యా ఒప్పందంలో శాంతి ప్రణాళిక కాకుండా ఉక్రేన్‌లోని సగభూభాగంలో ఉండే అరుదైన లోహ సంపదను కోరుతున్నారనే విపరీత వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ ఒప్పందాన్ని ఉక్రేన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీ తక్షణమే తిరస్కరించారు.

ట్రంప్ ప్రతిపాదిస్తున్న కాంట్రాక్టులను మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోయిన తరువాత మిత్ర రాజ్యాలు ఆ దేశంపై పరిహారం విధిస్తూ కుదుర్చుకున్న వెర్సైల్లెస్ ఒప్పందంతో పోలుస్తున్నారని ఫార్చ్యూన్ మ్యాగజైన్ పేర్కొంది. నాడు జర్మనీ సుమారు 32 బిలియన్ డాలర్ల భారాన్ని మోసేందుకు అంగీకరించింది. ఆ మొత్తం విలువ నేడు 560 బిలియన్ డాలర్లు. ఆ ఒప్పందం పట్ల జర్మనీ అయిష్టత ఫలితంగా ఆ దేశంలో ఆర్థిక అశాంతి పెరిగి, నాజీ పార్టీ పెరుగుదలకు ముఖ్యకారణమై, రెండవ ప్రపంచ యుద్ధానికి దారి తీసిందని చరిత్రకారులు గుర్తు చేస్తున్నారు.



సిఎన్ఎన్ జర్నలిస్టు స్టీఫెన్ కొల్లిసన్ విశ్లేషణ ప్రకారం ఉక్రేన్‌లో లేదా పశ్చిమాసియాలో గాజా నుంచి పాలస్తీనీయులను పంపి బీచ్ రిసార్ట్‌లను నిర్మించాలనే చర్యల నేపథ్యంలో ట్రంప్‌కు చారిత్రక ప్రమాదాలపై కొద్దిపాటి అవగాహన మాత్రమే ఉన్నట్లు కనపడుతుంది. ప్రతి ఒక్క భౌగోళిక రాజకీయ సంక్షోభాలను రియల్ ఎస్టేట్ ఒప్పందాలుగా లాగేసుకోవాలనే దృష్టితో ట్రంప్ చూస్తున్నారని కొల్లిసన్ అన్నారు.



సిఎన్ఎన్ జర్నలిస్టు స్టీఫెన్ కొల్లిసన్ విశ్లేషణ ప్రకారం ఉక్రేన్‌లో లేదా పశ్చిమాసియాలో గాజా నుంచి పాలస్తీనీయులను పంపి బీచ్ రిసార్ట్‌లను నిర్మించాలనే చర్యల నేపథ్యంలో ట్రంప్‌కు చారిత్రక ప్రమాదాలపై కొద్దిపాటి అవగాహన మాత్రమే ఉన్నట్లు కనపడుతుంది. ప్రతి ఒక్క భౌగోళిక రాజకీయ సంక్షోభాలను రియల్ ఎస్టేట్ ఒప్పందాలుగా లాగేసుకోవాలనే దృష్టితో ట్రంప్ చూస్తున్నారని కొల్లిసన్ అన్నారు. పుతిన్ తీసుకున్న భూమి అంతటిని వారే ఉంచుకొని మరణాలను నిలిపివేయాలనే ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నట్లుందన్నారు.

హడావుడి శాంతి ఒప్పందంతో రష్యాను బలోపేతం చేయడం, ఐరోపా భద్రతను బలహీనపరిచడం ద్వారా పుతిన్ విస్తరణవాదాన్ని ఆమోదముద్ర వేస్తూ, భవిష్యత్తు ఘోర యుద్ధనికి బీజాలు వేసే అవకాశం ఉంది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసాక అమెరికా అధ్యక్షుడు హెచ్.బ్ల్యు.బుష్ సోవియెట్ యూనియన్, దానికి ఉపగ్రహాలుగా ఉండే తూర్పు ఐరోపా రాజ్యాల పతనాన్ని నిర్దేశించారు. ట్రంప్‌లో ఐరోపా, దాని భవిష్యత్తు పట్ల ప్రేమ ఉన్నట్లు అనిపించడం లేదు. వెనక్కి తిరిగి చూసుకుంటే, ఐరోపా ప్రభుత్వాలు ఎందుకు ఆశ్చర్యపోయాయనేది ఆయోమయానికి గురి చేస్తుంది. తాను ప్రచారంలో చెప్పిన విషయాలనే ట్రంప్ అమలు చేస్తున్నాడు. అమెరికా అధ్యక్షుడిని సరిగా అర్థం చేసుకోలేకపోవడంతో, తాము ఆట నుంచి బైటికి జరపబడ్డామనే భావనతో ఐరోపా నాయకులు హడావుడిగా గత సోమవారం పారిస్‌లో అత్యవసర చర్చలు జరిపారు.

అమెరికా అధ్యక్షుడు ప్రకారం ఉక్రేన్ భూమి లోపల ఉన్న ఖనిజాలు ఇకపై అమెరికాకు చెందుతాయి. గత వారం అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ కీవ్‌లో పర్యటించి ఉక్రేన్‌లో సగం ఖనిజ సంపద, చమురు, సహజవాయువు, ఓడరేవులు వంటి మౌలిక సదుపాయాలను కోరడం ద్వారా ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీని ఆశ్చర్యపరిచారు. ఉక్రేన్‌కు గతంలో అమెరికా సైనిక సాయంగా ఇచ్చిన 500 బిలియన్ డాలర్ల బిల్లుకు వెనక్కి చెల్లించటమే అని వైట్‌హౌజ్ వివరించింది. ఒప్పందంపై సంతకం చేసేందుకు జెలెన్స్కీ నిరాకరించాడు. ప్రపంచంలోని 5 శాతం ఖనిజ నిల్వలు ఉన్న తమ దేశ సహజ వనరుల అప్పగింతపై ఒప్పందానికి ముందే వాషింగ్టన్ తమకు భద్రత గ్యారెంటీలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ డిమాండ్ చేస్తున్న దాని కంటే తక్కువగా తమకు అమెరికా 69.2 బిలియన్ డాలర్లు మాత్రమే మిలిటరీ సహాయంగా ఇచ్చిందని అన్నారు. అంతే కాకుండా ఇయు, కెనడా, యుకె వంటి ఇతర భాగస్వాములు కూడా పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నాయని చెప్పారు. ఇదిలా ఉండగా, అమెరికా జాతీయ భద్రతా సలహాదారుడు మైక్ వాల్ట్జ, ట్రంప్‌ను శాంతిదూతగా చూపేందుకు తిప్పలుపడుతున్నారు. ''ఆయన ఐరోపాలో యుద్ధాన్ని నిలవరిస్తాడు. ఆయన పశ్చిమాసియాలో యుద్ధాలను ఆపేయించబోతున్నాడు. ఆయన అమెరికా, దాని నాయకత్వానా తమ సొంత భూగోళార్థంలోని ఆర్కిటిక్ నుంచి పనామా సరిహద్దుల వరకు పునః పెట్టుబడులు పెట్టబోతున్నాడు' అని అన్నారు. ట్రంప్ ప్రతిపాదిస్తున్న కాంట్రాక్టులను మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోయిన తరువాత మిత్ర రాజ్యాలు ఆ దేశంపై పరిహారం విధిస్తూ కుదుర్చుకున్న వెర్సైల్లెస్ ఒప్పందంతో పోలుస్తున్నారని ఫార్చ్యూన్ మ్యాగజైన్ పేర్కొంది. నాడు జర్మనీ సుమారు 32 బిలియన్ డాలర్ల భారాన్ని మోసేందుకు అంగీకరించింది. ఆ మొత్తం విలువ నేడు 560 బిలియన్ డాలర్లు. ఆ ఒప్పందం పట్ల జర్మనీ అయిష్టత ఫలితంగా ఆ దేశంలో ఆర్థిక అశాంతి పెరిగి, నాజీ పార్టీ పెరుగుదలకు ముఖ్యకారణమై, రెండవ ప్రపంచ యుద్ధానికి దారి తీసిందని చరిత్రకారులు గుర్తు చేస్తున్నారు. అయితే ఉక్రేన్‌లోని ఖనిజ సంపదలో సింహభాగాన్ని ట్రంప్ డిమాండ్ చేయడం ద్వారా ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న అరుదైన భూ ఖనిజాల కంటే పై చేయి సాధించేందుకు యత్నిస్తున్నారని లోతుగా విశ్లేషిస్తే అర్థమవుతుంది.

కీలకమైన రక్షణ, అంతరిక్ష పరిజ్ఞానంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ట్రంప్ ఒక వ్యాపారవేత్త, వాణిజ్యవేత్త తరహాలో సహజ సంపదపై ఆధిపత్యాన్ని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో ఐరోపాను పక్కకు నెట్టేసినా, పుతిన్ అహానికి బలం చేకూర్చినా కూడా ట్రంప్ పట్టించుకోవడం లేదు. అంతే కాకుండా, నోబెల్ శాంతి బహుమతికి అభ్యర్థిగా నామినేట్ అయ్యేందుకు కూడా ప్రయత్నిస్తున్నాడు. ఆయన నిర్వహిస్తున్న ప్రచారాన్ని బట్టి చూస్తే ఆయన రేపటి పతాక శీర్షికలు తప్పక ఎక్కుతాడు.

# ఆర్‌టిసి విలీనంపై కొంగ జపం

మిన్ను విరిగి మీద పడ్డా, భూమి బద్దలైనా ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం కాదన్నారు ఆనాటి బిఆర్ఎస్ ముఖ్యమంత్రి. కాని 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలవడానికి 31.07.2023న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని విధాన నిర్ణ యం తీసుకుంది బిఆర్ఎస్ ప్రభుత్వం. 15.09.2023న ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం అం టూ గెజిట్ విడుదల చేశారు. ఆ సంతోషాన్ని తట్టుకోలేక కార్మికుల కళ్ళలో ఆనంద బాష్పాలు జాలువారా యి. నాటి నుండి నేటి వరకు ఆఆనంద బాష్పాలు జీవ నదిలా ప్రవహిస్తూనే ఉన్నాయి. కేవలం ఆర్టీసి కార్మికుల ఓట్లు పొందడం కోసం ఆయన విలీనం అనే వల విసిరారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ఇంకా 3 నెలలు వ్యవధి ఉన్నా విలీన ప్రక్రియ చేయలేకపోయారు. కారణం ఇందులో కుట్ర కోణం దాగి ఉండటమే. అంత పెద్ద సెక్రటేరియట్ భవనాన్ని సంవత్సర కాలంలో పూర్తి చేసిన పెద్దాయన, యాదగిరిగుట్ట దేవాలయం రినోవేషన్ ఆగమేఘాల మీద పూర్తి చేసిన పెద్దాయన, ఆర్టీసిని విలీనం చేయలేకపోవడం వెనుక ఓటు బ్యాంకు రాజకీయం తప్ప కార్మికులపై కారుణ్యం కాదు. కొంగకు చేపలపై కాఠిన్యం ఉంటుంది కానీ కారుణ్యం ఉండదు. ట్రేడ్ యూనియన్లకు గుర్తింపు సంఘ ఎన్నికలు జరపాలని ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రిట్ పిటిషన్ నెం.9719/2023 ని హైకోర్టులో ఫైల్ చేసింది. 24.04.2023న 3 మాసాలలో గుర్తింపు సంఘ ఎన్నికలు జరపాలని హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా బిఆర్ఎస్ ప్రభుత్వం యూనియన్ ఎన్నికలు నిర్వహించకుండా ఆర్టీసి మేనేజిమెంట్ చేత ఐఎ పిటిషన్ 28.06.2023న ఎన్నికలు జరపడానికి సమయం కావాలంటూ హైకోర్టులో వేయించింది. యూనియన్ ఎన్నికలు జరపటానికి ముందుకు రాని పెద్దమనిషి ఆర్టీసిని విలీనం చేస్తామంటే కార్మికులు నమ్మలేకపోయారు. దీన్నిబట్టి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఆర్టీసిని గవర్నమెంట్‌లో విలీనం చేయాలనే చిత్తశుద్ధి లేదని అర్థమైంది. ఓట్ల కోసం కొంగ జపం చేసింది. ఎన్నికల ముందు 29.09.2023న బిఆర్ఎస్ ప్రభుత్వం జిఒ.ఎం.ఎస్ నెం.41 విడుదల చేస్తూ ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి కమిటీని నియమించినట్లు, విలీన విధి విధానాలు ఆకమిటీయే నిర్ణయిస్తుందని చిలక జోస్యం చెప్పారు. ఆవిధులేమిటో, ఈ విధానాలేమిటో, ఆ చిలక జోస్యం ఏమిటో అర్థం కాక కార్మికులు హతవిధీ అంటూ నెత్తీనోరూ కొట్టుకున్నారు. 30.08.2023న ప్రభు త్వ స్పెషల్ సెక్రటరీ ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం కా బోతున్నారని, వారికి తెలంగాణ సివిల్ సర్వీస్ రూల్స్ 1991 వర్తిస్తాయని, ఇకనుండి ఆర్టీసి కార్మికులకు సెక్షన్ 2 (xxi) తెలంగాణ ఇండస్ట్రియల్ వర్కర్స్ (representation, participation in manage ment and relief) యాక్ట్ 1978 ప్రకారం వారు ''వర్క్‌మెన్'' అనే పదానికి అర్హులు కాదంటూ చాగం టి కోటేశ్వరరావులా హృదయానికి హత్తుకునేలా ప్రవచనం వినిపిస్తూ విలీనం అనే నలభీమ పాకాన్ని బహు పసందుగా వండి వార్చారు. బిఆర్ఎస్ పెద్దాయన మామూలోడు కాదుగా. 70 వేల పుస్తకాలు చదివిన బుర్ర. బహు చతురుడే. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం కూడా ఏం తక్కువ తినలేదు. ఆర్టీసి కార్మికుల ఓట్ల కోసం వీరు కూడా కొంగ జపం చేయడంతో పాటు మేనిఫెస్టో అనే పెద్ద వల కూడా విసిరారు. గెలిచిన తరువాత పాన్ ఇండియా లెవల్‌లో కార్మికులకు కష్టాల సినిమా చూపిస్తున్నారు. కొత్తగా వీరు ప్రభుత్వం ఏర్పాటు తరువాత కూడా గవర్నమెంట్ ప్లీడర్ ఆర్టీసి ఉద్యోగుల విలీనంపై ఈ ప్రభుత్వం ప్రకటన చేయబోతోందని 04.03.2024న హైకోర్టుకు విన్నవించటం జరిగింది. కార్మికులను మభ్యపెట్టడంలో దొందూ దొందే అనే విధంగా తయారయింది. దాదాపు సంవత్సరకాలం గడిచిపోయినా విలీనంపై గెజిట్ పబ్లికేషన్ చేయించిన బిఆర్ఎస్ పెద్దాయన అసెంబ్లీకి రాడు. వచ్చినవారు అపాయింటెడ్ డేట్ ప్రకటించరు. కర్ర విరగదు, పాము చావదు అంటే ఇదే. ఎందుకంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 246 షెడ్యూల్ 7లోని కాంకరెంట్ లిస్ట్ ప్రకారం ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు, పారిశ్రామిక వివాదాలను, లేబర్ డిస్‌ప్యూట్స్‌ను లేవనెత్తే హక్కు కార్మికులకు, కార్మిక సంఘాలకుంది. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 27.01.2025న ఆర్టీసి జెఎసిలోని అన్ని యూనియన్లు సమ్మె నోటీసిచ్చాయి. అప్పటికి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రాలేదు. 03.02.2025న ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. లేబర్ డిపార్ట్‌మెంట్ నుండి కన్సిలేషన్ ఆఫీసర్ 10.02.2025న చర్చలకు రావాలంటూ నోటీసులు పంపారు. కాని ఆర్టీసి యాజమాన్యం ఈ చర్చలకు రాలేదు. మరి కోడ్ అమలులో ఉన్నప్పుడు కన్సిలేషన్ ఆఫీసర్ యూనియన్లను చర్చలకు రమ్మని ఎందుకు లేఖ లిచ్చారో,దీనిలో ఆంతర్యం ఏమిటో అని కార్మికులు బుర్ర బద్దలు కొట్టుకుంటున్నారు. చర్చల్లో భాగంగా లేబర్ డిపార్ట్‌మెంటులోని కన్సిలేషన్ ఆఫీసర్ యూనియన్లతో చర్చల సందర్భంగా, కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్నందున ప్రస్తుతం చర్చలు జరపలేమని, సమ్మె నోటీసును అడ్మిట్ చేసుకున్నామని, మోరల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ వ్యవధి ముగిసిన తర్వాత మరొక తేదీన చర్చలకు పిలుస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారు. విచిత్రమేమిటంటే సమ్మె నోటీసు ఇచ్చేనాటికి కోడ్ కూయలేదు. కోడ్ కూసిన తరువాత లేబర్ డిపార్ట్‌మెంట్ చర్చలకు ఎందు కు రమ్మని కూసిందో అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. స మ్మె నోటీసులోని అంశాలను మోరల్ కోడ్ ఆఫ్ కాండక్టు నుంచి మినహాయింపు నిచ్చి సమ్మె నోటీసులోని ఆర్థిక పరమైన అం శాలతో పాటు విధాన నిర్ణయాలను చర్చించేందుకు కన్సిలేషన్ ఆఫీసర్‌కు అవకాశం ఇవ్వాలని ఎలక్షన్ కమిషనర్‌కు లేఖ వ్రాసినా ప్రత్యక్షంగా స్పందన తెలియజేయకుండా మేనేజింగ్ డైరెక్టర్‌కు ఎలక్షన్ కమిషనర్ లేఖ వ్రాయడం కొసమెరుపు. వారానికి 48 గంటలు మాత్రమే పని చేయాలని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్(ILO) తెలియజేస్తోంది. అంతకంటే కార్మికులు ఎక్కువ శ్రమ చేస్తే మితి మీరిన శ్రమ అవుతుందని, దానివల్ల కార్మికుల లైఫ్ స్పాన్ తగ్గిపోతుందని కూడా తెలియజేస్తోంది. కాని ఆర్టీసిలో మాత్రం వెట్టిచాకిరికి కొదవ లేదు. బాండెడ్ లేబర్ యాక్ట్ 1976 రద్దయిపోయినా, మేనేజిమెంట్ కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తోంది. ఇది ఇల్లీగల్, అన్‌జస్టిస్, వయొలేషన్ ఆఫ్ ఎంటిడబ్ల్యు యాక్ట్. ఒకపక్కన కార్మికవర్గమంతా సమ్మెకు సిద్ధమవుతుంటే మరోపక్క మేనేజిమెంట్ కార్మికులను బెదిరించటం నిరంకుశ చర్యే కాకుండా,కార్మిక సమ్మె హక్కును కాలరాయడమే. పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అతిక్రమిస్తున్నందుకు, కార్మికులను భయభ్రాంతులకు గురి చే స్తున్నందుకు, ట్రేడ్ యూనియన్లను అనుమతించనందుకు, రాజ్యాంగాన్ని అతిక్రమిస్తున్నందుకు, కార్మికు ల జీతాల నుండి రికవరీ చేసిన సొమ్మును ఆర్పీఎఫ్ కమిషనర్‌కు పంపనందుకు, కార్మికుల సొమ్మును సిసిఎస్‌కు అందజేయకుండా యాజమాన్యం స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నందుకు ఆర్టీసి మేనేజిమెంట్‌ను ప్రాసిక్యూట్ చేయాలి.

**– ఎస్.బాబు, టిజిఎస్ ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు**

# మరో 'రామన్ ఎఫెక్ట్'కై నవతరం కృషి

ప్రాథమిక పరిశోధన తక్షణ ఆచరణాత్మక అనువర్తనాలు లేదా ప్రభుత్వం లేదా పరిశ్రమ డిమాండ్ల వంటి బాహ్య ఒత్తిళ్ల ద్వారా నడపబడకూడదు అంటూ నిత్య సాధకులైన వారే నా వారసులు అని ప్రకటించారు సి.వి.రామన్. 1930లోనే కేవలం రెండు వందల రూపాయలు విలువ చేసే పరికరాలతో 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొని ఆసియా ఖండంలోనే ఫిజిక్స్ విభాగంలో తొలి నోబెల్ సాధించి, భారతీయ మేధా శక్తిని యావత్ ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా, అవార్డు తీసుకునే సందర్భంగా 'నా దేశానికి స్వాతంత్ర్యం లేదని, నా జాతీయ జెండా ఎగరటం లేదని బాధపడుతూ, తనలోని దేశభక్తిని కొన్ని శతాబ్దాలకు స్ఫూర్తిగా నిలిపిన 'భారతరత్నం' సి.వి.రామన్. వారు రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నది ఫిబ్రవరి 28,1928. దీన్ని పురస్కరించుకుని 1987 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28ని భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించి, దేశవ్యాప్తంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలతో ఘనంగా వేడుకలు నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం కూడా 'Empowering Indian youth for global leadership in science and innovation for VIKSIT Bharat'అనే థీమ్‌తో సైన్స్ దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. పేదలు, సమాజంలోని అట్టడుగు వర్గాల సమస్యలపై శాస్త్రీయ పరిశోధన దృష్టి పెట్టాలన్న మన మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా రామన్ తన యావత్ జీవితాన్ని మనదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి కోసమే త్యాగం చేశారు.రాయల్ సొసైటీ సభ్యుడవు కావాలనుకొంటున్నావా? అని నవ్వులాటగా ఒకరు అన్నప్పుడు, ఎందుకు కాకూడదు అనుకోని, పట్టుదలతో కూడిన తన పరిశోధనా సామర్థ్యంతో 1924లో రాయల్ సొసైటీ సభ్యుడయ్యారు.ప్రతిక్షణం ప్రకృతి అందాలలో శాస్త్రీయ దృక్పథాన్ని వెతికే రామన్ అన్వేషణలో 'ఆకాశం, సముద్రపు నీరు ఎందుకు నీలంగా వున్నాయి' అన్న ప్రశ్నకు జవాబే కాంతి పరిక్షేపణంనకు సంబంధించిన రామన్ ఎఫెక్ట్. 'పారదర్శకంగా వున్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది దాని స్వభావాన్ని మార్చుకుంటుంది. 'లేజర్ కిరణాల రంగప్రవేశంతో రామన్ ఎఫెక్ట్, శాస్త్రవేత్తలకు ఒక బలమైన ఆయుధమైంది. స్పెక్ట్రోస్కోపి అనే విభాగం గొప్పశాస్త్రంగా అధ్యయనం చేయబడుతుంది. నేటికీ రామన్ ఎఫెక్ట్ అనువర్తనాలు ఎన్నో నూతన శాస్త్రీయ ఆవిష్కరణలకు జీవం పోస్తూ, ఆధునిక విజ్ఞానంలో కిరణాలై దూసుకుపోతున్నాయి.1943లో రామన్ సొంతంగా బెంగళూరులో స్థాపించిన 'రామన్



రీసెర్చి ఇన్‌స్టిట్యూట్' నేడు మనదేశ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖగోళశాస్త్రం, ఖగోళ భౌతిక శాస్త్రం, ఆప్టిక్స్,థియరిటికల్ ఫిజిక్స్, రసాయన శాస్త్రం, ఫిజిక్స్ ఇన్ బయాలజీ వంటి ఎన్నో విభాగాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి.మ్యూజిక్ లవర్‌గా వున్న రామన్ పరిశోధనలు ఇప్పటికీ శాస్త్రవేత్తలకు సవాళ్ళే.మన దేశ శాస్త్రీయతతో కూడిన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ,'నా మతం సైన్స్. నేను దాన్నే ఆరాధిస్తాను 'అన్న రామన్‌కు 1954లో భారత ప్రభు త్వం భారతరత్న పురస్కారంతో ఘనంగా గౌరవించింది. మరి 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారత్‌లో మనదేశ పౌరసత్వం నుంచి ఫిజిక్స్‌లో మరో రామన్ ఎఫెక్ట్ రాలేదు. మళ్ళీ మనం నోబెల్ గెలవలేదు.గ్రామాలకు సరైన శాస్త్రీయత, సాంకేతికత అందడం లేదు. మూఢ నమ్మకాల జాడ ఇంకా మనదేశం నుంచి బయటపడలేదు.అరకొర వసతులతో ఎన్నో సమస్యలు వున్నప్పటికీ, ప్రభుత్వాలు పెద్దగా బడ్జెట్ ఇవ్వనప్పటికీ, మన శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణులు కఠోర శ్రమతో కూడిన తమ అంకిత భావంతో చంద్రయాన్, మంగళయాన్ వంటి విజయాలతో ప్రపంచానికి మనమేంటో నిరూపించారు. శాస్త్రవేత్తలకు,మేధావులకు మనదేశంలో సరైన గౌరవం, పరిశోధనా వసతులు లభించక అగ్రదేశాలకు వలస వెళ్ళిపోతున్నారు. విజ్ఞాన శాస్త్రాలను బోధించే అధ్యాపకులు వారి బాధ్యతలను వి శాలమైన దృక్పథంతో చూడగలగాలి. కేవలం శాస్త్రంలోని సిద్ధాంతాలను, ప్రయోగాలను, ప్రక్రియలను బోధించడమే కాకుండా విద్యార్థులను సామాజిక బాధ్యతలను నెరవేర్చి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చే విధంగా తయారు చేయాలి. సైన్స్, సాం కేతికత, సమాజాల మధ్య గల అవినాభావ సంబంధాల గురించి సంక్లిష్టంగా విద్యార్థులు ఆలోచించగలగాలి. విశాల ఆలోచనా విధానం, జాతీయ సమగ్రత, పర్యావరణ స్పృహ, ప్రజాస్వామ్య విలువలు పెంపొందిస్తూ, శాస్త్ర మరియు సాంకేతిక రంగాల్లో మరిన్ని పరిశోధనలను ప్రోత్సహిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు, మానవీయ విలువలను కూడా విద్యార్థుల్లో పెంపొందించే విద్యావిధానం నేడు మనందరికీ చాలా అవసరం.'ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మా ణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే విజ్ఞానం అత్యుత్తమమైన సృజనాత్మక కళారూపం'అంటూ విజ్ఞాన శాస్త్ర సా రాంశం, ప్రయోగశాల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశ్రమ, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్రాన్ని మథించి వేస్తాయన్న సి.వి.రామన్ స్ఫూర్తితో మరో అభినవ 'రామన్ ఎఫెక్ట్‌కు' ప్రపంచం ఆశ్చర్యపోవాలని ఆశిస్తూ, పేదరికం, అసమానతలు లేని భారత నిర్మాణంలో కేవలం సైన్స్ అండ్ టెక్నాలజీలో మన అభివృద్ధి కీలకమన్న మహానుభావుల మాటలను గుర్తు చేస్తూ... జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలతో...

**– అరుణ్ కుమార్**
**9394749536**

## ఢిల్లీ అసెంబ్లీ నుంచి 21 మంది
# ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొత్తగా ఏర్పాటయిన అసెంబ్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ప్రసంగానికి ఆప్ ఎమ్మెల్యేలు పదే పదే పడ్డుపడ్డారు. దీంతో ప్రతిపక్ష నేత అతిశీ సహా 21 మంది ఆప్ శాసనసభ్యులను మూడు రోజుల పాటు సభ నుంచి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు సంబంధించిన ప్రతిపాదనను ఢిల్లీ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) శాఖమంత్రి పర్వేశ్ వర్మ మంగళవారం సభలో ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదించారు. సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేలను 27, 28 తేదీల్లో జరిగే సమావేశాలకు అనుమతించబోరు. కాగా, ఉదయం సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే అతిశీ పాటు ఆప్ శాసనసభ్యులు బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తొలగించడానికి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్‌ను అమానించిందని ఆప్ ఎమ్మెల్యేలు ఆరోపిస్తూ ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే స్పీకర్ విజేందర్ గుప్తా అసహనం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే అధికార, విపక్ష సభ్యులు అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తాయని ఆశించామని, నేటి చర్చ చాల ముఖ్యమైనదని ఆయన చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 22 మంది సభ్యులు ఉండగా, 21 మంది సస్పెన్షన్‌కు గురికాగా, సభకు గైర్హాజరైన ఖాన్‌ను కూడా సస్పెండ్ చేశారు. అనంతరం అసెంబ్లీ కాంప్లెక్స్ లోపల 21 మంది ఆప్ శాసనసభ్యులు నిరసన ప్రదర్శన చేశారు. 'బాబా సాహెబ్‌ను అవమానిస్తే భారత్ సహించదు', 'జై భీమ్' అంటూ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించి బిజెపి తన వాస్తవ రూపాన్ని బయటపెట్టుకుందని, అంబేద్కర్ స్థానాన్ని మోదీ భర్తీ చేస్తారని బిజెపి భావిస్తుందా అని మీడియా సమావేశంలో అతిశీ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సచివాలయం, అసెంబ్లీ ఆవరణలోనూ అంబేద్కర్ చిత్రపటాలను తొలగించారని ఆప్ ఆరోపించింది. స్పీకర్ గుప్తా అసెంబ్లీ సమావేశాలను ఈనెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు. ఆప్ శాసనసభ్యులు సస్పెన్షన్‌కు గురికావడంపై ఢిల్లీ మంత్రి రవీందర్ ఇంద్రజ్ సింగ్ స్పందిస్తూ వారు చేస్తున్నది ఆందోళనకాదని, ఆప్ నేతలు భయపడుతున్నారని విమర్శించారు. రాజీనామా చేయడానికి బదులు అసెంబ్లీలో వారు అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏదే విషయం దాచిపెట్టేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారన్నారు. ఆప్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతి నుంచి దృష్టి మరల్చేందుకు ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని సింగ్ మంత్రివర్గ సహచరుడు ఆశిష్ సూద్ ఆరోపించారు. ఆప్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవినీతిని కప్పిపుచ్చుకుంటుందన్నారు. ఆప్ తప్పు చేసిందనడానికి కాగ్ నివేదికే నిదర్శనమన్నారు.

## 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'
# కమిటీ ముందుకు మాజీ సిజెఐ

### ఇతర న్యాయనిపుణులు కూడా హాజరు



**న్యూఢిల్లీ :** ఏకకాలంలో ఎన్నికల కోసం రెండు బిల్లులను అధ్యయనం చేస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) యు.యు.లలిత్, మాజీ భారత లా కమిషన్ చైర్‌పర్సన్ రీతురాజ్ అవస్థి మంగళవారం హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణపై నిపుణులు, వాటాదారులతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ సంప్రదింపుల నేపథ్యంలో వారు ఈ కమిటీ ముందుకు హాజరయ్యారు. మాజీ సిజెఐ యుయు.లలిత్ కమిటీ ముందు హాజరైన సందర్భంగా దశలవారీగా ఏకకాల ఎన్నికలు నిర్వహించడంపై పలు సూచనలు చేశారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలనే భావన మంచిదేనని, లేకుంటే అదవి సజావుగా అమలు కావడానికి అ నేక అంశాలను ప్రస్తావించాలని మాజీ సిజెఐ లలిత్ కమిటీకి తన అభిప్రాయాన్ని తెలియజేశారు. 'ఒకే దేశంఒకే ఎన్నిక' (ఒ ఎన్ఒఇ) అనే భావనను ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. కాంగ్రెస్ వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ 'ఒకే దేశంఒకే ఎన్నిక' విధానం చట్టసభల పదవీకాలాన్ని బలహీనపరచడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసి ప్రజల హక్కులను హరించి వేస్తుందని ఆరోపించారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. రెండు ఎన్నికల మధ్య ఐదు సంవత్సరాల గ్యాప్ ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తుందా అని బిజెపి భాగస్వామ్యపక్షం ఆశ్చర్యం వ్యక్తం చేసింది, ఉన్నత స్థాయి కోవింద్ కమిటీ కార్యదర్శి ఐఏఎస్ ఆఫీసర్ నితిన్ చంద్ర కూడా జాయింట్ పార్లమెంట్ కమిటీ ముందు హాజరై తన అభిప్రాయాలను తెలియజేశారు. మాజీ భారత లా కమిషన్ చైర్‌పర్సన్ రీత్‌రాజ్ అవస్థి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో జరిగినప్పుడు కలిగే ప్రయోజనాల గురించి లోతుగా మాట్లాడారు.'ఒకే దేశంఒకే ఎన్నిక' విధానం మూలంగా ఎన్నికల నిర్వహణ సందర్భంగా అయ్యే వ్యయం బాగా తగ్గి పొదుపు జరుగుతుందని ఫలితంగా అభివృద్ధి బలోపేతం అవుతుందని తెలిపారు. 2015 పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ మాజీ ఎంపి ఇఎం.సుదర్శన నాచియప్పన్ మాట్లాడుతూ ఏకకాల ఎన్నికల పట్ల సానుకూలం వ్యక్తం చేశారు. ఆయన తన అభిప్రాయాలను కమిటీకి తెలియజేశారు. ఫిబ్రవరి 25న సమావేశం కోసం పార్లమెంటరీ కమిటీ ఎజెండా క్లుప్తంగా జాబితా చేసి న్యాయనిపుణులతో పరస్పర చర్చాగోష్టి నిర్వహించింది. మోదీ ప్రభుత్వం ఒకే దేశంఒకే ఎన్నిక కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోయెంకా నేతృత్వంలో ఒక అత్యున్నత స్థాయి కమిటీని నెలకొల్పింది.'ఒకే దేశంఒకే ఎన్నిక' కోసం మోదీ ప్రభుత్వం గట్టిగా తన స్వరం వినిపిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర మంత్రిమండలి కమిటీ సిఫారసులను ఆమోదించి ప్రభుత్వం రెండు బిల్లులను లోక్‌సభ ముందు ఉంచింది. వీటిలో ఒకటి రాజ్యాంగ సవరణ కోసం రూపొందించిన బిల్లు ఉన్నది.లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా బిజెపి ఎంపి, మాజీ న్యాయ శాఖ మంత్రి పిపి.చౌదరితో 39మంది సభ్యులతో కూడిన జాయింట్ పార్లమెంటరీ కమిటీని నెలకొల్పారు.కాగా పార్లమెంటరీ కమిటీ ఇప్పటివరకూ మంగళవారం నాటి సమావేశం సహా రెండు సమావేశాలను నిర్వహించింది. 'ఒకే దేశంఒకే ఎన్నిక' విధానంపై నిర్దేశించుకున్న ఎజెండాపై ఈ సమావేశాలలో స్టేక్‌హోల్డర్లు, నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది.

## ఉప ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్
# 15 వార్డుల్లో విజయం



**తిరువనంతపురం :** కేరళలో మంగళవారం 30 వార్డులలో స్థానిక సంస్థల ఉప ఎన్నికలు జరిగాయి. అధికార ఎల్‌డిఎఫ్ సిపిఐ(ఎం) నేతృత్వంలోని పాలక ఎల్‌డిఎఫ్ 15 వార్డులను గెలుచుకోగా, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ 12 వార్డులను కైవసం చేసుకుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఇసి) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మిగిలిన మూడు వార్డులను స్వతంత్ర అభ్యర్థులు గెలుచుకున్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ అసలు ఖాతా తెరవలేదు. యుడిఎఫ్ స్థానాలు 10 నుండి 12కి పెరిగాయని, ఎల్‌డిఎఫ్ మూడు స్థానాల్లో ఓడిపోయిందని పేర్కొంది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో విస్తరించి ఉన్న 30 వార్డులకు స్థానిక సంస్థల ఉప ఎన్నికలు జరిగాయి. యుడిఎఫ్ విజయాలను ప్రశంసిస్తూ, రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు వి డి సతీసన్ మాట్లాడుతూ, ఫలితాలు రాష్ట్రంలోని ప్రజలలో బలమైన ప్రభుత్వ వ్యతిరేకతను సూచిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన అన్ని స్థానిక సంస్థల ఉప ఎన్నికలలో యుడిఎఫ్ తన సీట్లను పెంచుకుందని, ఈ విజయాలు ఈ సంవత్సరం చివరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు దానిని బలోపేతం చేస్తాయని సతీసన్ పేర్కొన్నారు.

## ప్రధానిపై కేజ్రీవాల్ అనుచిత వ్యాఖ్యలు
# ఢిల్లీ ప్రజలు తగిన తీర్పిచ్చారు

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వినయ్ కుమార్ సక్సేనా



**న్యూఢిల్లీ :** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి గురించి అనేక అనుచిత ప్రకటనలు చేశారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వినయ్ కుమార్ సక్సేనా అన్నారు. దేశ రాజధానిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఢిల్లీ ప్రజలు తగిన విధంగా స్పందించారని చెప్పారు. 'ప్రధాని గురించి కేజ్రీవాల్ అనేక అనుచిత ప్రకటనలు చేశారనడంలో సందేహం లేదు. ఢిల్లీని గెలవాలంటే ప్రధాని మరో జన్మ తీసుకోవాల్సి ఉంటుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఒక వ్యక్తిని చిన్న చూపు చూస్తున్నారంటే అహంకారం ఎక్కువందని దాని అర్థం. ఢిల్లీ ప్రజలు దానికి తగిన తీర్పునిచ్చారు' అని అసెంబ్లీలో తన ప్రారంభ ప్రసంగం తర్వాత మాజీ ముఖ్యమంత్రిని విమర్శిస్తూ సక్సేనా విలేకరులతో అన్నారు. దశాబ్ద కాలానికి పైగా ఢిల్లీకి నాయకత్వం వహించిన కేజ్రీవాల్, న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటమిని ఎదుర్కొన్నారు. బిజెపికి చెందిన పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ తొలి సమావేశంలో ప్రసంగించిన సక్సేనా, బిజెపి నేతృత్వంలోని పరిపాలన అభివృద్ధిపై దృష్టి సారిస్తుందని, పార్టీ మ్యానిఫెస్టో అయిన విక్షిత్ ఢిల్లీ సంకల్ప్ పాత్రను పాలక చట్రానిగా అనుసరిస్తుందని పునరుద్ఘాటించారు. ఆప్ నాయకురాలు అతిశీని తాత్కాలిక ముఖ్యమంత్రిగా నియమించడంపై సక్సేనా స్పందిస్తూ అవును, ఆప్ గెలిస్తే తాను తిరిగి ముఖ్యమంత్రి అవుతానని కేజ్రీవాల్ స్వయంగా చెప్పారని, వారు అతిశీని తాత్కాలికంగా ముఖ్యమంత్రిగా చేశారనేది నిజమేనన్నారు. అయితే, సుప్రీంకోర్టు ఆయనను ఎటువంటి ఫైళ్లపై సంతకం చేయకుండా లేదా ముఖ్యమంత్రి కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిషేధించిందని గుర్తిచేశారు.

## మాదకద్రవ్యాల మాఫియాపై
# పంజాబ్ బుల్డోజర్ చర్యలు



**ఛండీగఢ్ :** వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఆస్తులు ధ్వంసం చేసేందుకు పలు రాష్ట్రాలు ఉపయోగిస్తున్న బుల్డోజర్ ప్రయోగాన్నే పంజాబ్ కూడా ఉపయోగించింది. మాదకద్రవ్యాల మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకుంటున్న ఆప్ ప్రభుత్వం.. నిందితులపై బుల్డోజర్‌ను ప్రయోగించింది. నిందితులు అక్రమంగా నిర్మించిన ఇళ్లను నేలమట్టం చేయడంతోపాటు వారి వాహనాలనూ స్వాధీనం చేసుకునే పనిలో నిమగ్నమైంది. తాల్వాండీ గ్రామానికి చెందిన సోనూ అనే వ్యక్తి మూడేళ్లుగా ఇందులో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇతడిపై ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. చర్యలకు ఉపక్రమించిన పంజాబ్ పోలీసులు అక్రమంగా నిర్మించిన అతడి ఇంటిని నేలమట్టం చేశారు. లుధియానాకు చెందిన రాహుల్ హన్స్ కూడా డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో ఇటీవల అరెస్టయ్యాడు. ఇతడి విలాసవంతమైన భవంతిని కూడా అధికారులు కూల్చివేశారు. ఈ చర్యలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందిస్తూ.. మాదకద్రవ్యాలను విక్రయించగా వచ్చిన సొమ్ముతోనే ఈ ఇళ్లను నిర్మించినట్లు గుర్తించామన్నారు. వారి వాహనాలను కూడా సీజ్ చేస్తున్నామని చెప్పారు. కేవలం లుధియానా కమిషనరేట్ పరిధిలోనే దాదాపు 78 మంది డ్రగ్స్ పెడ్లర్లను గుర్తించామని, రానున్న రోజుల్లో వారికీ ఇటువంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యరహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం.. ఇటీవల అనేక చర్యలు చేపట్టింది. ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా గతవారం నలుగురు డ్రగ్ స్మగ్లర్లను అరెస్టు చేసిన పోలీసులు.. 5కిలోలకుపైగా హెరాయిన్‌ను పట్టుకున్నారు. మరోవైపు బాధితులకు పునరావాసం కల్పించడంతోపాటు అవసరమైన చోట డీఅడిక్షన్ కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలా ఉంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం చేపట్టిన బుల్డోజర్ చర్యలు గతంలో తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

## 'టి' అంటే ట్రేడ్ తప్ప ట్రంప్ కాదని
# మోదీ చెప్పగలరా?



**న్యూఢిల్లీ :** ప్రపంచవాణిజ్యసంస్థ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్) అనే పదాల్లో ఉన్న 'టి' అనే అక్షరానికి అర్థం ట్రేడ్ (వాణిజ్యం) అనే తప్ప ట్రంప్ కాదన్న విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రియమైన స్నేహితుడికి గుర్తుచేయగలరా? అని కాంగ్రెస్‌పార్టీ ప్రశ్నించింది. ట్రంప్‌ను మంచి స్నేహితుడుగా భావిస్తున్న మోదీ, ట్రంప్ ఎప్పుడూ వ్యాపారమే చేస్తారన్న విషయాన్ని బాగా గుర్తుంచుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ కమ్యూనికేషన్ల ఇన్‌ఛార్జి జైరామ్ రమేశ్ అన్నారు. ''మీరు ఎంత సుంకం వేస్తే మేమూ అంతే సుంకం వసూలు చేస్తాం'' అనే ట్రంప్ విధానం కేవలం వ్యాపారం మాత్రమేనని, మోదీకి ధైర్యం ఉంటే తన మంచి స్నేహితుడైన ట్రంప్ పేరులోని మొదటి 'టి' అక్షరం అంటే అర్థం ''ట్రేడ్ కాదు, ట్రంప్'' అని ఆయనకు తిరిగి గుర్తుచేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంగళవారంనాడు జైరామ్ రమేశ్ ఒక పోస్టింగ్ పెట్టారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ''మాగా''(మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) నినాదాన్ని ఆచరణలోకి తెచ్చేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారు. విదేశాలకు సహాయ నిధులలో కోత విధించారు. భారత్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. నిర్మొహమాటంగా వ్యాపారమే తమలక్ష్యమని ప్రకటిస్తున్నారు. సుంకాలద్వారా అమెరికా ఆదాయం గణనీయంగా పెంచుతామని చెబుతున్నారు. ఈ వాతావరణం మధ్య ట్రంప్‌ను 'గుడ్ ఫ్రెండ్' గా మోదీ భావించడాన్ని జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. ట్రంప్ పేరులో 'టి' అంటే ట్రేడ్ కాదనీ, ట్రంపేనని ఆయన గుర్తుచేయాలని కోరారు.

## టీచర్‌పై పేలుడుకు ప్లాన్ చేసిన విద్యార్థులు

**బిలాస్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని ఒక పాఠశాలలోని వాష్‌రూమ్‌లో జరిగిన పేలుడుపై దర్యాప్తులో ముగ్గురు బాలికలతో సహా ఐదుగురు విద్యార్థులు ఒక మహిళా టీచర్‌ని లక్ష్యంగా చేసుకుని సోడియం లోహాన్ని నాటడం ద్వారా పేలుడుకు పాల్పడినట్లు వెల్లడైందని పోలీసులు మంగళవారం తెలిపారు. ఫిబ్రవరి 21న బిలాస్‌పూర్ నగరంలోని మంగ్లా ప్రాంతంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలోని వాష్‌రూమ్‌లో జరిగిన పేలుడులో విద్యార్థిని గాయపడింది. సిసిటివి ఫుటేజీలను క్షుణ్ణం గా పరిశీలించి, ఫిబ్రవరి 23న పాల్గొన్న ఐదుగురు విద్యార్థులలో న లుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిర్బంధించబడిన నలుగురు పిల్లలను, 8వ తరగతి విద్యార్థులను జువైనల్ కోర్టులో హాజరుపరిచారు, వారిని జువైనల్ హోంకు పంపినట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు. ఈ ఐదుగురు విద్యార్థులు పాఠశాలలోని ఒక మహిళా ఉపాధ్యాయురాలిని లక్ష్యంగా చేసుకుని పేలుడుకు ప్లాన్ చేశారని, ఆమెతో వారు ఏదో కారణం చేత కలత చెందారని ఆయన అన్నారు. నీటితో సోడియం మెటల్ ఎలా పేలుడుకు కారణమవుతుందో వారు ఆన్‌లైన్ వీడియోను చూశారని ఆయన అన్నారు. ఒక విద్యార్థిని తన బంధువు ఐడీని ఉపయోగించి ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సోడియం మెటల్‌ను కొనుగోలు చేసింది. వారు సోడియం మెటల్‌ను వాష్‌రూమ్‌లోని సిస్టర్న్ అవుట్‌లెట్‌లో ఉంచారని పోలీసు అధికారి తెలిపారు. అయితే తరగతి విద్యార్థిని ఫ్లష్‌ను ఉపయోగించడంతో నుకోకుండా పేలుడు సంభవించి ఆమెకు గాయాలయ్యాయి' అని ఆయన అన్నారు. ఈ విషయంపై మరింత దర్యాప్తు జరుగుతోందని ఆయన తెలిపారు

# మరో భాషా యుద్ధానికి సిద్ధం

### లోక్‌సభ డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి మార్చి 5న అఖిలపక్ష సమావేశం



**చెన్నై :** హిందీ భాషా వివాదం మధ్య తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం 'మరో భాషా యుద్ధానికి' సిద్ధంగా ఉందన్నారు. సెక్రటేరియట్‌లో జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, లోక్‌సభ డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జనాభా నియంత్రణకు దారితీసిన కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని రాష్ట్రం విజయవంతంగా అమలు చేసినందున తమిళనాడు 8 స్థానాలను కోల్పోయే 'ముప్పు'ను ఎదుర్కొంటోందన్నారు. భారత ఎన్నికల కమిషన్‌లో నమోదైన రాజకీయ పార్టీలను అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానిస్తామని, రాజకీయ విభేదాలను అధిగమించి అందరూ ఐక్యం కావాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) నేపథ్యంలో ఎన్‌డిఏ నేతృత్వంలోని కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య వివాదానికి దారితీసిన త్రిభాషా విధానాన్ని ఈ సమావేశంలో చర్చిస్తారా అని అడిగిన ప్రశ్నకు, ఎన్ఇపి, కేంద్ర నిధులు, నీట్ వంటి అంశాలపై పార్లమెంటులో స్వరం వినిపించడానికి తగినంత సంఖ్యలో ఎంపిలు అవసరమని స్టాలిన్ అన్నారు. డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కత్తి వేలాడుతోందన్నారు. రాష్ట్రం అన్ని అభివృద్ధి సూచికలలో ముందంజలో ఉంది, కానీ డీలిమిటేషన్ తర్వాత లోక్‌సభ సీట్లను కోల్పోయే ముప్పు ఎదుర్కొందన్నారు. ఎందుకంటే ఈ ప్రక్రియ రాష్ట్ర జనాభా ఆధారంగా ఉంటుందని చెప్పారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమం ద్వారా తమిళనాడు జనాభా నియంత్రణలో విజయం సాధించిందని, జనాభా తక్కువగా ఉన్నందున, లోక్‌సభ సీట్లను తగ్గించే పరిస్థితి ఉందని చెప్పారు. తాము 8 సీట్లను కోల్పోబోతున్నామని, ఫలితంగా మనకు 39 (ప్రస్తుత సంఖ్య) కాకుండా 31 మంది ఎంపిలు మాత్రమే ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. 'పార్లమెంటులో తమ రాష్ట్ర ప్రాతినిధ్యం తగ్గుతుంది. తమిళనాడు స్వరం అణచివేయబడుతోంది. ఇది తమిళనాడు హక్కులకు సంబంధించిన విషయం. నాయకులు, రాజకీయ పార్టీలు సంయుక్తంగా ఈ అంశంపై పార్టీలకు అతీతంగా మాట్లాడాలని స్టాలిన్ సూచించారు. హిందీ భాష అమలు ఆరోపణల నేపథ్యంలో కేంద్రం మరో భాషా యుద్ధానికి విత్తనాలు నాటుతుందా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ, 'అవును, కచ్చితంగా అని స్పష్టం చేశారు. తాము దానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అధికార డిఎంకె పార్టీ త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తుందని, తమిళనాడు తమిళం, ఇంగ్లీషు భాషలతో సంతృప్తి చెందిందని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం హిందీని రుద్దుతోందని స్టాలిన్ ఆరోపించారు. ఈ ఆరోపణను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కాగా, తన ఎక్స్ పేజీలో అఖిలపక్ష సమావేశ ఆహ్వాన ప్రతికను స్టాలిన్ అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర నిధుల కేటాయింపుతో సహా రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కూడా అందులో పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులలో, తమిళనాడులో లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గడం రాష్ట్రాన్ని మరింత ప్రభావితం చేస్తుంది. తమిళనాడు ప్రయోజనాల కోసం ఐక్యతను ప్రదర్శించడం అవసరం. అందువల్ల, అఖిలపక్ష సమావేశం అవసరమని సిఎం అన్నారు.



## పాక్ యుద్ధవిమానాల నిర్వహణకు ట్రంప్ నిధులా?

### విదేశీ విధాన ప్రాధాన్యతలు మార్చండి:కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ కొనుగోలు చేసిన ఎఫ్–16 యుద్ధ విమానాల నిర్వహణకు అమెరికా ప్రభుత్వం 397 మిలియన్ డాలర్లు కేటాయించినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మోదీ ప్రభుత్వ దౌత్యవ్యూహాన్ని ప్రశ్నించింది. భారతజాతీయ ప్రయోజనాల రీత్యా అమెరికాపట్ల అనుసరిస్తున్న విదేశాంగ విధాన ప్రాధాన్యతలను పునఃపరిశీలించాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ మీడియా–ప్రచార విభాగం అధిపతి పవన్‌ఖేరా మంగళవారంనాడు ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెట్టారు. ఎఫ్–16 విమానాల నిర్వహణ నిమిత్తం పాకిస్థాన్‌కు భారీ మొత్తాన్ని కేటాయించినట్లు వార్తలు వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుండి వెంటనే ఎలాంటి ప్రతిస్పందనా రాలేదనీ, పట్టించుకోలేదని విమర్శించారు. ఈ విధమైన నిధుల కేటాయింపులు మోదీ ప్రభుత్వ దౌత్యసామర్థ్యానికి సంబంధించిన అత్యంత కీలకమైన ప్రశ్నలు ముందుకు వస్తున్నాయని అన్నారు. 2022లో జో బైడెన్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా పాకిస్థాన్‌కు ఇదే అవసరం కోసం 450 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించిన విషయాన్ని ట్రంప్ వైఖరి స్ఫురణకు తెస్తోందన్నారు. దీనినిబట్టి చూస్తే పాకిస్థాన్ రక్షణ,సైనిక అవసరాలకు అమెరికా మద్దతు ఇస్తూ, దానిని పెంచిపోషిస్తోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోందని పవన్‌ఖేరా అన్నారు. ఇటువంటి చర్యలతో భారత భద్రతా ప్రయోజనాలు రాజీపడే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ నాయకత్వాన యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉండగా, భారత్, అమెరికాలమధ్య వ్యూహాత్మక, రక్షణ సహకారం ప్రముఖంగా పలు విభాగాలపై ఆధారపడి కొనసాగిందని గుర్తుచేశారు. ఇందులో సైన్యం ఆధునీకరణ, టెక్నాలజీ బదిలీ, అణుశక్తి, ఉగ్రవాదాన్ని ప్రతిఘటించడంవంటి అనేక అంశాలు కూడా ఇమిడి ఉన్నాయన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దౌత్య,వ్యూహాత్మక చొరవలు తీసుకుని అమెరికాతో సంబంధాలను లోతుగా విస్తరించామని, భారత రక్షణ సామర్థ్యాన్ని, ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రభావాన్ని బలోపేతం చేశామని అన్నారు. గతకాలాన్ని పరిశీలిస్తే విదేశాంగవిధానంలో కాంగ్రెస్‌పార్టీ అలీన విధానాన్ని ప్రోత్సహించిందనీ, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని అనుసరించిందని, సమతుల్యం పాటించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికంటే గొప్ప అనిపించుకుందని పవన్ ఖేరా చెప్పారు. ఇంకా గమనిస్తే ఇటీవల మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఎఫ్–35 ఫైటర్ జెట్స్ సేకరించే ప్రతిపాదనకు అంగీకరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అత్యంత ఖరీదైన యుద్ధవిమానాలను భారత్ సేకరించడంపై విమర్శలు వస్తున్నాయని, వాటిని నిర్వహించడంలో సవాళ్ళు ఎదురై తలకుమించినభారంగా మారుతుందని అన్నారు. ఎలాన్‌మస్క్ వీటి సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తుచేశారు. దీనిబదులు రష్యా ఇవ్వజూపన ఎస్‌యు–57 జెట్స్ సామర్థ్యంగల ఒక మంచి ప్రత్యామ్నాయంగా పనికొస్తాయని అన్నారు. అదేసమయంలో దేశీయంగా కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ఆసక్తి చూపడంలేదని విమర్శించారు. దేశంలో రైతులకు మౌలిక ఆదాయ మద్దతు ఇవ్వడానికి ఎంఎస్‌పి చట్టబద్ధత విషయంలో దేశీయ విధానాలలో కేంద్రం ఏవైనా మార్పులు చేస్తోందా? అని ప్రశ్నించారు. అమెరికా నుండి చౌకరకం వ్యవసాయ దిగుమతులను కుప్పలుతెప్పలుగా తెచ్చి పడేయకుండా నివారించడానికి ఎలాంటి హామీని కేంద్రం ఇస్తోందని ప్రశ్నించారు. చిన్న,సూక్ష్మ,మధ్యతరహా రంగాన్ని రక్షించడానికి, వాటి ఉత్పత్తుల ఎగుమతులు ఖరీదుగా మారకుండా చూసేందుకు, విదేశీ ఉత్పత్తుల పోటీ నుండి తట్టుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి రక్షణ ప్రణాళిక, చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. అమెరికా ప్రతిపాదించిన పరస్పర టారిఫ్‌ల విధానం వల్ల భారత స్థూల జాతీయోత్పత్తిపై ఎలాంటి ప్రభావం పడుతుందని ప్రశ్నించారు.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 833 OF 2024
Between:-
M/s. Mookambika Chit Funds Pvt Ltd., Warangal-Branch Rep. By it's Accounts Officer,
........Disputant
VERSUS
P.JAYALALITHA & OTHERS
....Opponents
3. Sri. Dandu Ravinder, S/o, Keshaiah, Age: 58 Yrs, Occu: Teacher ZPHS Laknepally R/o: H.No:2-74, Ladella, Athmakur, Warangal.
4. Sri.Jillella Babu Manohar, S/o Malagam, Age:58 Yrs, Occu: Teacher PS Thimmampet, R/o: H.No:Laxmi Towen Ship Deshaipet, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same. The above dispute is posted on **07.03.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 am** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 835 OF 2024
Between:-
M/s. Mookambika Chit Funds Pvt Ltd., Warangal- Branch, Rep. By it's Accounts Officer,
........Disputant
VERSUS
A.KAMALAKAR & OTHERS
.....Opponents
3. Sri Adika Ranjith kumar, S/o, Sudhakar Rao, Age: 44 Yrs, Occu: Business, R/o: H.No: 10-2-195. Govindarajula Temple, Giramjipet, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same. The above dispute is posted on **07.03.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 am** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL
ABR. NO. 832 OF 2024
Between:-
M/s. Mookambika Chit Funds Pvt Ltd., Warangal- Branch, Rep. By it's Accounts Officer,
....Disputant
VERSUS
M.THIRUMALA & OTHERS
......Opponents
2. Smt. Pudota Sravanthi, D/o W/o. Maraiah, Age: 36 Yrs, Occu: Staff Nurses-MGM Hospital Warangal, R/o: H.No: 1-79. Mariyapuram, Geesukonda, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on **07.03.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 am** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL
ABR. NO. 834 OF 2024
Between:-
M/s. Mookambika Chit Funds Pvt Ltd., Warangal- Branch, Rep. By it's Accounts Officer,
....Disputant
VERSUS
G.BHANUMURTHY & OTHERS
......Opponents
2. Sri. Bolla Sudhakar, S/o Saralah Age: 58 Yrs, Occu: Teacher ZPHS Akimpally. R/o: H.No: 4-50/1,LIC Colony, Gopalpur, Hanmakonda.
3. Sri Majoju Ramesh kumar S/o, Venkat Narayana, Age: 55 Yrs, Occu: Teacher UPS Komatipally Thanda Rio:H.No:2-12-332, Vidyaranyapuri, Hanamkonda.
4. Smt. Sada Aruna, Dio Kumaramallu, Age: 57 Yrs. Occu: Teacher PS Hybothpally, R/o: H.No: 4-50/1, LIC Colony, Gopalpur, Hanamkonda.
5. Sri. Syed Imitiyazuddin Qureshi S/o Syed Qureshi Age: 52 Yrs, Occu. Sr Asst TSNPDCL, R/o: H.No: 6-1-209/1 FF 5 Royal Towers, Jayaprakeshnagar, Kancharakunta, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same. The above dispute is posted on **07.03.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 am** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte
CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL

## విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/యాదాద్రి : విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నందు ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, రాబోవు 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100 శాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారి సత్యనారాయణ, వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, సాంఘిక సంక్షేమ అధికారి వసంతకుమారి, జేఏసీ చైర్మన్ ఎం.ఉపేందర్ రెడ్డి, ఏఎస్‌డబ్లూఓ తారాబాయి, ఇంపాక్ట్ మోటివేషనల్ టీం, హెచ్‌డబ్లూఓ ప్రెసిడెంట్ ఇమాన్యూల్, సెక్రెటరీ శైలజ, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## గోపాల్‌రెడ్డి గెలుపు ఉపాధ్యాయులకు మలుపు

ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపు




ప్రజాపక్షం/ నల్లగొండ: గత నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం క్రియాశీలకంగా పని చేస్తున్నా పొన్నాల గోపాల్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జన సమితి తరపున వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పన్నాల గోపాల్ రెడ్డి కి పూర్తి మద్దతు తెలియజేస్తున్నానీ ఆయన పేర్కొన్నారు. గోపాల్ రెడ్డి ని గెలిపిస్తే టీచర్ల సమస్యలను చాలా బలంగా లేవనెత్తి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తారని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకంగా దావతులు, మందు, మార్బలం ఓట్లు అమ్మడం కొనడం లాంటి విధానాలకు వ్యతిరేకంగా ,జాతి నిర్మాతలైన ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచడం మధ్య జరుగుతున్న ఎన్నికల పోటీ లో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వారిని ఎన్నుకోవాలని కోరుతున్నామని అన్నారు. అందుకు నేను సరి అయిన అభ్యర్థిగా భావిస్తే నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు సద్వినియోగం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: స్టార్ ఆసుపత్రి హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, స్టార్ ఆసుపత్రి హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్పోరేట్ ఆసుపత్రి వారు మన వద్దకే వచ్చి క్యాన్సర్, మెదడు, గుండె సంబంధిత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులను అందచేస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కంచర్ల అనంతరెడ్డి, వైద్యులు నవీన్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, అనిత, ప్రవీణ్, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పటిష్ట బందోబస్తు : ఎస్‌పి

ప్రజాపక్షం/సూర్యాపేట: నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేపు(గురువారం) జరిగే ఎన్నికలకు జిల్లాలోని 23 మండల కేంద్రాల్లో 23 పోలీంగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 300 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా 163 బిఎన్ఎస్ఎస్ (144) సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఓటర్లు కానివారు పోలీంగ్ కేంద్రాల వద్దకు అనుమతి లేదన్నారు. పోలీంగ్ కేంద్రం వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయన్నారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహిస్తామని చెప్పారు. అనుమతులు లేకుండా ఇతరులు పోలింగ్ బూత్‌లోకి వెళ్లరాదన్నారు. జిల్లాలో 7 రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉండేటట్లు ఆదేశాలు జారీ చేశామన్నారు. 23 స్ట్రైకింగ్ ఫోర్స్, 8 ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు.

## ఓటర్లకు 27న ప్రత్యేక సాధారణ సెలవు

ప్రజాపక్షం/ నల్లగొండ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 27 న జరగనున్న వరంగల్ ఖమ్మంనల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగి ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను, 27న ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో రిజిస్టర్డ్ ఓటర్లకు ఇది వర్తిస్తుందని, వారు ఓటు వేసేందుకు గాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ రోజు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగించే ప్రభుత్వ పాఠశాలలు ,కార్యాలయాలకు 27 న స్థానిక సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ,అలాగే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వారి వారి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆమె కోరారు.

# ప్రభుత్వ వైద్యులపై దురుసుగా ప్రవర్తిస్తే కేసులు

కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్‌పి శరత్ చంద్ర పవార్‌తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మాత, శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాల తనిఖీ



ప్రజాపక్షం/ నల్లగొండ ప్రతినిధి : పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కొన్ని కేసుల విషయంలో రోగులు, వారి సహాయకులు డాక్టర్లను, సిబ్బందిని పరుష పద జాలంతో దూషించడం వంటి సంఘటనలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా కాకుండా డాక్టర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆమె కోరారు.గతంతో పోలిస్తే నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు.మంగళవారం ఆమె జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాత, శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ,అంతేకాక సమర్థవంతులైన డాక్టర్లు ఉన్నారని, 24 గంటలు కాకుండా 48 గంటలు నిరంతరం పనిచేసేందుకు ఇక్కడ డాక్టర్లు సంసిద్ధులుగా ఉన్నారని అన్నారు. అంతేకాక ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని, సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, రేడియాలజిస్ట్ ను కూడా డిప్యూటేషన్‌పై తీసుకోవడం జరిగిందని, హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత మంది సిబ్బంది ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు.ఎవరూ చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, విషయాన్ని అతి సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. గడిచిన ఆరు నెలల నుండి ఆసుపత్రిలో చాలా మార్పులు వచ్చాయని, అందువలన ప్రజలు సంఘ వ్యతిరేక శక్తుల ప్రోత్సాహంతో ఎలాంటి దురుసు ప్రవర్తనకు పాల్పడకుండా, డాక్టర్లకు ,సిబ్బందికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కొంతమంది కావాలని డాక్టర్లను, సిబ్బందిని వేదిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేయవద్దని ఆయన కోరారు. దేవరకొండలో సైతం ఇలాంటి సంఘటన జరిగిన సందర్భంగా కేసులు నమోదు చేయడం జరిగిందని, నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కావాలని రెచ్చగొట్టి దాడులు చేసే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం, అలాగే ప్రభుత్వ సంస్థల్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనల ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్రు నాయక్, జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటిండెంట్ అరుణశ్రీ ,డాక్టర్లు ఉన్నారు.

## ముగ్గురు అధికారులు సస్పెన్షన్

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (మఠంపల్లి): ఓటర్ జాబితాలో అవకతవకలకు పాల్పడిన ఎంపీడీఓ,ఎంపీఓ,కార్యదర్శులు సస్పెండ్‌కు గురయిన సంఘటన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగింది. వివరాలలోకి వెళితే సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామపంచాయతీగా గతంలోనే ఉండగా,ప్రస్తుతం నూతన పంచాయతీగా ఏర్పాడిన కింది తండా ఓటర్ తుది జాబితాలో ఎంపీడీఓ,ఎంపీఓ,కార్యదర్శి అవకతవకలకు పాల్పడినట్లు ఆలస్యంగా తెలిసింది. అప్పటి మఠంపల్లి ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి సైదులులను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సస్పెండ్ చేశారు. డ్రాఫ్ట్ జాబితా సక్రమంగా ఉన్నప్పటికీ తుది జాబితాలో కొంత మేర అవకతవకలు జరిగినట్లు విచారణలో తెలవడంతోనే సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

## గ్రోమోర్ ఎరువుల దుకాణం మూసివేత

ప్రజాపక్షం ఎఫెక్ట్

ప్రజాపక్షం/మోతె: మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణందారులు యూరియాను అధిక ధరలకు విక్రయించడంతో పాటు రైతులకు అవసరం లేకున్న బలవంతంగా గుళికలు, ఇతర పిచికారి మందులను అంటకడుతుండడంతో 'ప్రజాపక్షం' మంగళవారం రైతులను దోచుకుంటున్న మన గ్రోమోర్ అంటూ రాసిన వార్త కథానికి మండల వ్యవసాయ అధికారి అరుణ స్పందించారు. ఏడిఏ ఎల్లయ్య ఆదేశాలతో ఆమె ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. యూరియాను అధిక ధరకు విక్రయించడంతో పాటు రైతులకు గుళికలు, పిచికారి మందులను అంటగడితే లైసెన్స్ రద్దు చేస్తామంటూ హెచ్చరించారు. దీంతో దుకాణదారులు ధరలను తగ్గించి రైతులకు యూరియాను అందజేశారు. ప్రజాపక్షం వార్త కథనంతో యాజమాన్యం దిగిరావడంతో రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


రైతులను దోచుకుంటున్న మనగ్రోమోర్
యూరియా బస్తాపై రూ. 50 అదనంగా వసూళ్లు
ఇదేమని ప్రశ్నిస్తే గుళికలు, పిచికారి మందులు తీసుకోవాలంటూ తిరకాసు
ప్రజాపక్షం
epaper.prajapaksham.in
Nalgonda - Suryapet - Page 1 - 25 Feb 2025




## గీత వృత్తి రక్షణకు ఉద్యమిద్దాం

గీత పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బు వీరస్వామి

ప్రజాపక్షం/మునుగోడు: గీతవృత్తి రక్షణకై ప్రతి గీత కార్మికుడు ఉద్యమించాలని గీత పని వారాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గీత పనివారాల సంఘం మునుగోడు నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గీత వృత్తికి సమగ్ర చట్టం చేసి గీత వృత్తి సంక్షేమానికి 1000 కోట్ల నిధిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్కిల్ యూనివర్సిటీలో గీత వృత్తికి సంబంధించిన శిక్షణను కల్పించాలి అని అర్హులైన గీత కార్మికులకు వృత్తి పింఛన్ వెంటనే మంజూరు చేసి ప్రభుత్వ భూమి ఉన్నచోట ప్రతి సొసైటీకి ఈత చెట్ల వనం పెంపకానికి భూమి ఇవ్వాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ చనిపోయిన గీతా కార్మికుల పింఛన్‌ను వారి భార్యల పేరు మీద వితంతు పింఛనుగా మార్చాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలలో తాటి,ఈత,ఖర్జూర చెట్లను పెంచాలని అన్నారు.చెట్లు ఎక్కిగీతా కార్మికులకు అందరికీ కాటమయ్య కిట్లను మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురిగి చలపతి, జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన లాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,, గంటా నాగేష్ ,మాధవుని మల్లేష్, ఈదులకంటి కైలాస్ , నాతి నరసింహ, మాధగోని మల్లయ్య, ఏ నరసింహ, బి యాదయ్య, జి గాలయ్య పాలకూరి యాదయ్య, గోపగోని సైదులు, కట్కూరి లింగస్వామి, కే శేఖర్, కే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 80 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత

డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వెల్లడి




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న రేషన్ డీలర్ల ముఠాను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయపురి టౌన్ పోలీసులు నాగార్జునసాగర్ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా చింతల పాలెం వైపు నుంచి ఒక ఐచర్ వాహనం అనుమానస్పదంగా వస్తుండగా వాహనాన్ని పోలీసులు ఆపే క్రమంలో అందులో నుంచి ఒక వ్యక్తి దూకి పారిపోగా మిగిలిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు వనమాల నరసింహ్, సపావత్ విజయ్‌లు రేషన్ షాపుల ద్వారా వచ్చే కమీషన్ సరిపోకపోవడంతో పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టించి దళారులకు అమ్ముకుంటే అధిక మొత్తంలో డబ్బు వస్తుందని భావించారు. ఈ క్రమంలో నాయకుని తండాకు చెందిన దేవుజానాయక్ అనే రేషన్ డీలర్ చింతలపాలెం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తుల ద్వారా ఆంధ్రాకు చెందిన బియ్యం వ్యాపారులు తిరవాయిపాటి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లుతో మాట్లాడుకుని గత కొంతకాలంగా పీడీఎస్ బియ్యం కొని వీరికి విక్రయిస్తున్నారు. అదే క్రమంలో సోమవారం ఆంధ్రా నుంచి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఇద్దరు కలిసి ఐచర్ వాహనం తీసుకుని వచ్చి దేవుజా నాయక్, నాగరాజులను కలిసి చిల్పారం రేషన్ డీలర్ నరసింహ్ దగ్గరకు వెళ్లి 50బస్తాల రేషన్ బియ్యం, గరికెనట్‌తండా డీలర్ సపావత్ విజయ్ దగ్గర 30 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని లోడింగ్ చేసుకోని ఆంధ్రాకు వెళ్తుండగా బార్డర్‌లో విజయపురి పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వాహనంలో ఉన్న నర్సారావుపేటకు చెందిన డ్రైవర్ బ్రహ్మంరాజు, దుర్గికి చెందిన వెంకటేశ్వర్లు, చిల్కాపురంకు చెందిన రేషన్‌డీలర్ నరసింహాలను అదుపులోకి తీసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల కేసులు అన్నికోణాల్లో దర్యాప్తు



ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల కేసులను అన్నికోణాల్లో దర్యాప్తు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఎస్పై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ట్రెస్పాస్ కేసులలో శాంతిభద్రత సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## 'ఉపాధి' పనులు పారదర్శకంగా చేపట్టాలి

కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశం



ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి : ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇటిక్యాల ఎంపిడిఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్ఆర్ఈజిఎస్ నిధులను సద్వినియోగం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎస్టిమేషన్ విధానం,పనుల అమలు,చెల్లింపు వివరాలు పరిశీలించారు. మొక్కల పెంపకంతో పాటు వ్యవసాయ అనుబంధ పనులకు 60 శాతం నిధులు కేటాయించాలన్నారు. భూగర్భ జల అభివృద్ధికి ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,తహశీల్దార్ భద్రప్ప,ఎంపిడివో అజార్ మొహిముద్దీన్,ఏపివో శివజ్యోతి,టిఏలు కృష్ణ,లావణ్య,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు నైపుణ్యాభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వృత్తి నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు శిక్షణనిచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.యువతకు ఆసక్తి గల రంగాలను గుర్తించి,ఆ రంగాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రారంభం కాని కందుల సిసి కేంద్రాలు...

వెంటనే ఏర్పాటు చేయాలి : దేప సుదర్శన్‌రెడ్డి




ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు ఈ ఏడాది కందులను పండించి మార్కెట్ కేంద్రాలలోని సిసికి అందించడానికి సిద్ధంగా ఉన్నప్పటికి వ్యవసాయ మార్కెట్ అధికారులు సిసి కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అని సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కందులను పండించి ఇళ్ళలో నిల్వ ఉంచినారని వెంటనే సిసి కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పండించిన కందులను సిసి కేంద్రాలకు తీసుకురావడానికి రైతులు సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మార్కెటింగ్ వ్యవసాయ శాఖ గత సంవత్సరం మల్లేపల్లిలో ఏర్పాటు చేసిందని ఇప్పటివరకు కందులు పండించిన రైతులు సిసి కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. వెంటనే సిసి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సన్నాలు పండిస్తే బోనస్ రూ. 500 ఇస్తామని స్వయంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు సన్న వడ్లను పండించి రెండు మూడు నెలలు కావస్తున్న మార్కెట్ యార్డుల్లో పండించిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసినప్పటికి రైతుల ఖాతాల్లో జమకాలేదని, ప్రభుత్వం ఇచ్చిన మాటను రైతులకు నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. లేని పక్షంలో వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబైన శైవక్షేత్రాలు



ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: మహాశివరాత్రి వేడుకలకు జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేవాలయాలను అలంకరించారు. భక్తుల తాకిడికి అనుగుణంగా దేవాలయాల నిర్వహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలు, పాత శివాలయం, శ్రీ అన్నపూర్ణ సహిత రామలింగేశ్వరస్వామి, విద్యానగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం, పెన్‌పహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారం శివాలయం, మేళ్ళచెరువు మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవస్థానాలతో పాటు సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్ నియోజకవర్గాల పరిధిలోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. శివపార్వతుల కళ్యాణం కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆయా దేవాలయాల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. మేరేళ్ళచెరువులో జరిగే జాతరకు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్నారు. ఈ జాతరలో ప్రభలు, ఎడ్లపందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రాత్రి సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. దీనికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్నారు.

## ఎస్ఇని కలిసిన ఎమ్మెల్యే విజయుడు



ప్రజాపక్షం/ఎర్రవల్లి: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ద్వారకానాథ్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే విజయుడు రెండు రోజుల పాటు కేసీ కెనాల్‌కు నీటిని నిలుపుదల చేసి తుమ్మిళ్ల లిఫ్ట్‌కు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే టీబీ డ్యాం నుండి వస్తున్న 1000 క్యూసెక్కుల నీరు నేరుగా కేసు కెనాల్‌కు వెళ్తున్నాయని ఎమ్మెల్యే ఆవేదన తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్ కు నీరు అందకపోవడంతో ఆర్డీస్ ఆయకట్టు కింద పంటలు ఎండిపోతున్నాయని ఎస్ఈ కి ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే కోరికను మన్నించి సానుకూలంగా స్పందించిన ఎస్ఈ సోమవారం 250 క్యూసెక్కులు కేసీ కెనాల్‌కు తగ్గించి నీటిని విడుదల చేస్తున్నామని ప్రకటించిన ఎస్ఈ రెండు రోజుల పాటు మంగళ, బుధవారాలు కేసీ కెనాల్‌కు నీటిని నిలిపివేసి సహకరిస్తామని హామీ ఇచ్చిన ఎస్ఈ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే విజయుడు పుల్లూరు నాగేశ్వర్‌రెడ్డి, వావిలాల రంగారెడ్డి ఉన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తే ఊరుకోం

పారిశుద్ధ్య కార్మికులు దేశానికి మూలం

రూ.19500 వేతనం అమలు చేయాలి:సాబీర్‌పాషా




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:**మంగళవారం కొత్తగూడెంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మికుల ద్వితీయ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో పనిచేసే కార్మికులకు కనీస వేతన భత్యం రూ.19500 ఇవ్వాలని అన్నారు. సిబ్బంది కొరత చాలా ఉందన్నారు. చనిపోయిన కార్మికులకు ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఎక్స్రేషయ వారి కుటుంబ సభ్యులకు అందించాలన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం పట్టణంలో కార్మికుల ఆరోగ్య భద్రత కొరకు ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి మునిసిపాలిటీ కార్మికుల శ్రేయస్సు కొరకు ఏఐటియుసి అనేక పోరాటాలు కార్మిక ఉద్యమాలను చేసిందని అన్నారు. ఎన్ని ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన మున్సిపల్ కార్మికుల పట్ల వివక్షత చూపుతూనే ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్మికులకు రావలసిన కార్మిక హక్కులను కాలరాస్తున్న తరుణంలో ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి హక్కుల కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించిందని తెలియజేశారు. మునిసిపల్ అధికారులు కార్మికులపై అధిక పని భారాన్ని మోపుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ శ్రమను దోచుకుంటు న్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి గెద్దాడ నగేష్,మున్సిపల్ కౌన్సిలర్లు యూసుఫ్, బోయిన విజయ్, భూక్య శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఏఐకెఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, సిపిఐ నాయకులు పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, నేరల రమేష్, పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, మున్సిపల్ కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇచ్చిన లక్ష్యాలు పూర్తి చేయాలి

డిఎంఅండ్‌హెచ్‌వో కళావతి బాయి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా అందిస్తూ వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్యధికారులు, ఫార్మాసిస్టులు , ఆరోగ్య సిబ్బందికి ఈ విన్, యు విన్ యాప్‌ల అప్‌డేట్‌పై, సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విన్, యు విన్ యాప్‌లకు సంబంధించి ఫార్మాసిస్టు, ఏఎన్‌ఎంలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ వ్యాధి నిరోధక టీకాలను అందించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఎస్ఎంవోను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. అసంక్రమణ వ్యాధుల నియంత్రణ, మాతా శిశు సంక్షేమం, లెప్రసీ నివారణ కార్యక్రమం, ఇచ్చిన లక్ష్యాలను మార్చి నెలాఖరు వరకు సాధించాలన్నారు. అనంతరం రాష్ట్ర అధికారిణి డాక్టర్ జ్యోత్స్న, ఎస్ఎంవో డాక్టర్ మురారి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు, పివోలు చందునాయక్, రామారావు, వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఆవిష్కరణలకు సృజనాత్మకతే ఆధారం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వినూత్న ఆవిష్కరణలు సృజనాత్మకతతోనే రూపుదిద్దుకుంటాయని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2025ను ముఖ్య అతిథి ఇన్నోవె సెంట్రిక్ డైరెక్టర్ రాజశేఖర్, ఛైర్మన్ గుండాల కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఎక్స్‌పో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసిందన్నారు. ఒక మంచి ఆలోచనకు ప్రాజెక్టు రూపం అందించేందుకు ఉన్న దశలను వివరించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతకు కావాల్సిన సహాయ సహకారాలను అందించడంలో తమ కళాశాల ముందుంటుందన్నారు. తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తిని నింపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాలలో ఇన్నోవేషన్, ఇంక్యూబేషన్ సెల్ నిరంతరం విద్యార్థులతో మమేకమవుతుందన్నారు. వారి ఆలోచనలకు పదును పెట్టి ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతున్నామని ఆమె తెలిపారు. ఇటువంటి ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తాయని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ స్టార్ట్ పేరిట ఎన్నో కొత్త కంపెనీలు పుట్టుకు రావడానికి ప్రధాన కారణం ఈతరం విద్యార్థుల్లోని వినూత్న ఆలోచనలేనని ఆయన తెలిపారు. అటానమస్ హోదా రావడంతో తమ విద్యార్థుల్లోని ఆలోచనలకు రూపాన్ని అందించి ఎంట్రాప్రెన్యూవర్స్‌గా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పో దోహదపడుతుందన్నారు. ఈ ఎక్స్‌పోలో సిఎస్‌ఈ నుండి 25, ఈసిఈ నుండి 35, ఇతర విభాగాలను కలుపుకుని మొత్తం 80 ప్రాజెక్ట్‌లను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు, హెచ్‌వోడిలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు యువతరానిదే

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** రేపటి దేశ భవిష్యత్తు యువతరానిదేనని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్దినేని కర్ణకుమార్ తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) గ్రామ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన యువజన సంఘం జెండాను పాలేరు నియోజక వర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్దినేని యువతను ఉద్దేశించి మాట్లాడారు. మన దేశంలో ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలతో యువత అనేక సవాళ్లతో సతమతమవుతుందన్నారు. ప్రధానంగా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఎర్రజెండా అండగా ఏఐవైఎఫ్ యువత కోసం అనేక పోరాటాలు నిర్వహించి హక్కుల సాధనకు కృషి చేసినట్లు తెలిపారు.అధ్యక్షులుగా అరుణ్, ఉపాధ్యక్షులుగా ఆరెంపుల రాము, ఉప్పుగండ్ల మనోజ్, కార్యదర్శిగా ఆరెంపుల హరీష్, పేరెల్ల చారి, కొలిచలం సందీప్ తో కలిపి 17 మంది నియామకం అయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆరెంపుల సైదులు, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి కొరవి వీరన్న, యువజన సంఘం నాయకులు మామిడాల కిరణ్‌కుమార్, యువజన సంఘం సభ్యులు మహేష్, జగదీష్, సంతోష్, సాయి, ఉదయ్, సత్యం, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.50వేల విరాళం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మహా శివరాత్రి సందర్భంగా శ్రీ విశాలక్ష్మి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి దేవభక్తిని కిషోర్‌బాబు రూ. 50వేల విరాళం అందించారు. ఖమ్మం నగరంలోని కైకొండాయిగూడెం స్టేజి వద్ద వేంచేసి ఉన్న శ్రీ విశాలక్ష్మి సమేత ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం దేవభక్తిని కిషోర్‌బాబు రూ. 50వేల విరాళాన్ని ఆలయ అధ్యక్షులు నాగండ్ల కోటేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజుకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జమలాపురం క్షేత్రంలో మార్చి ఏడున శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శిఖర ప్రతిష్ట, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఎంపి వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు. మంగళవారం ఖమ్మంలో ఎంపి వద్దిరాజు రవిచంద్రను తుళ్లూరు కోటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం క్షేత్రంలో మార్చి ఏడున ఉదయం 8.37 గంటలకు శిఖర ప్రతిష్ట, ప్రారంభోత్సవం, 11.07 గంటలకు శ్రీవారి శాంతి కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు మహా అన్నదానం ఉంటుందని తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు గ్రామోత్సవం జరుగుతుందని ఎంపికి వివరించారు. ఈ పుణ్యకార్యానికి తప్పకుండా హాజరు కావాలని ఎంపి వద్దిరాజును కోరారు.

## ఎంఎల్ఏ పాయంను కలిసిన రాయిపాడు గ్రామస్తులు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:**మణుగూరు ఎంఎల్ఏ స్వగృహం నందు పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా రాయిపాడు గ్రామానికి చెందిన గ్రామస్తులు కలిశారు. ఈసందర్భంగా పలు సమస్యలపై ఎంఎల్ఏ పాయంకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంఎల్ఏ పాయంకీ పూల బుకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. రాయిపాడు గ్రామ ప్రజలకు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, రాయిపాడు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల కమ్యూనిస్టును కోల్పోయాం

పోటు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన నారాయణ

**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతితో నిబద్ధత, అంకితభావం కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తెలిపారు. విద్యార్థి దశ నుంచి అంచలంచెలుగా కమ్యూనిస్టు పార్టీలో ఎదగడంతో పాటు ఎదిగిన కొద్ది ఒదుగుతూ అంకితభావంతో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు, ప్రజా ఉద్యమ నిర్మాణాలకు కృషి చేశారని ఆయన తెలిపారు. మంగళవారం నారాయణ పోటు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రసాద్ సతీమణి నిర్మల, కుమారుడు సాత్విక్‌ను కుటుంబ వ్యవహారాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రసాద్ కుటుంబంతో అనేక దశాబ్దాలుగా అనుబంధం ఉందని అమెరికాలో ఉన్న నాకు పోటు ప్రసాద్ మరణించారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. పోటుప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని నారాయణ కోరారు. పోటు ప్రసాద్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. పోటు ప్రసాద్ సతీమణి నిర్మల, కుమారుడు సాత్విక్, సోదరి పోటు కళావతి, సోదరుడు పోటు పూర్ణచందర్‌రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, దూ సరి శ్రీరాములు, కూచిపూడి రవి, మదుపల్లి లక్ష్మ ణ్, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌లో ఎస్‌సి, ఎస్‌టిలకు 20 శాతం నిధులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:**తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన ఎస్సీ ఎస్టీలకు రాబోయే బడ్జెట్లో 20 నిధులను కేటాయించాలని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఏసురత్నం, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ, విద్యకు బడ్జెట్లో 20 శాతం నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గృహజ్యోతిలో 200 యూనిట్లలో భాగంగా దళితులకు జీరో బిల్లు గ్రామాలలో రాని కుటుంబాలు చాల వరకు ఉన్నాయన్నారు. బిల్లులు కట్టాలని విద్యుత్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే అన్ లైన్ ఆప్షన్ లో డాట ఏంట్రి చేసి జీరో బిల్లు వచ్చే విధంగా అధికారులు చొరవచూపాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలందరికి పనులను కల్పించాలన్నారు. దళితుల భూములను అప్పనంగా కాజేస్తున్న భూ భకాసురులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇదివరకే మాట ఇచ్చిందని, డిఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ.. మళ్ళీ మరో డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డి హెచ్ పి ఎస్ పాల్వంచలో సి ఆర్ భవన్‌లో మొదటి మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పేరాల శ్రీనివాస్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులుగా దొంతమాల చెన్నయ్య, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సలిగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎర్రబెల్లి శంకర్ మామిడిలా ధనలక్ష్మి, సుంకి ధర్మ ఇమ్మానియేల, సాధన పల్లి సతీష కోశాధికారి మంద నిర్మలను ఎన్నుకోవడం జరిగింది.

## సిపిఐ పక్షాన గెలిచేందుకు సిద్ధం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



**ప్రజాపక్షం/బోనకల్:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పక్షాన గెలిచేందుకు శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ మండల సమితి సమావేశం జక్కుల రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. స్థానిక సంస్థలైన ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలలో అధిక స్థానాలలో పోటీ చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. జడ్పిటిసి స్థానానికి కలుపుకొని వెళ్లే మిత్ర పక్షానికి గెలుపులో భాగం అవ్వాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామగ్రామానికి విస్తరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ మాత్రమేనని, సిపిఐ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సిపిఐ తో పాటు ప్రజాసంఘాలు రైతు, వ్యవసాయ కార్మిక, ఏఐటియూసి, యువజన, విద్యార్థి, మహిళ సంఘాల శాఖ, మండల, జిల్లా మహసభలను నిర్వహించాలని అన్నారు. జాతీయ శతాబ్ది ముంగిపు సభను లక్షలాది మందితో డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించేచుకు శ్రేణుల సన్నద్ధం కావాలని, ఈ సభకు 46 దేశాల, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, మదుపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి ఆనందరావు, మహిళ సమాఖ్య నాయకురాలు మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత, కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా వ్యర్థాల నిర్వహణ: కలెక్టర్



**ప్రజాపక్షం/పాల్వంచ :**వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి నవభారత్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..పాఠశాలలో అసెంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం, ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్దతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాల నుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. కంపోస్ట్ పిట్‌లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, పాఠశాల, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మార్చి 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్‌పై నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్, సుడా, కార్పోరేషన్ అధికారులు సమన్వయంతో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ప్రాసెస్ చేసి పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖాధికారుల వద్ద అధికంగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని మార్చి 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను మూడు దశల్లో స్క్రూటినీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూటినికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు వారి సిబ్బందికి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం ప్రతి రోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి వనరుల బఫర్‌జోన్, ఎఫ్‌టిఎల్ ఉండవద్దని పట్టణంలో నాలాలు ఆక్రమణ కాకుండా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పరిశీలించాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో దరఖాస్తులను ఫాస్ట్‌ట్రాక్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు,ఆర్ఐలు,సంబంధితఅధికారులుతదితరులుపాల్గొన్నా రు.

## మట్టూరి కమలమ్మకు నివాళులు అర్పించిన భట్టి



**ప్రజాపక్షం/వైరా:**వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మట్టూరి వీరయ్య సతీమణి మట్టూరి కమలమ్మ(75) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సిరిపురం గ్రామం వెళ్లి మట్టూరి కమలమ్మ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమలమ్మ కొడుకు వెంకటేశ్వరరావుని వారు ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, మచ్చా బుజ్జి, మట్టూరి కృష్ణారావు, వీరంశెట్టి సీతా రాములు, పలువురు కాంగ్రెస్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ‘రంజాన్ మాసం ’

*పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ *ఉపవాస దీక్షలు శాంతియుతంగా జరుపుకోవాలి *జిల్లా కలెక్టర్, సిపి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రశాంత వాతావరణంలో పవిత్ర ర ంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ముజమిల్ ఖాన్ ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు చే పట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, నగర పాలక స ంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి ముస్లిం మతపెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర భంగా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు జారీ చేశారు. రంజాన్ మా సం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ప్రతి మ సీదు వద్ద పారిశు ద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చే స్తున్నామన్నారు. మసీదుల వద్ద త్రా గునీటి సరఫరా, వి ద్యుత్ సరఫరాకు సంబంధించి ఏమైనా పనులు ఉంటే వె ంటనే తెలియజేయాలని త్రాగునీటి సరఫరాలో ఇబ్బంద ులు రావద్దని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలో ఉన్న మసీదుల జాబితా తయారు చే సి అక్కడ రెగ్యులర్‌గా పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాయంత్రం ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని సూ చించారు. మసీదు చుట్టు పక్కల ఉన్న వీధి లైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ర ంజాన్ పర్వది న నాడు ఈద్గా వద్ద చెత్త ఏర్పాట్లు చే యాలని అధికారులను ఆదేశించారు. వీధి కు క్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఆదేశించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ర ంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీ సుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాత్రి పూట పెట్రోలింగ్‌ము మ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ప్రతి మసీదు పరిసరాల్లో సిసి కెమెరాలు ఏ ర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించా రు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా॥ బి.పూరందర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆ ర్‌డిఒలు , నగర పాలక సంస్థ అసిస్టెం ట్ కమిషనర్ ,ముస్లింమతపెద్దలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీతాలు రాక బతికేది ఎలా?



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : క్షేత్ర స్థాయిలో మూగ జీవాలకు రాష్ట్ర వ్యాప్తంగా 400మంది సిబ్బంది వైద్య సేవలు అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందిన 1962 పశు సంచార వాహన సిబ్బంది కొన్ని నెలలుగా జీతాలు రాక ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారు.తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో గ్రామాల్లో మూగజీవాల వైద్య సేవల కోసం 1962 పశు సంచార వాహన సేవలను నియోజకవర్గా నికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తం గా 100 వాహనాలు ఏర్పాటు చేసింది, సంచార పశు వైద్య వాహనాల ద్వారా పాడి రైతుల రక్షణ మూగజీవాల వైద్య సేవలతో అందరి మన్ననలు పొందింది. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న 1962 సిబ్బందికి జీతాలు సమయానికి రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో జీవికే యాజమాన్యమే జీతాలు చెల్లిస్తూ వస్తున్న ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో కొన్ని నెలలుగా 1962 సిబ్బందికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారు.అంబులెన్స్ లో ఆధునీకరణ మందులు లేవు, పాడైపోయిన వాహనాలు. వైద్యులు సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రత్యేకమైన బడ్జెట్ నిధులు విడుదల చేయలేదని సిబ్బంది ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్నారు.

## 'ఉపాధి' పనుల పరిశీలన



ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని నూకపెల్లి, పోతారం రామన్నపేట గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు . వేసవి సమీపిస్తున్న సమయంలో నీడ వసతితో పాటు నీటి వసతిని కల్పించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఉపాధి పథకం కింద పశువుల పాకల నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, టీఏలు, ఎఫ్ఏలు, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్,ముత్తారం,మచ్చుపెట్ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి అనూష తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లోనిఎరువుల దుకాణంలోని స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ లను పరిలించి యూరియా నిల్వలు, విక్రయాలను పరిశిలించడం జరిగింది. ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే విధంగా రైతుకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలని అన్నారు.

## పోలింగ్ కేంద్రంలో వసతులపై దృష్టి



ప్రజాపక్షం/ముత్తారం : ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను డిఆర్డివో,డి జి ఆర్ వో కళిందిని మంగళవారం శుక్రవారం పరిశీలించారు. నిజామాబాద్ ,కరీంనగర్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, ర్యాంప్, టాయిలెట్స్ తదితర వసతులను కల్పించాలన్నారు.ఏలాంటి అవాతరాలు లేకుండా ఎన్నికలను సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మ, సీసీలు రాజ్యలక్ష్మి ,తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ బత్తుల అంజయ్య , పంచాయతీ కార్యదర్శి నరేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా రైతుకు ఉత్తమ అవార్డు




ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్రం మల్లారెడ్డికు వ్యవసాయం అనుబంధ కార్యకలాపాల రంగంలో ఆయన చేసిన గణనీయమైన కృషికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ 202425 సంవత్సరానికి గాను వినూత్నమైన రైతు పురస్కారం అందించడం జరిగింది.ఫిబ్రవరి 22 తేదీన ఢిల్లీ లోని పూస కృషి విజ్ఞాన మేళ లో భారత వ్యవసాయ పరిశోధన సంస్థ,ఢిల్లీ డైరెక్టర్ శ్రీనివాస రావు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం జరిగింది.ఈ పురస్కారం అందుకున్నందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు,అధికారులు మల్లారెడ్డి కి అభినందనలు తెలియచేసారు.

## శివరాత్రి భద్రత ఏర్పాట్లపై సమీక్ష



ప్రజాపక్షం/వేములవాడ : మహాశివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డెవర్షన్స్, వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని ఆయా ప్రాంతల్లో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను, దర్శన ప్రదేశాలు, ధర్మ గుండం, శివర్చన జరుగు ప్రదేశం, క్యూ లైన్స్, గర్భగుడి పరిసర ప్రాంతాలు పరిశీలించి ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బంది కి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పలు సూచనలు సలహాలు చేశారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలతోనే మనోవికాసం

### విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా



ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధిః భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవిత కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు. మానకొండూర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మంగళవారం సందర్శించారు.ఆమె మాట్లాడుతూ విద్యాశాఖ ఆద్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత కేంద్రాల్లో ఒకే టైం, సిలబస్‌ను నిర్ణయించి అమలు చేస్తామన్నారు. భవిత కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూరుస్తామని తెలిపారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని కలెక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

**దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు. డిఆర్డీవో శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్దన్ తదితరులున్నారు.

**లక్ష్యం దిశగా ముందుకు సాగాలి**

కరీంనగర్‌లోని మల్కాపూర్ రోడ్డులో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితారానా జిల్లా కలెక్టర్‌తో కలిసి సంధర్శించారు. జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్దన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులున్నారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః కుటుంబం, దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మహిళా సాధికారత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 తేదీ వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. కుటుంబం అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందన్నారు. మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల జాప్యతపై ఆగ్రహం

### సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి



ప్రజాపక్షం/హుస్నాబాద్ : ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు చేపట్టిన జాతీయ రోడ్డు విస్తరణ పనుల ప్రగతిని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి మంగళవారం హుస్నాబాద్‌లో పట్టణంలో పరిశీలించారు. రోడ్డు పనుల జాప్యతపై కొంత అగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పనుల్లో అక్కడ అక్కడ పెండింగ్‌లో ఉన్న రోడ్డుపనులను డ్రైనేజ్ పనులు,మంచినీటి పైపుల నిర్మాణం లైటింగ్ తదితర పనులపై సంబదింత పునలపై గుత్తెదారి మరియు ఇంజనీర్లలతో మాట్లాడారు. పదిరోజుల్లో రోడ్డు విస్తరణ పనులు నాణ్యతలోపం లేకుండ పూర్తి చేయాలని రహదారి అధారిటి అధికారులను గుత్తెదారులను అదేశించారు.

**మెడికల్ కాలేజి స్థలం పరిశీలన**

హుస్నాబాద్ నియోజకవర్గ లో చేపట్టనున్న నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజి మరియు మహిళశక్తి భవనం కోసం మంగళవారం మండల పరిదిలోని జిల్లెలగడ్డ, ఉమ్మాపూర్ గ్రామాల్లో పలు స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలపై సర్వేచేసి పూర్తి వివరాలను తీసుకురావాలని అర్‌డివోను కొరారు. కలెక్టర్ వెంట తహాశీల్దార్ రవిందర్‌రెడి అర్ ఐ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# విద్యావ్యవస్థలో గుణాత్మకమైన మార్పు తెస్తా

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రసన్నహరికృష్ణ విజ్ఞప్తి



ప్రజాపక్షం/కరీంనగర్ః ప్రతి పట్టభద్రుడి గుండెను తాను టచ్ చేశారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంటే ఏం చేయగలడనే క్షేత్రస్థాయికి తీసుకెళ్లానని పట్టభద్రుల బిఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. విద్యావ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గుండె అలసిపోయిందని, అలసిన గుండెకు ఆక్సిజన్ అందించి పట్టభద్రులు గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి అంటే అలంకార ప్రాయం కాకూడదన్నారు. డబ్బులు ఉంటేనే రాజకీయం చేయవచ్చనేది పోవాలన్నారు. బలహీనవర్గాల బిడ్డ ఎందుకు రాజకీయం చేయవద్దు అనే అంశంతో తాను టార్చ్ బేరర్ కావాలని ముందుకు వచ్చానన్నారు. ఒకరు పారిశ్రామిక వేత్త, ఇంకొకరు కార్పోరేట్ విద్యావ్యాపార వేత్తలని, రాజకీయాలను కలుషితం చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి సంబంధం లేని వ్యక్తిగా రాజకీయాల్లోకి వచ్చి పోటీలో నిలిచానన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ముందుకు వచ్చానన్నారు. రాజకీయాల్లోకి డబ్బు ప్రామాణికం కాదని, తాను గెలవపోతే తనలాంటి వాళ్లు మొగ్గదశలోనే తుంచిపోయినట్లేనన్నారు.కేంద్రం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు ప్రధాన పార్టీలను ఎదుర్కొని పోటీలో ఉన్నానని, సిపిఎం, ఆమ్ ఆద్మీపార్టీ అభ్యర్థులు పోటీలో లేనందున తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. తాను మహిళలకు వెన్నుదన్నుగా ఉంటానని, విద్యార్థులకు సపోర్టుగా ఉంటానని బాండ్ పేపర్‌లో 8 అంశాలు పెట్టి సింహగర్జనలో ప్రజల ముందు పెట్టానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు సమావేశాల్లో పాల్గొని పట్టభద్రుల కోసం వారిని ప్రభావితం చేసే అంశాలు మాట్లాడారా? అని ప్రశ్నించారు.పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆలయాల్లో భారీ భద్రత

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని పెంబట్ల కోనాపూర్ లోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతరకు ఆలయాలకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకుసూచనలు చేశారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.జిల్లా ఎస్పీ వెంట జగిత్యాల రూరల్ సీఐ కృష్ణ రెడ్డి , సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు ఉన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి పెద్దబాలశిక్ష చదివించాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టభద్రుల సంక్షేమం, ఇచ్చిన వాగ్దానాలపై మాట్లాడకుండా రాజకీయ ప్రసంగం చేయడంలో అర్థం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు దుయ్యబట్టారు. కరీంనగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎప్పటిలాగే కెసిఆర్ కుటుంబంపై మాటల దాడి చేశారని, అందుకే సభలో ప్రజల వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. 2023 మే లో ప్రియాంక గాంధీ సమక్షంలో జరిగిన యూత్ డిక్లరేషన్‌లో చేసిన వాగ్దానాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, తెలంగాణ అమరుల కుటుంబానికి నెలకు రూ.25వేల పెన్షన్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి పంపిణీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి దర్బార్‌కు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఏదీ?

### నిర్వాహకులపై డిఆర్‌డిఒ, డిజిఆర్‌ఓ ఆగ్రహం



ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతోపాటు కస్తూర్బా గాంధీ మహిళా పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతలేక పోవడంతో నిర్వాహకులపై డిఆర్డిఓ,డిజి ఆర్వో కళిందిని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని ఎన్నికలను నిర్వహణ పోలింగ్ కేంద్రాలకు పరిశీలించడానికి వచ్చిన డిఆర్డిఓ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె తనిఖీ చేశారు.ముందుగా మండలంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ పాఠశాలలోని, మధ్యాహ్న బోజన పథకాన్ని పరిశీలించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి లేదని, నాణ్యత లేదని మండిపడ్డారు. విద్యార్థుల హాజరు శాతానికి, వండిన భోజనానికి వ్యత్యాసం కనిపించడంతో అసహనం వ్యక్తం చేశారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు జరిగితే నిర్వాహకులతో పాటు ఉపాధ్యాయులపై చర్యలు ఖాయమని హెచ్చరించారు. అనంతరం సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా ఎదిగాలని ఉద్దేశంతో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు. ఏపిఎం పద్మ, సీసీలు రాజ్యలక్ష్మి, తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, పంచాయతి కార్యదర్శి నరేష్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుబ్బరాజన్నకు పట్టువస్త్రాలు

ప్రజాపక్షం/సారంగపూర్ః జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ లోని ప్రముఖ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పట్టువస్త్రాలు సమర్పించారు. మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఇవో వద్లూరి అనూష, తహాసీల్దార్ జమీర్, ఎంపీడివో చౌడారాపు గంగాధర్, ఎస్ఐ దత్తాద్రి, వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, ఉమ్మడి మండల తాజా మాజీ జడ్పీటిసి కోలుముల రమణ, మాజీ ఎంపీపీ కొల జమునశ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బొడ్డుపల్లి రాజన్న, ఆకుల జమునరాజి రెడ్డి, తోడేటి శేఖర్‌గౌడ్, నాయకులు తేలు రాజు, ఆలయ సిబ్బంది రవి, అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు నిజాయితీగా ఓటేయాలి



### టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి అశోక్‌కుమార్

ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : గత 36 ఏండ్లుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడానని, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ప్రశ్నిస్తానని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో మన హక్కుల కోసం పోరాడుతున్న నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ వసతి గృహ భవనాల నిర్మాణాలు, తదితర సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీ ఇచ్చారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ గెలుపుకు సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఓటేయాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం, నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పర్శరాములు గౌడ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు, విశ్రాంత ఎంఈఓ డానియల్, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు దేవదానం, సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిసిల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : రాష్ట్రంలోని శాసనమండలిలో భారతీయ జనతా పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల సమావేశంలోఎంపి రఘునందన్‌రావు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తనకు వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చారన్నారు.ఇప్పటివరకు ఉపాధ్యాయ సంఘాల పేరుతో ఎమ్మెల్సీలుగా గెలిచిన వారందరు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరించారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్, రేవంత్‌రెడ్డిలు బిజెపి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను, ఎంపిలను మాత్రం కొనలేక పోయారని ఎద్దేవా చేశారు.ఇతర పార్టీలతో గెలిచి అధికార పార్టీలో చేరిన అనేక పార్టీలు ఉన్నప్పటికి బిజెపికి అలాంటి దుస్థితి రాలేదన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్,న నిజామాబాద్,మెదక్ జిల్లాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఓటమిని వారే ఒప్పుకున్నారన్నారని, అందుకే పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపలేదన్నారు.కేంద్ర ప్రభుత్వంలో బిసిలు. ఎస్సీలు వారి దమాష ప్రకారం మంత్రి పదవులు ఇచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బిసి జనాభా ప్రకారం మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నరేందర్‌రెడ్డికి సిరిసిల్ల సిపిఐ సంపూర్ణ మద్దతు

### సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు



ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించి వారు ఆయనకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. హిందూ మతోన్మాద పార్టీ అయిన బిజెపి ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన వాగ్దానాలను ఎండగట్టాలన్నారు. లౌకికవామపక్ష, ప్రజాతంత్రవాదులు మద్దతు చేస్తూ నరేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, సిపిఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి, అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ స్ట్రాంగ్‌రూం వద్ద పోలీసుల బందోబస్తు




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సుల రిసీవింవ సెంటర్‌ను, స్ట్రాంగ్‌రూమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు. 15 జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు ఇక్కడికి చేరుతున్నందున అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఇతరులను అనుమతించరాదని ఆదేశించారు. వివిధ జిల్లాల నుంచి వస్తున్న పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలైనన్ని ఎక్కువ ఏర్పాటు చేయాలన్నారు. మరిన్ని విద్యుత్ లైట్లు అమర్చాలని సూచించారు. పోలింగ్ సంబంధించిన ఫారాలను స్వీకరించేందుకు ప్రత్యేక టేపత్యేక ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ నరేందర్ తదితరులున్నారు.

షో కేస్

# మహిళ

## మార్గదర్శకులు... మహిళా క్రికెటర్లు

అఫ్గానిస్థాన్ మహిళలు ధైర్యంతో ముందుకు రావడానికి, మహిళా క్రికెటర్లను ఆదర్శంగా తీసుకోవాలి. అఫ్గాన్‌లో తాలిబన్లు 2021లో అధికారంలోకి వచ్చిన వెంటనే, మహిళా క్రికెట్‌పై నిషేధం విధించారు. దీనితో ఎంతో మంది అఫ్గాన్ మహిళా క్రికెటర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కానీ, కొంత మంది ధైర్యం చేసి, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లిపోయారు. ఈనెల ప్రారంభంలో ఆస్ట్రేలియాలో ఉంటున్న అఫ్గాన్ మహిళా క్రికెటర్లు తిరిగి తమ ప్రాక్టీస్ మొదలు పెట్టారు. తాలిబన్ ప్రభుత్వ మద్దతు లేకపోయినా, అంతర్జాతీయ వేదికలపై ఆడేందుకు సిద్ధమవుతున్నారు. అఫ్గాన్‌లోని మిగతా మహిళలకు ఈ మహిళా క్రికెటర్లు ఆదర్శంగా నిలుస్తారు.



# మహిళా పోరాటాలు ఉధృతం కావాలి!



అణచివేతలకు వ్యతిరేకంగా మహిళా పోరాటాలు మరింత ఉధృతం కావాలి. ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు, అణచివేతలు పెరుగుతునే ఉన్నాయి. అఫ్గానిస్థాన్, ఇరాన్ వంటి దేశాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. గత ఏడాది అఫ్గాన్ మహిళలు కొంత మంది అల్బేనియాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం కొత్త ఆశలు రేపుతున్నది. ఇలాంటి సమావేశాలు, సదస్సుల సంఖ్య పెరగాలన్న డిమాండ్ వినిపిస్తున్నది. తాలిబన్ ప్రభుత్వం మానవ హక్కులపై, ప్రత్యేకించి మహిళా హక్కులపై జరుపుతున్న దాడికి వ్యతిరేంగా అఫ్గాన్ మహిళలు, బాలికలను కూడగట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే 130 మంది అఫ్గాన్ మహిళలు అల్బేనియా సదస్సుకు హాజరయ్యారు. ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండేది. అయితే, తాలిబన్లు వందలాది మందిని సదస్సుకు హాజరుకాకుండా అడ్డుకున్నారు. అఫ్గాన్ నుంచి కెనడా, యుకె, అమెరికా వంటి దేశాల్లో శరణార్థులుగా ఉన్న కొంత మంది అఫ్గాన్ మహిళలు ఈ సమ్మిట్‌లో పాల్గొనడం విశేషం. అఫ్గానిస్థాన్‌సహా అన్ని దేశాల్లోనూ మహిళల స్థితిగతులు మెరుగుపరచడానికి కృషి జరగాల్సిన అవసరం ఉందని ఆ సదస్సు తీర్మానించింది. అంతర్జాతీయ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఈ సదస్సు కొంత ఆశావహమైన వాతావరణాన్ని సృష్టించినప్పటికీ, అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాలు బలోపేతం కావడానికి సరిపోదు. అందు కోసం విస్తృత స్థాయిలో కృషి జరగాల్సిన అవసరం ఉంది. 2024లో, వివిధ నేరారోపణలపై ఇరాన్ 901 మందికి బహిరంగ ఉరిశిక్ష అమలు చేసింది. వారిలో 31 మంది మహిళలు ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక పేర్కొంది. హిజాబ్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగిన పోరాటంలో పాల్గొన్నందుకే ఆ మహిళల మెడకు ఉరితాళ్లు బిగించడం అన్యాయం. అయితే, ఇరాన్ బహిరంగ శిక్షలనుగానీ, మహిళలను కూడా ఉరివేసి చంపడాన్నిగానీ ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ శాతం దేశాలు ఖండించకపోవడం గమనార్హం. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు మహిళలకు సమాన హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారి విద్య, వివాహాది హక్కులకు ఎలాంటి అడ్డంకులు ఉండని స్పష్టం చేశారు. కానీ, క్రమంగా పరిస్థితి మారిపోయింది. తాలిబన్ల వ్యవహారం ఏమాత్రం మారలేదు. మహిళలు బురఖా లేకుండా బయటకు రాకూడదని తొలుత షరతు విధించారు. ఆ తర్వాత మహిళలు తప్పనిసరిగా భర్త లేదా కుమారుడు లేదా కుటుంబంలోని మరో పురుషుడు లేకుండా ఒంటరిగా వెళ్లకూడదని తాలిబన్లు హుకుం జారీ చేశారు. కోఎడ్యుకేషన్ స్కూళ్లను నిషేధించారు. మహిళలకు ఉన్నత విద్యను అందుబాటులో లేకుండా చేశారు. మరీ ఇంత ఘోరంగా లేకపోయినప్పటికీ, మహిళల పరిస్థితులు ప్రతి దేశంలోనూ దాదాపు ఇదే విధంగా ఉన్నాయి. షరతులు, ఆంక్షలు లేకపోయినా, అత్యాచారాలు, హత్యాచారాల భయంతో మహిళలు బయటకు రావడానికి భయపడే దుస్థితి నెలకొంది. మహిళా పోరాటాలు ఉధృతమైతేగానీ ఇలాంటి అకృత్యాలకు తెరపడదు. ఈ దిశగా సంఘటిత పోరాటాలు ఊపందుకుంటాయని ఆశిద్దాం.

## ఇంటర్నెట్ రారాణి ఓల్గా



ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ పోషిస్తున్న కీలక భూమిక అందరికీ తెలిసిందే. నెట్ అందుబాటులో లేకపోతే క్షణం కూడా గడవని పరిస్థితులు నెలకొన్నాయి. ఇంటర్నెట్ నిర్వహణపై వేలాది మంది నైపుణ్యం సాధించారు. ఏటా ఎంతో మంది ఈ రంగంలోకి వస్తునే ఉన్నారు. అయితే, ఇంటర్నెట్ రారాణిగా గుర్తింపు మాత్రం ఓల్గా కావల్లికి మాత్రమే దక్కుతుంది. లాటన్, సెంట్రల్ అమెరికాలో ఇంటర్నెట్ గవర్నెస్ భాగస్వామ్యాన్ని పెంచడంలో ఆమె అద్భుతమైన సేవలు అందించింది. ఇంటర్నెట్ కార్పొరేషన్ ఫర్ అసైన్డ్ నేమ్స్ అండ్ నంబర్స్ (ఐసిఎఎన్ఎన్)లో క్రియాశీలక సభ్యురాలు. ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న నామ్ కామ్ నుంచి జిఎన్ఎస్ఒ కౌన్సిల్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నది. గతంలో జిఎసి వైస్‌చైర్మన్‌గా వ్యవహరించిన ఓల్గా, ఐక్యరాజ్య సమితిలో మాజీ ఎంఎజి సభ్యురాలు. 2007లో సౌత్ స్కూల్ ఆన్ ఇంటర్నెట్ గవర్నెస్ సంస్థను సహవ్యవస్థాపకురాలిగా స్థాపించిది. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాల్లో ఇంటర్నెట్ గవర్నెస్‌పై తన సంస్థ ద్వారా ఆమె విద్యార్థులు, ఉద్యోగులకు మార్గదర్శకం చేస్తున్నది. ఇప్పటి వరకూ కనీసం 5000 మందికి ఫెలోషిప్ మంజూరు చేసింది. అర్జెంటీనా స్కూల్ ఆన్ ఇంటర్నెట్ గవర్నెస్ (ఎఆర్జిఇఎన్ఎస్ఐజి) ఏర్పాటులో ప్రధాన పాత్ర నిర్వహించింది. ఇంటర్నెట్ గవర్నెస్‌లో భాగంగా నాయకులకు శిక్షణ ఇవ్వడంపై దృష్టి కేంద్రీకరించింది. ఇన్ని రకాలుగా, బహుముఖ పాత్రలు పోషిస్తున్నది కాబట్టే ఓల్గాను ఇంటర్నెట్ రారాణిగా పేర్కొంటారు.

## కూపర్ పోరాటం.. అనితర సాధ్యం!



అన్నా జూలియా కూపర్... అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ర్యాలీ నగరంలో, 1858లో ఆమె జన్మించింది. బానిస కుటుంబంలో పుట్టడంతో, చదువుకునే అవకాశాలు లేకపోయాయి. అయితే, పాఠశాలకు వెళ్లాలని, చదువుకోవాలని కలలు కనేది. అతి కష్టం మీద ఆరవ ఏట ఆమెకు స్కూల్‌లో చేసే అవకాశం లభించింది. కానీ, సవాలక్ష అడ్డంకులు, అంతులేని సవాళ్లు... బెదిరింపుల మధ్య చదువు సక్రమంగా సాగలేదు. కానీ, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆమె తన లక్ష్యాన్ని మాత్రం మరచిపోలేదు. సమయం దొరికినప్పుడల్లా చదువు కొనసాగించింది. దశలవారీగా ఒక్కో స్థాయిని పూర్తి చేసుకుంటూ వెళ్లిన కూపర్, తొలిసారి స్కూల్‌లో చేసిన 60 సంవత్సరాల తర్వాత, 1924లో పిహెచ్‌డి పూర్తి చేసింది. ఆరు దశాబ్దాల కలను సాకారం చేసుకుంది. తన మాదిరి చదువుకు దూరమైన లేదా సరిగ్గా చదవలేకపోతున్న వారి కోసం ఆమె కొంత కాలం ఉపాధ్యాయురాలిగా పని చేసింది. ఒక స్కూల్‌కు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించింది. కూపర్ కేవలం విద్యావేత్త మాత్రమే కాదు... మహిళా హక్కుల పోరాట యోధురాలు కూడా. పౌర హక్కుల కోసం నినదించింది. మహిళలకు సమాన హక్కులు ఉండాలి ఉద్యమించింది. తన ప్రసంగాలు, రచనలతో అమెరికాలో మహిళా ఉద్యమానికి ఊపిరి పోసింది. ఒక దేశం గొప్పతనం అది తయారు చేసే లేదా ఉపయోగించే వస్తువులపై ఆధారపడి ఉండదని అమె స్పష్టం చేసేది. అమెరికాను స్వర్ణమయం చేసినా, నిజమైన అభివృద్ధి ఉండదని, ప్రజలంతా స్వేచ్ఛగా, సంతోషంగా జీవించే పరిస్థితులు ఉంటేనేగానీ అభివృద్ధికి సార్థకత ఉండదని పేర్కొనేది. 1964లో తన 105వ ఏట తుదిశ్వాస విడిచిన కూపర్ కోట్లాది మందికి మార్గదర్శకులురాలు. ఆమె పోరాటం అనితర సాధ్యం. కనీసం ఆమె చూపిన పట్టుదలలో పదోవంతు చూపినా, జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు.

## 'శైలో' బంకర్ తొలగించాలి

### డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టాపురం అంబేద్కర్ నగర్ కాలనీ సమీపంలో ఉన్న శైలో బంకర్‌ను తక్షణమే తొలగించాలని గత 16 రోజులుగా జరుగుతున్న దీక్ష శిభిరాన్ని మంగళవారం డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ సందర్శించి, దీక్షదారులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టాపురంలోని అంబేద్కర్ నగర్, బిసి కాలనీ వాసులు గత నాలుగు సంవత్సరాలుగా శైలో బంకర్ వెదజల్లుతున్న కాలుష్యంతో అనేక మంది రోగాలతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో ఇంటికొకరు రోగాలతో అలమటిస్తున్నారని, తాగునీరు కూడా కలుషితమవుతుంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, తక్షణమే పోల్యూషన్‌కు కారణమైన శైలో బంకర్ తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, నాగేశ్వరరావు, ప్రభుదాస్, మదీనా, శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మీషన్లకు అడ్డుకట్ట వేయాలి : ఎఐఎస్ఎఫ్





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** నిబంధనలు పాటించకుండా కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో చేపడుతున్న ముందస్తు అడ్మీషన్లకు అడ్డుకట్ట వేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మచ్చ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మీషన్లు చేపడుతున్నాయని, ముఖ్యంగా నారాయణ, శ్రీచైతన్య, శ్రీ వశిష్ట ఇతర కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ ముందస్తు అడ్మీషన్లు చేపట్టడాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, ఉపాధ్యక్షుడు కనకం సాగర్, మామిడిపల్లి హేమంత్, కనకం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలు, కళాశాలలు ముందస్తు అడ్మీషన్లు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అభిలాష్, జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక లోకేష్, జిల్లా నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

### బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల ఊసే లేదు

### పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించండి : చాడ





**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ పార్టీ లోపాయికారి ఒప్పందం ప్రకారమే పోటీ చేయడం లేదని, మతతత్వ శక్తులను కట్టడి చేయాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడిని గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడి పట్టభద్రులకు పిలుపునిచ్చారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జెఎసి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గంలో నలుగురు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నప్పటికినీ బరిలో ఎందుకు లేరని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి బిజెపికి మంత్రులు, ఎంపిలు ఉన్న బడ్జెట్‌లో నిధులు ఏమీ తేలేదని అరోపించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కటొక్కటిగా నెరవేర్చుతున్నారన్నారు. అందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్ధతు ఇవ్వాలని పిలలుపునిచ్చారు. సమావేశంలో జెఎసి నాయకుల కవ్వ లక్ష్మ రెడ్డి, మేకల మీరన్న, సిపిఐ మండల కార్యదర్శి గడపె మల్లేశ్, బోయిన అశోక్, ఎడల వినేశ్, వీరాచారి, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు

**చిగురుమామిడి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మనువాద సిద్దాంతంతో పనిచేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని కామ్రేడ్ ముస్కు రాజిరెడ్డి సిపిఐ స్మారక భవనంలో విలేకరుల సమావేశంలో చాడ మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చాడ వెంకటరెడ్డి కోరారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చి పదేళ్లు చేసిన పరిపాలనలో నీళ్లు, నిధులు, నియామకాలలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ బిజెపితో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నదన్నారు. కాంగ్రెస్ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, ముద్రకోల రాజయ్య, సిపిఐ మండల శాఖ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి, సిపిఐ నాయకులు రాజయ్య, సింగిల్‌విండో మాజీచైర్మన్ తేరాల సత్యనారాయణ, చిగురుమామిడి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లెపు జంపయ్య పాల్గొన్నారు.

**కొహెడ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగరయ్య ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరు నరేందర్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాటం



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన

**ప్రజాపక్షం /చెన్నూరు :** హక్కుల రక్షణకు పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఎర్రజెండా అండగా ఉండి పోరాడుతుందన్నారు. చెన్నూరు పట్టణంలోని తాపీ భవన నిర్మాణ సంఘ కార్యాలయంలో మంగళవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశంలో కలవేన శంకర్ మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, మినీ టీచర్లకు మెనూ వేతనాలు రావడం లేదని వాటిని వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు నెలలుగా రిటైర్డ్ అయిన టీచర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. టీచర్లకు రూ. 2 లక్షలు, హెల్పర్లకు రూ. 1లక్ష వెంటనే అందించాలని కోరారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయని నేపథ్యంలో ట్యాబ్‌లు అందే వరకు టీచర్లపై ఒత్తిడి తీసుకురావద్దని కోరారు. రిటైర్డ్ అయిన వారికి పెన్షన్ త్వరగా అందేలా కార్యాచరణ చేపట్టాలని, ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అర్హులైన వారికి సూపర్‌వైజర్ టెస్ట్ నిర్వహించి ప్రమోషన్లు కల్పించాలని ఆయన కోరారు. ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలనే నిబంధనను ప్రభుత్వం పాటించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్లకు రూ. 26,000, హెల్పర్లకు రూ. 18,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యలక్ష్మి బిల్లులు, ఈవెంట్ బిల్లులు, గ్యాస్ బిల్లులు, టీఏ, డీఏ, ఇంటి అద్దె భత్యాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎఐటియుసిలో చేరిన పలువురు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖలిందర్ ఆలీఖాన్, రేగుంట చంద్రశేఖర్, నెన్నెల సమ్మయ్య, బడికల మధునయ్య, తోకల సరస్వతి, భూపతి రమ, తిరుమల, బొల్లం లక్ష్మి, దాసరి లక్ష్మి, నూక విజయ, నాయిని రాజేశ్వరి పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిపిఐ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌నర్సింహ్మా

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** అధికారమున్నా లేకున్నా, పేదలకు అండగా నిలబడ్డ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మా అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో నిర్వహించిన సిపిఐ శతాబ్ది వారోత్సవాల సందర్భంగా సిపిఐ అరుణ పథకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది సిపిఐ నాయకులు అమరులైనారని, సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని ప్రాణత్యాగాలుసైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించారన్నారు. ఆనాడు పార్లమెంటులో కమ్యూనిస్టులు 64మంది ఉన్నసందర్భంగా కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇచ్చి భూసంస్కరణ చట్టాన్ని తీసుకురావడంతోపాటు సీలింగ్ భూమి, గైరాన్‌భూమి, నిరుపేదలకు ఇండ్లస్థలాలు నిర్మించి ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషించిదన్నారు. ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి సహకారంతో జాతీయ ఉపాధిహామీ పథకాన్ని అమలుకు కృషిచేశారన్నారు. నిరుపేదలకు పనికల్పించాలంటే పకడ్బందీగా వందరోజుల పనిని అమలు చేయాలని జరిగిన పోరాటంలో ప్రధానపాత్ర సిపిఐది అన్నారు. నిరంతరం కార్మిక కర్షకుల కోసం బడుగు బలహీనవర్గాలకోసం ఎవరికి ఏమి అన్యాయం జరిగిన ముందు నిలబడేది సిపిఐ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్‌జి, సిపిఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, కుమ్మెర సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి బౌరమ్మ, నాయకులు సీతారాములు, ఖాజామైనుద్దిన్, బాలయ్య, సిపిఐజిల్లా కౌన్సిల్‌సభ్యులు కృష్ణాజి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ, కుమ్మెర గ్రామ నాయకులు అనిత, గ్రామపంచాయతీ సిబ్బంది, కుమ్మెర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ కాలనీకి ఇంటి నెంబర్లు కేటాయించాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వే నెంబర్ 280లో భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లు కేటాయించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి. సొంత ఇల్లు లేక వేలకు వెలు కిరాయిలు కట్టలేక అక్కడనే జీవనం కొనసాగిస్తున్న వారందరికీ ఇంటి నెంబర్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 58 ప్రకారం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో 60 గజాల స్థలం కేటాయించవచ్చని జీవోలో ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని అన్నారు.అనేక ఇబ్బందులు పడుతూ కుంటుంబాలతో చంటి పిల్లలతో వున్నప్పటికి వారిని ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. భగత్ సింగ్ కాలని లో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీర ద్వారా మంచినీరు, కరెంట్, సైడ్ డ్రైనేజ్, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్పందించి భగత్ సింగ్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని ప్రవీణ్ కోరారు.సిపిఐ నాయకులు క్యాతారాజు సతీష్, గురిజెపెల్లి సుధాకర్ రెడ్డి, నేరెళ్ల జోసెఫ్, గద్దం సింహాద్రి, గోనెలా తిరుపతి, పొనగంటి లావణ్య, గోలి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫిబ్రవరి నెలలో నమోదైన 9 గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** రైతుల పంటలకు కావాల్సిన యూరియా అందిస్తామని ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నర్సంపేట వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. యూరియా బస్తాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సరిపడా యూరియా బస్తాలు చేరుతాయని శాఖమూరి హరిబాబు అన్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతాంగానికి సరిపడా యూరియా లేక పంటల సాగుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని రైతుల విన్నపం మేరకు స్థానిక ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో ఖానాపురంలో యూరియా కొరత లేకుండా చూస్తానని తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి రైతుల పక్షాన యూరియా కొరత లేకుండా చూడాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ, డైరెక్టర్, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి నర్సంపేట నియోజకవర్గంలోని సహకార సంఘాలకు సరిపడా యూరియాను పంపించాలని కోరానని అందరూ అధికారులు స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్‌కే ముస్తఫా, మంగళవారిపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్, కాంగ్రెస్ మండల ఎస్‌టి సెల్ అధ్యక్షుడు భూక్య బాను, బొటిమీద తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట పన్నుల లక్ష్యాన్ని సాధించాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పన్నుల సేకరణలో నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించాలని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కెటి శ్రీదేవి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్లు అధికారులతో మంగళవారం పన్ను వసూళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిడిఎంఎ సమీక్షించారు. బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పన్ను వసూళ్ల పురోగతని వివరిస్తూ ఈ ఆర్థిక సంవత్సరం రూ. 117.26 కోట్ల లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ. 51.91 కోట్ల పన్నులు సేకరించామని, మిగిలిన పన్ను వసూళ్లకు రెవెన్యూ సిబ్బంది, బడా బకాయిదారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందచేసి పన్నులు చెల్లించాలని కోరుతూ క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడంతోపాటు బకాయిదారులకు బల్క్ మెసేజ్‌లు పంపించడం, పెద్ద మొత్తంలో బకాయి ఉన్న సంస్థలు, యజమాన్యాల వద్దకు బృందాలుగా వెళ్లి వసూళ్లు జరపడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు కమిషనర్ సిడిఎంఎకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ ప్రబలకుండా ముందస్తు చర్యలు

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని, ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డిఎఫ్ ఒ అ నుజ్ అగర్వాల్‌తో కలసి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి పై వస్తున్న అపోహలు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. వరంగల్ జిల్లాలో 118 పౌల్ట్రీ ఫార్మ్‌లలో సుమారు 16లక్షల కోళ్ళు ఉన్నాయని, వీటిలో ఇంతవరకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు కనిపించడం లేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టరుకు వివరించారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలను నేర్పితే ఏర్పాటు చేసి నిరంతరం బర్డ్ ఫ్లూ ప్రబలకుండా పర్యవేక్షిస్తూ ముం దస్తు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు కలెక్టర్ వివరించారు. ఇతర రాష్ట్రాల నుండి చు ట్టు ప్రక్కల జిల్లాల నుండి కోళ్లు సరఫరా అవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కానందున ప్రజలందరూ చికెన్, కోడిగుడ్లను ఉడకబెట్టి నిరభ్యంతరంగా తినవచ్చని, కోళ్ల ఫారం రైతులు బయో సెక్యూరిటి పద్ధతులు పాటించాలని కలెక్టర్ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ప ర్యటిస్తూ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా, ప్రబలకుండా ముందస్తు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బర్డ్ ఫ్లూ ప్రబలకుం డా జి డబ్ల్యు ఎం సి, పంచాయతీ, అటవీ, రవాణా శాఖల అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. జి డబ్ల్యు ఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్లో చికెన్ వ్యర్థాల నిర్వహణ ఏజెన్సీ ద్వారా సక్రమంగా నిర్వహించేలా పర్యవేక్షించడంతో పా టు నగరవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చే పడతామన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి కల్ప న, డి ఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జి డ బ్ల్యు ఒసి, పంచాయతీ, అటవీ, రవాణా పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించేందుకు ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌లు

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రభుత్వ చేయూతతో మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఇందిర మహిళా శక్తి పథకం కింద ఏర్పాటుచేసిన శ్రీఅన్నపూర్ణేశ్వరి మెస్‌ను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో లతశ్రీ మహిళ సంఘం సభ్యులు బృంగి వీణ, డి శ్రీలత, జె మణిదీపికలు కలిసి క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు. మహిళా మణులు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మెప్మా అధికారి హర్ష వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలో మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం సాయంకాలం శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగిందని మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లు పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకు సహకరిస్తా

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తామని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందజేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు మంగళవారం కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ని కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీని పునరుద్దరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికి ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టిఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుకుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవాధ్యక్షులు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షులు నగపురి హరినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసి మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయ్‌కుమార్, పెండెం బిక్షపతి, చల్లూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

ములుగు ఎస్‌పి డాక్టర్ శబరీష్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఈ నెల 27వ తేదీన జరగనున్న నల్గొండ..ఖమ్మం..వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 9 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. దీనికి సంభందించి 200 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిచేస్తున్నారని జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ తెలిపారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందని అన్నారు. 6 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు, 4 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశారన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్‌పి కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి, క్యూలైనులో నిల్చోని గుర్తింపుకార్డు వెంట తెచ్చుకోవాలి, క్యూలైన్‌లో నిల్చొని ఓటు వెయ్యాలని, ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరు తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దు, సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లోకి అనుమతి లేదని గ్రహించాలన్నారు. 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్(144) అమలులో ఉందని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలన్నారు.

## కార్యదర్శిపై చర్యలు తీసుకుంటాం

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** విధులకు దుమ్మా కొడుతున్న వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని డిపిఓ దేవరాజ్ తెలిపారు. కేశవాపూర్ గ్రామానికి చెందిన కార్యదర్శి గత కొద్ది రోజులుగా విధి నిర్వహణలో విధుల కుటుంబ కొడుకు తమ స్వంత పనులకు చేసుకున్నట్లు ప్రజాపక్షం పేపర్‌లో ప్రచురణ కావడంతో దీనికి డిపిఓ దేవరాజ్ స్పందించి కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని, అలాగే ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఆమెను వేరే చోటుకు మార్చలేకపోతున్నామని ఆయన అన్నారు. విధి నిర్వహణలో విధుల దుమ్మా కొడుతున్న కార్యదర్శిపై పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకుంటామని వారన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులను గెలిపించండి :బైరి రవికృష్ణ గౌడ్



**ప్రజాపక్షం/కాజీపేట :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు, పట్టబద్రులకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర బైరి రవి కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. హన్మకొండ ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో మంగళవారం బిసి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో బైరి రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుండి అగ్రవర్ణాలు బిసిల హక్కులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. బిసిల గురించి పోరాడుతున్నాను అని చెప్పున్నా చేపడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బిఆర్ఎస్ పార్టీ పోటీలో ఉన్న బిసి ఎమ్మెల్సీలకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం బిసి మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజదేవి, బిసి మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బిసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కెటికె 8ఇన్ క్లయిన్‌లో ఎఐటియుసి నల్ల బ్యాడ్జీలతో నిరసన

ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8ఇంక్లైన్ ఓసి3 యూజీ 2 సిమ్ ప్రైవేటీకరణను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కెటికె 8 ఇంక్లైన్ ఓసి త్రీ సిమ్2 ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, కెటికె ఓసి త్రీ సిమ్ ప్రైవేట్ కరణపై ఎఐటియుసి ఆధ్వర్యంలో కెటికె 8 ఇంక్లైన్ ఓసి త్రీ యూజీలో ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈనెల 26న ప్రైవేటీకరణ పై భూపాలపల్లి అన్ని మైన్స్ డిపార్ట్ మెంట్ లలో నల్ల బ్యాడ్జీలు, మెమోరండాలు అందజేసి నిరసన తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 27న భూపాలపల్లి జిఎం కార్యాలయం ఎదుట ప్రైవేటీకరణ పై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం జిఎంకు మెమోరండం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతన గనులు ఏర్పాటు చేయకుండా ఉన్న గనులలో ప్రైవేట్ కాంట్రాక్టర్లను పనిలో దించి పనిచేస్తే సింగరేణి కే కాకుండా ప్రభుత్వా ఆదాయానికి గండి పడుతుందని అన్నారు. ఈ ప్రైవేటీకరణ వల్ల సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, ఈ ప్రైవేటీకరణ పై ఎఐటియుసి ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగానే నల్ల బ్యాడ్జీలు నిరసనలు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వారి విధానాన్ని మార్చుకొని 8 ఇంక్లైన్ సిమ్ 2 ను ప్రైవేటీకరణ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు యాజమాన్యాన్ని కోరారు. 27న జరిగే జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి త్రీ ఫిట్ సెక్రటరీ ఎస్.కృష్ణారెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, శీను బాబు, ఫోర్ మెన్ రాజబాబు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ బ్రాంచ్ మహేందర్, ఫిట్టర్ శీను, ఫిట్ కమిటీ సభ్యులు వీరయ్య, ఐ.శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వేసవిలో అంతరాయం లేకుండా, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యుత్తు కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అవసరమైన అటవీ భూముల కొరకు 28వ తేదీన విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇఒ వైఖరి నిరసిస్తూ కలెక్టర్ ఎదుట జర్నలిస్టులు బైఠాయింపు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఏడుపాయల ఇఒ చంద్రశేఖర్ ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అతని వైఖరిని నిరసిస్తూ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముందు విలేకరులు బైఠాయించిన సంఘటన మంగళవారం ఏడుపాయల్లో చోటు చేసుకుంది. ఈ నెల 26 నుండి ఏడుపాయలలో జరుగనున్న మహా జాతరకు సంబంధించి ఇఒ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని కలెక్టర్ రాహుల్ రాజ్‌కు చెప్పారు. జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాలు, జరిగినా వివరాలు తెలపడం లేదని అన్నారు. ఏడుపాయలో నెల కొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, మెదక్ ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ఇక ముందు జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో, వారు నిరసన విరమించారు. ఆందోళనలో ఐజేయూ రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్, మోహన్ రాజ్, సుమన్, శివ, చరణ్ సింగ్, నర్సింలు, సత్యనారాయణ, మల్లేశం, భాస్కర్, శ్రీను, శ్యామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బీర్కూర్ మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శశికాంత్ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమంతోపాటు, అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 56 వేల ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, పట్టభద్రులు ఆలోచించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండేందుకు ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పృథ్వీ, అశోక్, మేఘనాథ్, మదన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండలకేంద్రంలో ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బొంబాయిగూడ గ్రామాన్ని సందర్శించిన ఆయన, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంగారాంతో కలిసి గ్రామంలో ఉన్న పట్టభద్రులను సంప్రదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేందర్ రెడ్డి పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని అభిప్రాయపడ్డారు. అందుకే అందరూ క్రమశిక్షణతో కలిసి పనిచేసి, ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కీలకం అని దండే విఠల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సముద్రాల రాజన్న, రాచకొండ కృష్ణ, రాజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలి




బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/ సిర్పూర్ టి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం సిర్పూర్ టి మండలంలోని కాటన్ మిల్లు వద్ద పత్తి రైతులను, మిల్లుల యాజమాన్యాలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిసిఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇది ప్రైవేట్ దళారులకు లాభం చేకూర్చే కుట్ర అని ఆరోపించారు. సాంకేతిక లోపాల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, అందుకే సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అసలేమీ పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిసిఐతో లేదా కేంద్ర ప్రభుత్వంతో చర్చించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, రైతులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లెండుగురె శ్యాంరావు, షేక్ చాంద్, కాశపాక రాజు, రాజేష్, అస్లాం, పత్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరకు మరో రూ.2 కోట్లు మంజూరు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళవారం మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గొన్న వివిధ సమావేశ కార్యక్రమంలో ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఉండేందుకు ముందు చూపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మరో 2 కోట్ల రూపాయలు అదనంగా నిధులను తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రేపటి నుండి జరగనున్న ఏడుపాయల దుర్గభవాని దేవస్థానంలో జరగబోయే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్నాటక, మహారాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ సూచించారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలపై సమీక్షించాలని ఎమ్మెల్యే రోహిత్ సూచించారు.

# ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ప్రజాపక్షం/వాంకిడి/ ఆసిఫాబాద్ :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం కొమరం భీమ్ జిల్లా వాంకిడి మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 27న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లకు పోలింగ్ బూత్ లలో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రియాజ్ అలీకి సూచించారు. దివ్యాంగ్ ఓటర్ల సౌకర్యార్థం వీల్‌చైర్‌లు, ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటింగ్ కోసం ప్రత్యేక కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయడంతోపాటు, ఆయా గదుల్లో తగినంత వెలుతురు ఉండేలా చూడాలని, నిరంతర విద్యుత్ సరఫరా కోసం సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సిఐ, ఎస్‌ఐ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సామరస్యంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు ఎస్‌పి ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి మండలాల తహసీల్దార్లు, విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసమును ప్రశాంత వాతావరణంలో అందరూ పవిత్రంగా జరుపుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రతి మస్జిద్ దగ్గర పారిశుధ్య పనులు చేపట్టాలని, ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రత పనులు చేపట్టాలని, మురుగు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. ప్రార్థన సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్ సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మస్జిద్ వద్ద ప్రార్థన సమయంలో పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేష రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, తహసీల్దార్ రోహిత్ కుమార్, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్‌లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటుహక్కును వినియోగించుకున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.



**ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్**

ఈనెల 27న జరగనున్న శాసనమండలి ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్స్‌లు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మంగళవారం కలెక్టరేట్‌లో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జరిపించామని వివరించారు.

**సౌకర్యాల కల్పనలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరణ**
**రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్**

రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. కాగా వేసవి సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈఈ రాకేష్‌కు సూచించారు. జిల్లాలోని అన్ని నివాస రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జడ్పీ సీఈఓ సాయ గౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనార్టీ అధికారిని కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏసీపీలు రాజావెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/ నస్పూర్/మంచిర్యాల టౌన్ :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న జరుగనున్న శాసన మండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్సులు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సులు ఉన్నాయన్నారు. 48 స్మాల్ బ్యాలెట్ బాక్సులు కేటాయించగా



అందులో 8 అదనపు బాక్సులు, ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్సులు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సులను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పన్నులు వసూళ్లు కావాల్సిందే

జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా, మున్సిపాలిటీలలో వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నులు వంద శాతం పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటివరకు పూర్తి చేసిన పన్ను వసూలు వివరాలను మున్సిపాలిటీల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మొత్తంలో పన్నులు కట్టకుండా ఉన్న వారి జాబితాను సిద్ధం చేసి, అందులోని మొదటి వంద మందికి రెడ్



నోటీసులను జారీ చేయాలన్నారు. ఇప్పటివరకు రెడ్ నోటీసులు జారీ చేసిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ,రాజేష్ కుమార్‌లు,నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులు కరువు

నరేందరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలి

పట్టభద్రులకు సూచించిన ఎఐసిసి జనరల్ సెక్రటరీ విష్ణునాథ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కరువయ్యారని ఎఐసిసి జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు ఉన్న పట్టభద్రుల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎందుకు పోటీ చేయలేదనీ ప్రశ్నించారు. మంగళవారం మెదక్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్‌లో పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణునాథ్ మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనకు సంవత్సరం కాంగ్రెస్ పాలనకు తేడా చూసి పట్టభద్రులందరూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నరేందరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు.



గత అసెంబ్లీ ఎన్నికల్లో రాజీవ్ గాంధీ, మల్లికార్జున ఖర్గే అభ్యర్థన మేరకు మైనంపల్లి రోహిత్‌ను మెదక్ ఎంఎల్ఏగా గెలిపించారని, అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని కూడా గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, గెలిచిన 14 నెలల్లో మెదక్‌ను అభివృద్ధి చేశామని అన్నారు. భవిష్యత్తులో దేశానికి రాహూల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు 22 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మధుసుధన్ రావు, శ్రీనివాస్ చౌదరి, వసంత రాజ్, రాగి అశోక్, గంగాధర్, బొజ్జ పవన్, లక్ష్మీనారాయణ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పరిశీలన

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఉపాధ్యాయ పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలకు వినియోగించే బ్యాలెట్ బాక్సుల ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్స్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అందించబోవు ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. 25 మంది సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల సామాగ్రిని రవాణా చేసే వాహనాలన్నింటికీ జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో కండిషన్లో ఉన్న వాహనాలను వినియోగించాలన్నారు. అదనంగా వాహనాలను, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, బైంసాల ఆర్డిఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, తహసిల్దార్ రాజు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఆహారం, ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ

**ప్రజాపక్షం/ సిర్పూర్ టి :** మహిళలు, ముఖ్యంగా గర్భిణులు, సుసంస్కృతమైన పోషకాహారాన్ని తీసుకోవడం, ఆరోగ్య సూత్రాలను పాటించడం ఎంతో అవసరమని, అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యత ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవచ్చని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ అన్నారు. సిర్పూర్ టి మండల సమాఖ్య కార్యాలయంలో ఆహారం, ఆరోగ్యం, పోషణ, ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారం, అనుసరించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన తరాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. అనంతరం ఎస్‌బిఐ బ్యాంక్



ఆధ్వర్యంలో మహిళలు రుణాలు ఎలా పొందాలి, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, అందుబాటులో ఉన్న బీమా సదుపాయాలు ఎలా ఉపయోగించుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించాలంటే సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరపై 'సిడి' ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షులు, కవి, రచయిత హోర్కార్ మహిపాల్ ఏడుపాయల జాతరపై రచించిన పాట సిడిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన దుర్గామాత జాతరపై పాటను మెదక్ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాసి విడుదల చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం రచయిత హోర్కార్ మహిపాల్ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దీవెనలతో మొదటి పాటను రాయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మెదక్ అభివృద్ధిపై త్వరలో మరో పాటను రాయనున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. మెదక్ ప్రాంతానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మెదక్ చరిత్రను తెలుపేందుకు మరెన్నో కవితలు, రచనలు రాయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్, నాయకులు నల్లాల విజయ్, పూల మల్లేష్, కానుగు రాము, రాజు తదితరులు ఉన్నారు.



# అన్ని విధాలుగా ప్రభుత్వం మోసం

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో పూర్తిగా విఫలం చెందినట్లు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆరోపించారు. మంగళవారం మంచిర్యాలలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో పాల్గొని అనంతరం మంచిర్యాల బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. 14 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే నిన్న సిఎం రేవంత్‌రెడ్డి మూడు



జిల్లాలో పర్యటించి బిజెపి పార్టీపై విషం కక్కారని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోమాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, వెరబెల్లి రఘునాథ్, గుజ్జుల రామకృష్ణరెడ్డి, రజనీష్ జైన్, రావుల రామనాథ్, పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ

### ఆస్ట్రేలియా X సౌతాఫ్రికా



# మ్యాచ్ రద్దు..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆస్ట్రేలియా Xసౌతాఫ్రికా మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. షెడ్యూల్ ప్రకారం మంగళవారం జరగాల్సిన ఈ గ్రూప్‌బీ మ్యాచ్ ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షం కారణం ఒక్క బంతి పడకుండానే ముగిసింది. దాంతో ఇరు జట్లకు అంపైర్లు చెరో పాయింట్ కేటాయించారు. దాంతో గ్రూప్‌బీలో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మూడేసి పాయింట్స్‌తో టాప్2లో కొనసాగుతున్నాయి. తమ తదుపరి మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోనున్నాయి. తమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో అఫ్గానిస్థాన్‌తో ఆస్ట్రేలియా.. ఇంగ్లాండ్‌తో సౌతాఫ్రికా తలపడనున్నాయి.

ఆస్ట్రేలియాసౌతాఫ్రికా తాజా మ్యాచ్ రద్దవ్వడంతో గ్రూప్‌బీ సెమీస్ క్వాలిఫికేషన్ రసవత్తరంగా మారింది. ఈ గ్రూప్‌లో టాప్2లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. ఓటమితో ఈ టోర్నీని ప్రారంభించిన ఇంగ్లాండ్ అఫ్గానిస్థాన్‌లు.. మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

### సెమీస్ అవకాశాలు ఏంటంటే..?

**1. సౌతాఫ్రికా..**

గ్రూప్‌బీ టాపర్‌గా ఉన్న సౌతాఫ్రికా.. సెమీఫైనల్ చేరాలంటే.. ఇంగ్లాండ్‌తో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధించాలి. అప్పుడు ఎలాంటి సమీకరణం లేకుండా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. ఓడితే మాత్రం.. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

**2.ఆస్ట్రేలియా**

గ్రూప్‌బీలో రెండో స్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా సెమీఫైనల్ చేరాలంటే.. అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాలి. అప్పుడు ఎలాంటి సమీకరణం లేకుండా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. ఓడితే మాత్రం.. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. సౌతాఫ్రికా చేతిలో ఇంగ్లాండ్, ఇంగ్లాండ్ చేతిలో అఫ్గానిస్థాన్ ఓడిపోవాలి. అప్పుడే మూడు పాయింట్లతో సెమీస్‌కు అర్హత సాధిస్తోంది.

### ఒక్కటి ఓడినా ఇంగ్లాండ్ అఫ్గాన్ ఇంటికే..

ఓటమితో ఈ టోర్నీని ప్రారంభించిన ఇంగ్లండ్. అఫ్గాన్, సౌతాఫ్రికాతో జరిగే తమ చివరి రెండు లీగ్ మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. ఒక్క మ్యాచ్ ఓడినా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. అఫ్గానిస్థాన్‌ది కూడా ఇదే పరిస్థితి. ఆ జట్టు సెమీ ఫైనల్ చేరాలంటే ఇంగ్లండ్ ఆస్ట్రేలియాను ఓడించాలి. అప్పుడే 4 పాయింట్లతో సెమీస్ చేరుతోంది.

## రీల్



# లింగ వివక్షను ఎదుర్కొన్నా

**జ్యోతిక**

ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది. లింగ వివక్ష అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది. చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడ వాళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉంటుంది. కొన్నిసార్లు అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.

### 'దేవర' జపాన్ ప్రమోషన్స్ షురూ

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవ. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు



పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే చిత్ర జపాన్‌కి వెళుతుంది. ఎన్టీఆర్ చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్ఆర్ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమా జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ స్టార్ట్ చేశాడు తారక్. ఇందులో భాగంగానే జపాన్ అభిమానులు, అక్కడి మీడియాతో వర్చువల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. దీనికి సంబంధించిన ఫోటోలను దేవర టీమ్ తన అధికారిక ట్విటర్ ఖాతాలో షేర్ చేసింది. మరోవైపు దేవర ప్రమోషన్స్‌లో భాగంగా మార్చి 22న జపాన్‌కి వెళ్లనున్నాడు ఎన్టీఆర్.



### టీజర్‌తో హిట్ 3పై మరింత హైప్!

నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన రీసెంట్ సినిమాలు వరుసగా సాలిడ్ హిట్ అయ్యిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాలు తర్వాత తను చేస్తున్న మరో అవైటెడ్ సినిమానే హిట్ 3. తను పరిచయం చేసిన యువ దర్శకుడు శైలేష్ కొలను కాంబినేషన్‌లో చేస్తున్న ఈ సినిమా పట్ల మొదటి నుంచి కూడా మంచి అంచనాలు ఉన్నాయి. కానీ ఇపుడు లేటెస్ట్‌గా వచ్చిన టీజర్ తర్వాత మాత్రం ఇవన్నీ ఒక్కసారిగా పెరిగిపోయాయి అని చెప్పాలి. ఊహించని లెవెల్లో మేకర్స్ ఈ టీజర్‌ని కట్ చెయ్యడం మెయిన్‌గా నాని ఆశ్చర్య పరచడం ఇందుకు ప్రధాన కారణం అని చెప్పవచ్చు. దీనితో ఈ సినిమా కోసం మాత్రం అభిమానులు న్యూట్రల్ ఆడియెన్స్ కూడా ఓ రేంజ్‌లో ఎదురు చూస్తున్నారు.


మహాశివరాత్రి శుభాకాంక్షలు
St. XAVIER'S HIGH SCHOOL
Nursery to X Class - E/m
: Our Programs :
ROBOTICS & CODING
IIT - NEET Foundation
CBSE - Curriculum (I to V)
Montessori System
ADMISSIONS OPEN FOR 2025-26
Varni Road, Beside Forest Office, Nizamabad.
Cell: 9949231116

రైతు సోదరులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు
సిరికొండ లొంక రామలింగేశ్వర జాతరకు విచ్చేస్తున్న భక్తులకు స్వాగతం
ప్రొప్రైటర్ శ్రీనివాస్ గౌడ్
ధనలక్ష్మి రైస్ మిల్
న్యావనంది గ్రామం, సిరికొండ మండలం, నిజామాబాద్ జిల్లా. సెల్: 9848150667

కేసరిగిరి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి రుద్రయాగ సహిత బ్రహ్మోత్సవములు
(తేది: 24.02.2025 సోమవారం నుండి తేది: 01.03.2025 శనివారం వరకు)
మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు
తేది: 26.02.2025 బుధవారం రోజున మహా శివరాత్రి పర్వదినము అత్యంత వైభవముగా జరుగును.
కావున భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము
శ్రీ స్వామి వారి సేవలో... తటాకం నారాయణ శర్మ
ఫౌండర్ ట్రస్టీ / చైర్మన్
ధర్మకర్తల మండలి సభ్యులు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ క్రిష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
సంరక్షణలో శ్రేష్ఠత, వైద్యం లో కరుణ.
అన్ని సూపర్-స్పెషాలిటీ సేవలు ఒకే చోట
డా.కె.బాలకృష్ణ రెడ్డి MBBS, MS, MCH Neuro & Spine Surgeon
డాక్టర్ మోహన్ రావు MD, DM Neuro Physician (Jipmer Institute)
డా.జి.రవి కుమార్ MD.MRCP.DM.PDF Interventional Cardiologist
డా.సి.హెచ్.వెంకటరమణ MD, General Physician & Diabetic Counselor
డాక్టర్ కె.వి.సంతోష్ రెడ్డి MS (Ortho), (FIHRMYS) Orthopedic trauma, Joint Replacement & Microvascular Surgeon
డా.ఎస్.రాకేష్ కుమార్ MBBS, MS (Osm) General & Laparoscopic Surgeon
డా.డి.అంజనా MBBS, D.G.O., Consultant Obstetrician & Gynaecologist Maternity & Infertility Specialist
డా.ఎం.దీప్తి MD, RADIOLOGY
మా ప్రధాన ప్రత్యేకతలు విస్తృతమైన వైద్య అధునాతన చికిత్సలను కలిగి ఉన్నాయి:
వెన్నెముక మరియు న్యూరాలజీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, పల్మోనాలజీ, డెంటల్ సర్జన్, లాపరోస్కోపిక్, పాలీట్రామా, ఫిజియోథెరపీ, MRI CT స్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్స్-రే, 24/7 ఎమర్జెన్సీ, సెంట్రల్ ఆక్సిజన్, ECG, PFT, NICU, వెంటిలేటర్, లామినార్ ఆపరేషన్ థియేటర్లు, కాథ్లాబ్, డయాలసిస్, ఇంటెన్సివ్ కేర్‌తో ICU, 24గం ఫార్మసీ, ల్యాబ్, ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్ని బీమాలు, TPA, ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉంది
అత్యంత ఖచ్చితమైన మరియు సరసమైన నిజామాబాద్‌లో MRI, CT SCAN
24x7 EMERGENCY SERCVICES
డాక్టర్ అపాయింట్‌మెంట్ కోసం: 08462 - 236733, 7382014234, 7382015234
అడ్రస్ : మున్నూరు కాపు కళ్యాణ మండపం దగ్గర, యెండల టవర్స్ రోడ్, నిజామాబాద్

మహాశివరాత్రి శుభాకాంక్షలు
VNR PUBLIC SCHOOL
Nursery to VII
Varni Road, Nizamabad.
Cell: +91 91821 47551
Y. YADESH GOUD MA, B.Ed. Correspondent, TRSMA State Joint Secretory

మహాశివరాత్రి శుభాకాంక్షలు
BBC HIGH R-O-T-F-I-N SCHOOL
*ROBOTICS *OYMPIADS *Junior TOEFL
Foundation school for *IIT & BITS *NEET *UPSC
Correspondent: PRAVEEN TADURI
MA(Eng), MA(Phil), B.Ed, B.Com, APM(USA), CA-Articleship, (LLB)(MA-Soc)
Cell 94404 76854
Sainagar 3 & Indirapur Main Road, Varni Road, Nizamabad.

భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగముల దేవస్థానము
మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు ఆలయానికి విచ్చేయుచున్న మహారాష్ట్ర మంత్రివర్యులు శ్రీ సంజయ రాథోడ్ గారికి మరియు భక్తులకు, ప్రజలకు స్వాగతం - సుస్వాగతం
శంకర్ పవర్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత
నిత్య అన్నదాన కార్యక్రమం
భూకైలాస్‌లో ఈ నెల 26 నుండి నిత్యం ఉ. 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగును
www.bhukailas.org
అంతారం వాసు నాయక్ తాండ, తాండూర్ మం., వికారాబాద్ జిల్లా
వాసు పవర్ నాయక్ భూకైలాస్ దేవాలయ వ్యవస్థాపకులు

మహాశివరాత్రి శుభాకాంక్షలు
Ritvik Hospital
Most Advanced LASER, LAPAROSCOPIC, MATERNITY, PROCTOLOGY AND GENERAL HOSPITAL
(పాత డా॥ సుధాలక్ష్మణ్ హాస్పిటల్ బిల్డింగ్) బస్టాండు ఎదురు వీధి, ఖలీల్‌వాడి, నిజామాబాద్. సెల్: 9440296144
తెలంగాణ ప్రభుత్వంచే రెఫరల్ హాస్పిటల్‌గా గుర్తింపబడినది. ప్రభుత్వ ఉద్యోగులకు ఫీ రిఎంబర్స్‌మెంట్, పోలిస్ శాఖ వారికి ఆరోగ్య భద్రత సౌకర్యం కలదు, Star Health, FHPL మొదలగు ప్రైవేట్, ఇన్సురెన్స్ కంపనీలకు Cashless ట్రీట్‌మెంట్ సౌకర్యం కలదు
మా ప్రత్యేకతలు:
1) Advanced Laparoscopy ద్వారా పిత్తాశయంలో రాళ్ళు, గర్భసంచి ఆపరేషన్స్, Appendex, హైడ్రోసిల్, హెర్నియా, రొమ్ములో గడ్డలు, థైరాయిడ్ గడ్డలు etc వాటికి ఆపరేషన్స్ చేయబడును.
2) Advanced German Laser ద్వారా పైల్స్, ఫిస్సర్, ఫిస్టులా and పైలో నైడల్ సైనస్ మరియు కాళ్ళనరాల వాపులకు (Varicose veins), కోతలేకుండా Treatment చేయబడును.
3) Diabetic foot, కాలిన గాయాలకు అత్యాధునిక VAC Therapy ద్వారా Treatment చేయబడును
4) Hysterolaparoscopy (Fertility Centre) ద్వారా సంతానం కలిగే విధంగా Surgery చేయబడును.
డా॥ నిమ్మల బాల్‌రాజ్ M.B.B.S. (Osm) M.S. (Osm), FIAGES, EFIAGES, FMAS, FISCP Regd. No. 46452 Fellowship in Surgical Gastroenterology and Endoscopy Fellowship in Proctology (Piles Fissures, Fistula) Fellowship in Advanced Laparoscopic Surgeries Professor of General Surgery GGH., Nizamabad Advanced Laser, Laparascopic and General Surgeon
డా॥ యన్.లావణ్య M.B.B.S (Osm) DGO (Osm) ప్రసూతి స్త్రీ వ్యాధుల నిపుణులు
24/7
SUPER SPECIALITY SURGERIES
1) Pediatric Surgeries 2) Oncology Surgeries (Cancer) 3) Urology (Kidney Stones Surgeries) 4) Plastic Surgeries

తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ - ధర్మాదాయ శాఖ
స్వాగతం సుస్వాగతం
శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానము
"రాష్ట్ర ప్రభుత్వంచే టూరిజం" పండుగ గా గుర్తింపబడిన
ఏడుపాయల జాతర
గ్రా॥ నాగ్సాన్‌పల్లి మం॥ పాపన్నపేట్ జి॥ మెదక్
మహాశివరాత్రి ఉత్సవముల ఆహ్వానము
మహా శివరాత్రి తేది : 26-02-2025 బుధవారము
బండ్లు తిరుగుట తేది : 27-02-2025 గురువారము
రథోత్సవము తేది : 28-02-2025 శుక్రవారము
ఇట్టి ఉత్సవముల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు
కార్యనిర్వాహణాధికారి
R.O.No. :SPL-PP/CL/ADVT/1/2024-25, Dt:25-02-2025


Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com